




# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914



కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు గారు

విజయవాడ సంపుటి : 60 సంచిక : 103 • పేజీలు : 12 • ఆదివారం 12 జనవరి 2025 • వెల : రూ. 5.00

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


# రాష్ట్రంలో రానున్న గ్రీన్ ఎనర్జీ విప్లవం



- కాలుష్య రహిత వాతావరణం ఏర్పాటు
- గ్రీన్ ఎనర్జీ ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు
- హరిత ఇంధన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్
- కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయి
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో చంద్రబాబు నాయుడు

**అమరావతి, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ విప్లవం రానుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. విద్యుత్ రంగలో ఇదో విప్లవానికి నాంది కానుందని అన్నారు. రూ.10లక్షల కోట్ల పెట్టుబడులు గ్రీన్ ఎనర్జీ రూపంలో రానున్నాయని తెలిపారు. అనకాపల్లి జిల్లా పూడిమడకలో గ్రీన్ హైడ్రోజన్ తయారవుతుందని అన్నారు. మిగిలిన ప్రాంతాల్లో తయారయ్యే సౌర, పవన, పనీపడ్ స్టోరేజ్ విద్యుత్‌ను పూడిమాడకకు తెస్తే వాటి ద్వారా హెడ్రోజన్ ఉత్పత్తి అవుతుందని చెప్పారు. ఉత్పత్తయ్యే హైడ్రోజన్‌తో ఎరువులు, రసాయనాలు తయారవుతాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం మీడియాతో ఇష్టాగోష్టి సందర్భంగా హరిత ఇంధనం ద్వారా తయారయ్యే వీటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని దీంతో మిగతా 7లో



# తీరనున్న విద్యుత్ సమస్య

- గ్రీన్‌కో ప్రాజెక్టు ఏర్పాటుతో పర్యాటక అభివృద్ధి
- ప్రత్యక్షంగా 10వేలమందికి..పరోక్షంగా 40వేలమందికి ఉపాధి
- ఐటి తరవాత గ్రీన్ ఎనర్జీపై సిఎం చంద్రబాబు దృష్టి
- ప్రాజెక్ట్ ప్రాంతాన్ని సందర్శించిన డిప్యూటీ సిఎం పవన్

7

మానవ సంబంధాల పునరుద్ధరణకు

## పండగలే శరణ్యం

- ప్రతి ఒక్కరూ గ్రామాల్లో పండగ జరుపుకోవాలి
- పండగ సమయంలో ఊళ్లెల్ల అందరితో సంతోషంగా గడపాలి
- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

7



## తిరుపతి తొక్కిసలాట బాధితులకు పరిహారం

- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు..
- తీవ్రంగా గాయపడ్డవారికి రూ.5 లక్షల చొప్పు పరిహారం
- స్వల్పంగా గాయపడ్డవారికి రూ.2 లక్షల సాయం
- రెండు బృందాలను నియమించిన టిటిడి

7



## ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి

- ఆప్ ప్రతిష్ఠకు సవాల్ కానున్న ఎన్నికలు
- వరుసగా మూడోసారి విజయంతో హ్యాట్రిక్‌పై కన్ను
- ప్రతిష్ఠగా తీసుకుని పోరాడుతున్న బిజెపి

7



## కేరళలో దారుణం

- మైనర్‌పై 60 మందికి పైగా లైంగిక వేధింపులు
- 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం

7



# సంక్రాంతికి పల్లెబాట

**జాతీయ రహదారులపై వాహనాల బారులు**



- సంక్రాంతికి ఊరెళ్లిన పట్నవాసులు
- టోల్‌గేట్ల వద్ద గంటల తరబడి క్యూలు
- నగరం నుంచి ప్రత్యామ్నాయ మార్గాల్లో పంపించిన పోలీసులు
- రైళ్లు ఫుల్.. బస్టాండ్లు కిటకిట
- పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్కడంతో ఆయా ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్

**విజయవాడ,/హైదరాబాద్, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** సంక్రాంతి పండగ సందర్భంగా నగరవాసులు వాహనాల్లో సొంతూళ్లకు క్యూక ట్టడంతో.. దాదాపు అన్ని రూట్లలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఏటా ఇదేతంతు కనిపించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీనికితోడు విజయవాడ రహదారిలో రిపేర్లు కూడా వాహనదారులకు పరీక్ష పెట్టాయి. పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్డెక్క డంతో ఆయా ప్రాంతాల్లో భారీగా మిగతా 7లో



# అంబేద్కర్ అంటే ఐడియాలజి

- అమిత్ షా రాజీనామా చేయాలని రెజల్యూషన్
- రెజల్యూషన్ ప్రతినీ రాష్ట్రపతికి పంపుతాం..
- ఏపీసీసీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంలో వైఎస్ షర్మిలా రెడ్డి
- హాజరైన వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు

**విజయవాడ,జనవరి 11(ఆంధ్రపత్రిక):** అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యానించారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని, వెంటనే అమిత్ షా రాజీనామా చేయాలన్నారు. అమిత్ షా అవమానిస్తే దానికి వంతపాడుతూ బిజేపీ ఎంపీలు నవ్వుతున్నారు. ఫ్యాషన్ అంటూ అవమానించారు, అంబేద్కర్ అంటే లెజెండ్, అంబేద్కర్ అంటే ఐడియాలజి ఈ విషయం బీజేపీకి ఎప్పటికీ అర్థం కాదన్నారు. వెంటనే బీజేపీ అంబేద్కర్‌కి క్షమాపణ చెప్పి, రాజీనా మా చేయాలని డిమాండ్ చేసారు. దీనికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా జై బాపు,జై భీం,జై సంవిధాన్ మిగతా 7లో

అయోధ్య రామ మందిరానికి

## వార్షికోత్సవం



- ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని మోదీ
- భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం..

**న్యూఢిల్లీ, జనవరి 11:** అయోధ్యలో కొత్త నిర్మించిన రామ మందిరంలో రామ్‌లల్లాను ప్రతిష్ఠాపన మిగతా 7లో

స్వాతంత్ర్య సమరయోధుడు

## వడ్డే ఓబన్న



- ఏపీలో అధికారికంగా వడ్డే ఓబన్న జయంతి
- ఏపీ సీఎం చంద్రబాబునాయుడు వెల్లడి

**అమరావతి,జనవరి 11 (ఆంధ్రపత్రిక):** బీసీల ముద్దుబిడ్డ, స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న మిగతా 7లో

మరింత పడిపోయిన

## రూపాయి విలువ



- ప్రధాని మోదీ సమాధానం చెప్పాలి
- కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ..

**న్యూఢిల్లీ, జనవరి11:** అమెరికా డాలరుతో రూపాయి మారకం విలువ భారీగా పడిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మిగతా 7లో

పోలవరం ప్రాజెక్టును సందర్శించిన

# పార్లమెంట్ కమిటీ

- రాజీవ్ ప్రతాప్ రూడీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యులు
- ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతాం: నిమ్మల రామానాయుడు
- 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం

7





## కనౌజ్‌లో ఘోర ప్రమాదం

- కూలిన నిర్మాణంలో ఉన్న రైల్వే పైకప్పు
- శిథిలాల కింద చిక్కుకున్న పలువురు కార్మికులు
- శిథిలాల కింద కనీసం 20 మంది చిక్కుకుని ఉండొచ్చని ప్రాథమిక సమాచారం
- ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి..

7

# పండుగ వేళ.. వరుణుడి భయం

- పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు
- ఏపీలో మరో మూడు, నాలుగు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం..
- దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు..
- అధికంగా పొగమంచు పొగమంచు కురిసే అవకాశం



**అమరావతి, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రుల అతిపెద్ద పండుగైన సంక్రాంతికి వాతావరణశాఖ వర్షం హెచ్చరికలు జారీ చేసిం ది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ ఎత్తులో విస్తరించి ఉందని వెల్లడించింది. ఈ కారణంగా పలు జిల్లాలో వర్షాలు పడుతాయని మిగతా 7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# సామ్యవాదం.. రామరాజ్యం?

"గాంధి పుట్టిన దేశమా ఇది... నెహ్రూ కోరిన సంఘమా ఇది..." అని మొదలుపెట్టి, సామ్య వాదం, రామరాజ్యం సంభవించే కాలమా? అంటూ ఎప్పుడో అరవై ఏళ్ళ క్రితమే ఆరుద్ర అనే కవి ప్రశ్నించాడు. "కులమత భేదాలు భాషా ద్వేషాలు చెలరేగె నేడు.. ప్రతి మనిషి మరియొకరిని దోచుకొనేవాడే.. తన స్వార్థం తన సౌఖ్యం చూచుకొనేవాడే... అంటూ మరో మహాకవి శ్రీశ్రీ ఆవేదన, ఆవేశం రంగరించి పాటగా రగిలించాడు. ఆరుద్ర ప్రశ్నలు ఇప్పటికీ ప్రశ్నలుగానే మిగిలి ఉన్నాయి, శ్రీశ్రీ రగిలించిన అగ్ని ఇంకా రగులుతూనే ఉంది. అరవై ఏళ్ళ క్రితమే సమాజంలో ఈ దావాలనాలు పుట్టాయి. అవి గిట్టే రోజులు ఎప్పుడో?? రాజ్యాంగం అందరికీ అర్ధమవ్వాలి, ప్రజాస్వామ్యం అందరూ అనుభవించాలి, చట్ట సభల్లో సభ్యులు హుందాగా ప్రవర్తించాలి, మూడు స్థంభాలు మూలమై నిలిచి దేశ గౌరవాన్ని నిలపాలి, సమాజంలోని ప్రజలందరికీ రాజ్యాంగం కల్పించిన హక్కులు సొంత మవ్వాలి. నేరచరితులు చట్ట సభల మెట్లు తొక్కకూడదు, అనే మాటలు ఈ మధ్య తరచూ వింటున్నాం. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా, సభాపతుల వందేళ్ల పండుగ సందర్భంగా కూడా ఆ మధ్య మళ్ళీ విన్నాం. ఇప్పుడు రజతోత్సవం జరుపుకుంటున్నాం. ఈ ఏడాది పాటు వేడుకలు అంటున్నారు, రాజ్యాంగం గురిం చి విస్తృతంగా మాట్లాడుతున్నారు. ఇవన్నీ వినటానికి బాగానే ఉంటాయి. ఆచరణ సాధ్యమా అన్నది ప్రధానమైన ప్రశ్న. కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు పెడుతూ నడుపుతున్న చట్ట సభల్లో ప్రతి క్షణమూ సద్వినియోగమై, ప్రతిమాట విలువైనదై సాగే కాలం మనం చూడగలమా అనే ఆవేదనలో విజ్ఞులు తలలు పట్టుకొని రోదిస్తున్నారు. సచ్చరితులను రాజకీయల్లో చూడాలనే కోరిక ప్రజలందరికీ నిజంగా ఉంటే, అది ఓటు రూపంలో ప్రతి ధ్వనిస్తే, అప్పుడు సాధ్యమవుతుంది. అది సాధ్యమా అన్నదే ప్రశ్న. శాసన–కార్యనిర్వాహక–న్యాయ వ్యవస్థలే మూడు స్థంభాలు. మీడియాను నాలుగో స్థంభంగా అభివర్ణిస్తున్నా, అధికారికమైన హోదా మీడియాకు ఇప్పటి వరకూ లేదు. ఈ నాలుగు వ్యవస్థల మధ్య సమన్వయం, సరసమైన వాతావరణం, సహకారం సరిగ్గాలేవనే విమర్శలు ఈ మధ్య దేశ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. రాజ్యాంగ హక్కులు సమగ్రంగా, సంపూర్ణంగా అందరూ అనుభవించిననాడే, ఆ స్ఫూర్తి, ఆ దీప్తి నిలబడుతుంది. సదస్సులు, సంబరాల వల్ల ఒరిగేది ఏమీ లేదు. పడికట్టు పదాలతో కాలం వెళ్లబుచ్చుకోవడం తప్ప ఏ ప్రయోజనం నెరవేరదు. సామాన్యుడికి రాజ్యాంగం తెలియడం వల్ల ఏ ఉపయోగం లేదు. అది అందిననాడే అసలు ప్రయోజనం నెరవేరుతుంది. భారత సంవిధానం సర్వోత్కృష్టమైంది. ఇది చట్టంగా రూపం ఏర్పరచుకుంది. భారత ప్రభుత్వ నిర్మాణం ఎలా ఉండాలి, పరిపాలన ఎలా జరపాలి అనే విషయాలను రాజ్యాంగం నిర్దేశించింది. శాసన, కార్య నిర్వాహక, న్యాయ వ్యవస్థల ఏర్పాటు, ఆయా వ్యవస్థల అధికారాలు, బాధ్యతలు, వాటి మధ్య సమన్వయం ఏ విధంగా ఉండాలో రాజ్యాంగం నిర్దేశించింది. రాజ్యాంగ రచన చాలా పెద్దది. ఎన్నో అధికరణలు, షెడ్యూల్స్ ఇందులో ఉన్నాయి. అనేక హక్కులు అందులో పొందుపరచారు. ప్రజలందరికీ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉండాలి. అని మొదట్లోనే రాశారు. ఆచరణలో ఇది ఎక్కడుంది? అసమానతలు అలాగే కొనసాగుతున్నాయి. అవసరమైనప్పుడు రాజ్యాంగాన్ని సవరించుకునే వెసులుబాటు ఉంది. అనేక సవరణలు జరిగాయి. ఇంకా జరగాలి అని కూడా అంటున్నారు. సవరణల ద్వారా సాధించిన ఫలితాలపై సమగ్రమైన సమీక్ష జరగాల్సిఉంది. భారత రాజ్యంగ నిర్మాణంలో బ్రిటన్, అమెరికా, ఐర్లాం డ్, రష్యా, కెనడా, జర్మనీ రాజ్యాంగాల నుండి కూడా కొన్ని గ్రహించాం. అంబేద్కర్ మహనీయుడు మొదలు ఎందరో మాననీయులు రాజ్యంగ నిర్మాణానికి సర్వ శక్తులు, యుక్తులు ధారపోశారు. గాంధీ నుండి మోదీ వరకూ "రామ రాజ్య" స్థాపన జరగాలని నినదిస్తున్నారు. శ్రీరాముడు పాలించిన కాలం, అప్పటి యుగధర్మం వేరు. అంతెందుకు, స్వరాజ్య సాధన కోసం పోరాడిన నాయకులు, తదనంతరం రాజ్యాంగబద్ధంగా భాగస్వామ్యులైన పాలకులు నేడు దివిటీ పట్టి వెతికినా కానరారు. దేశాన్ని సుభిక్షంగా నిలబెడుతూ, శాంతియు తంగా పాలించడమే నేటి రామరాజ్యమైతే, అది సాధించడానికి చాలా కసరత్తులు, త్యాగాలు, ప్రయోగాలు చెయ్యాలి. ఆ సాహసం మన ఏలినవారికి ఉంటే? అది సాధ్యమే. మునుముందుగా, నాలుగు మూల స్థంభాల మధ్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పాలి. చట్ట సభల తీరు మార్చాలి. చట్ట సభలకు పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో తీరు మారాలి. న్యాయ మూర్తుల నియామకంలోనూ పారదర్శకత సాధించాలి. మీడియాలో స్వయం సంస్కరణ, క్రమశిక్షణ సాధిస్తే, నియంత్రణ చెయ్యాల్సిన అవసరమే రాదు. "నో యువర్ కాన్స్టిట్యూషన్" (కె వై సి )తో పాటు, నో యువర్ కాండిడేట్ (కె వైసి) /లీడర్ కూడా ముఖ్యం. ఇవన్నీ, నిజంగా సాధించ గలిగితే, సామ్యవాదం, రామరాజ్యం సహజంగానే సంభవిస్తాయి.

## "విక్టరీ" నే యింటి పేరు చేసుకొన్న
# వి.మధుసూదన రావు



వి.మధుసుదనరావు లేదా వీరమాచనేని మధుసూదనరావు తెలుగు సినిమా దర్శకులు. ఇతడు కె.ఎస్.ప్రకాశరావు వద్ద చలనచిత్రీకరణ పాఠాలు నేర్చుకొని మొదటిసారిగా సతీ తులసి పౌరాణిక చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇతడు రాజధాని నగరంలో ఫిలిం ఇన్ స్టిట్యూట్ స్థాపించి ఎందరో నటుల్ని తీర్చిదిద్దారు. ఆయన తన 95వ ఏట, 2012 జనవరి 11న అనారోగ్యంతో మరణించారు. "విక్టరీ" నే యింటి పేరు చేసుకొన్న వి.మధుసూదన రావు గారు 1923 జూన్ 14 న కృష్ణా జిల్లాలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని జైలుకు వెళ్ళారు ఆ తరువాత మద్రాసు వెళ్లి ఐ.ప్రసాద్, తాతినేని ప్రకాశరావు వంటి వారి పరిచయంతో సినీ రంగ ప్రవేశం చేశారు. 1958 లో చదలవాడ కుతుంబరావు నిర్మించిన "సతీ తులసి" చిత్రం ద్వారా దర్శకుడయ్యారు. ఆ తరువాత వి.బి.రాజేంద్ర గారి "జగపతి" వారి "అన్నపూర్ణ" సినిమాకు దర్శకత్వం వహించగా అది 100 రోజులు ఆడి విజయవంతమయింది. 1962లో సూపర్ స్టార్ కృష్ణని పరిచయం చేస్తూ "పదండి ముందుకు" తీశారు. తెలుగు పరిశ్రమకు మూల స్తంబాలైన ఎన్.టి రామారావు, అక్కినేని నాగేశ్వరరావు లతో ఎన్నో విజయ వంతమైన చిత్రాలు తీశారు. శోభన్ బాబు, కృష్ణం రాజు, కృష్ణ వంటి రెండో తరం హీరోలతో ఎన్నో విజయవంతమైన సినిమాలు తీశారు. ఒక దశలో జగపతి సంస్థకు మధుసూదనరావు గారే రెగ్యులర్ డైరక్టరు. నేటీ హీరోలు నాగార్జునని "విక్రం" ద్వారా, జగపతి బాబుని "సింహస్వప్నం" ద్వారా, రమేష్ బాబుని "సమ్రాట్" చిత్రం ద్వారా తెరకు పరిచయం చేశారు. అగ్ర శ్రేణి దర్శకులైన కె.రాఘవేంద్రరావు, కోదండరామిరెడ్డి, పి.సి.రెడ్డి, గి.సి.శేఖర్, బోయిన సుబ్బారవు, వంశీ, శివ నాగేశ్వరరావు, మొదలైన వారు ఈయన దగ్గర శిష్యరికం చేసినవారే. మద్రాసు నుండి హైదరాబాద్ వచ్చి మధు ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ స్థాపించి ఎంతో మందిని నటులుగా తీర్చి దిద్దారు. 1964 లో తనతో పాటు ప్రజా నాట్య మండలిలో పనిచేసిన సరోజినిని ఆదర్శాలకు కట్టుబడి వివాహం చేసుకున్నారు. ఆమె తరువాత పూర్తిగా మహిళలతో సినిమా తీసి గిన్నిస్ రికార్డుకి ఎక్కారు. తెలుగు చలన చిత్ర సీమలో 50 సంవత్సరాలుగా కొనసాగుతూ నాలుగు భాషలలో కలిపి 71 చిత్రాలకు దర్శకత్వం వహించి "వీరమాచనేని"కి బదులు "విక్టరీ" నే ఇంటిపెరు చేసుకున్నారు. –సేనాధిపత్యం రమేష్

## "భరత జాతి ఔన్నత్యాన్ని చాటిన
# లబ్దప్రతిష్టుడు"



భారత దేశం ఔన్నత్యాన్ని విదేశాలకు చాటిచెప్పిన హిందూ సన్యాసి స్వామి వివేకానంద. తన భావాలను సమాజానికి పంచి, మేల్కొలిపిన మహామనిషి ఆయన. స్వదేశంలోనే కాక విదేశాలలోనూ తమ ఉపన్యాసాలతో జీవిత పరమార్థాన్ని బోధించి, ప్రజలను జాగృతం చేసిన ప్రాసంగికుడు. వివేకాన ందుడు. పాశ్చాత్య దేశాలలో అడుగిడి, హిందూమత ప్రాశస్త్యా న్ని చాటి చెప్పిన మొట్ట మొదటి హిందూ సన్యాసి వివేకానం దుడు. 1863 జనవరి 12న బ్రిటిష్ బెంగాలు ప్రెసిడెన్సీ లోని, పశ్చిమ బెంగాల్ నందలి నేటి కోల్కతాలో జన్మించాడు. నరేంద్ర నాథునిగా నామాంకితుడైన వివేకానందుడు, బాల్యం నుండి రోజూ ధ్యానం చేసేవాడు. సన్యాసుల పట్ల యోగుల పట్ల అమితమైన ప్రేమను చూపేవాడు. వారు ఏది అడిగినా ఇచ్చేవా డు. పువ్వు పుట్టగానే పరిమళం ఇస్తుందన్నట్లుగా చిన్ననాటి నుండే, నిస్వార్థ గుణం ఆధ్యాత్మిక చింతనత అలవడ్డాయి. నరేంద్రుడు ఆట పాటలలో, చదువులో ముందుంటూ ఏకసంతాగ్రహిగా ఉండేవాడు. ఆయన జ్ఞాపక శక్తి అమోఘం. 1880 వరకు మెట్రిక్యులేషన్ పూర్తి చేసి కళాశాలలో చేరాడు. చరిత్ర, సైన్సు తోపాటు పాశ్చాత్య తత్వశాస్త్రాన్ని ఆపోసన పట్టి, రోజురోజుకు జ్ఞాన తృష్ణ పెరుగు తూ, దైవం గురించి తెలుసు కోవాలని ఆసక్తి కనబరిచే వాడు. మూఢ నమ్మకాలను విడిచి పెట్టినా, సత్యాన్ని కనుగొనలేక పోయాడు. తన సందేహాలకు పండితులతో వాదనలు సంతృప్తిని ఇవ్వలేక పోయాయి. రామకృష్ణ పరమహంస తాను భగవంతుని కనుగొని ఉన్నానని చెప్పగా నరేంద్రుడు విన్నాడు. ఒకసారి మిత్రులతో కలిసి ఆయనను కలవడానికి దక్షిణేశ్వర్ వెళ్ళాడు. రామకృ ష్ణుడు భగవంతుని సంభాషణలో శిష్యులతో సంభాషి స్తూ ఉన్నాడు. నరేంద్రుని దృష్టి ఆయనపై పడి, కొద్దిపాటి మానసిక కల్లోలానికి లోనై, పాత జ్ఞాపకాలు ఏవో తట్టి లేపుతున్న అనుభూతికి గురయ్యాడు. నరేంద్రుని ఆకర్షణీయ మైన రూపాన్ని చూసిన రామకృష్ణుడు, ఆశ్చర్యచకితుడై నీవు పాడగలవా? అని ప్రశ్నించి, నరేంద్ర నోట రెండు బెంగాలీ ఈ పాటలు విని, తాదాత్మ్యం చెంది, నరేంద్రుని తన గదికి తీసుకెళ్లి భుజం తట్టి ఇంత ఆలస్యమైనది ఏమిటి? ఇన్ని రోజులుగా నీ కోసం చూసి చూసి అలసి పోతున్నా. నా అనుభవాలన్ని సరైన వ్యక్తితో పంచుకోవాలనుకున్నా. నీవు సామాన్యుడు కావు. సాక్షాత్తూ దివి నుండి భువికి దిగి వచ్చిన దైవ స్వరూపుడవు. అని కళ్ళనీళ్ళ పర్యంతమయ్యాడు రామకృష్ణుడు. తర్వాత మీరు భగవంతుని చూశారా అని నరేంద్రుడు ప్రశ్నించాడు. అవును చూసాను. అవసరమైతే నీకు చూపించగలను అన్నాడు రామకృష్ణుడు. నెల దాటాక ఒకరోజు రామకృష్ణుడు మంచంపై విశ్రాంతి తీసుకుంటూ ఉండగా, పక్కన కూర్చోమన్నాడు. అలాగే ధ్యానం లోకి వెళ్లి, నరేంద్రుడి ఒడిలో తన కాలును ఉంచాడు. అంతే... నరేంద్రుడికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. నన్ను ఏమి చేస్తున్నారు? నా తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలి, అన్న నరేంద్రుని చూసి ఈ రోజుకి ఇది చాలు. అని కాలును తీశాడు. రోజులు గడిచేకొద్ది వారి మధ్య ఆకర్షణ అధికమై, విడిచి ఉండలేని స్థితికి చేరుకున్నారు. నరేంద్రుడు రామకృష్ణుని ముఖ్య శిష్యుడైనాడు. ఆయన చెప్పిన అన్నింటితో ఏకీభవించే వాడు కాదు. ఎప్పటికప్పుడు నరేంద్రుని రామకృష్ణుడు దారికి తెచ్చేవా డు. నెమ్మదిగా ప్రాపంచిక సుఖాలపై వ్యామోహం తగ్గి, సన్యాస త్వం వైపు మొగ్గు చూపాడు. తండ్రి మరణించగా విద్యాసాగర్ పాఠశాలలో ఉపాధ్యాయ వృత్తిలో చేరాడు. గురువుకు గొంతు క్యాన్సర్ సోకి ఆరోగ్యం క్షీణించింది. ఉద్యోగం మాని, గురువు శుశ్రూషలో నిమగ్నమయ్యాడు. మరణించ బోయే రోజున నరేంద్రుని పిలిచి, మృదువుగా తాకాడు. ఆధ్యాత్మిక శక్తులన్నీ శిష్యునికి ధారపోశాడు. రామకృష్ణుని మరణానంతరం, గంగా నది తీరాన రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు నరేంద్రుడు. మిగిలిన శిష్యులతో కలిసి సన్యాసిగా మారి, ఆ మఠానికి నాయకుడయ్యాడు, అలా "వివేకానందుడు" అయినాడు. భారత దేశం గృహంగా, ప్రజలను సోదరులుగా భావించాడు. ఆస్తి అంతా ఒక కాషాయ వస్త్రం, కమండలం, శిష్యులు కలిగి, దేశమంతా పర్యటించాడు. పుణ్యక్షేత్రాలను సందర్శించాడు. నేలమీద నిద్రించాడు. ఆధ్యాత్మిక చర్చలతో కాలం గడిపాడు. మైసూరు మహారాజుతో పరిచయం కలిగి, పండితుల సభలో ఆయన చేసిన సంస్కృత ప్రసంగం మంత్ర ముగ్ధులను చేసింది. అమెరికా వెళ్లి వేదాంతాన్ని ప్రచారం చేసేందుకు, మహారాజు ఖర్చులు భరిస్తానన్నాడు. భాస్కర సేతుపతి పాలిత రామనాడును సందర్శించాడు. రామేశ్వరానికి వెళ్లి చివరకు కన్యాకుమారి చేరాడు. పాశ్చాత్య దేశాలకు వెళ్ళి, అక్కడ భారతదేశపు ఆధ్యాత్మిక విలువలను వారికి వివరించడం ప్రథమ కర్తవ్యంగా భావించాడు. దేశం నలుమూలల నుండి విరాళాలు సేకరించి, ప్రయాణానికి అవసరమైనవి తీసుకొని, 1893 మే 31 న బొంబాయి తీరం నుండి నౌకాయానం చేసి జూలైలో చికాగో చేరుకున్నాడు. ఒక మహిళ పరిచయం కాగా ఆమె ఇంట బస చేశాడు. హిందూ ధర్మం భారతీయ సంస్కృతిపై చిన్న సభలలో ప్రసంగాలు చేశాడు. హార్వర్డ్ విశ్వవిద్యాలయ గ్రీకు విభాగంలో ఆచార్యుడు జాన్ హెన్రీ రైట్ పరిచయ మయ్యాడు. 1893 సెప్టెంబర్ 11న, చికాగో సదస్సు ప్రారంభమైంది. అక్కడ చేరిన ప్రతినిధులలో ఆయన ఆయన చిన్నవాడు. ఉపన్యాసానికి ముందు సరస్వతి దేవిని, గురువును ప్రార్థించాడు. "అమెరికా దేశపు సోదరులారా" అని మధుర కంఠస్వరంతో అనగానే, సభ మూడు నిమిషాలు చప్పట్లతో మార్మోగింది. సమావేశానికి హాజరైన ప్రతివారు. ఆయన ప్రసంగాన్ని ప్రశంసించారు. వార్తా పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి. అక్కడి ప్రజలకు ఆరాధ్యుడయ్యాడు. అనతి కాలంలోనే స్వామీజీకి ప్రపంచ ప్రఖ్యాతి లభించింది. వాదనలో ఆయన్ను గెలిచే వారే లేకుండెను. హిందూ మతాన్ని వివరించ గల నైపుణ్యం, వికాస వంతమైన వ్యక్తిత్వంతో, హృదయాలను గెలవ గలిగాడు. స్వామీజీ వల్ల అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో, భారత దేశ గౌరవం పెరిగింది. ఎందరో శిష్యులైనా, ముఖ్యంగా మార్గరెట్ నోబుల్ అనే "సిస్టర్ నివేదిత" భారత దేశానికి వచ్చి ఉండి పోయింది. 1897 జనవరి 15 న మద్రాసు చేరాక రథం మీద ఊరేగించారు. "వ్యక్తి మోక్షమునకు, ప్రపంచ హితమునకు" అనే నినాదంతో, 1897 లో రామకృష్ణ మఠాన్ని స్థాపించాడు. భవనాలను నిర్మించాడు. ఆయన నేర్పిన ముఖ్యాంశాలలో "జీవుడే దేవుడు" అనేది మంత్రంగా మారింది. పేదవారికి సేవను "దరిద్ర నారాయణ సేవ" గా ప్రతిపాదించాడు. రాను రాను అంతర్ముఖుడైనాడు. 1902 జూలై 4న యథా విధిగా శిష్యులకు బోధనలు చేశాడు. ఉల్లాసంగా గడిపి, రాత్రి తొమ్మిది గంటల సమయాన చిన్నగా అరిచి, లేచి కూర్చొని, దీర్ఘంగా శ్వాస పీల్చి, నెమ్మదిగా శాశ్వత నిద్రలోకి జారుకున్నాడు. "అంద రూ అనుకుంటే నిజమైన స్వేచ్ఛ లభిస్తుంది". అనే వేదాంత తత్వానికి చెందిన మహా మనీషి వివేకానందుడు. సిద్ధాంతాలు, పిడి వివాదాలు, సంప్రదాయాలు, దేవాలయాలు, మొదలైన వాటి గురించి ఆలోచించకు. మనిషి హృదయాలలో దేదీప్య మానమైన ఆత్మతో పోలిస్తే ఎందుకూ అవి కొరగావు. ఆ వస్తువే "ఆధ్యాత్మిక శక్తి". దాన్ని మొదట సముపార్జించాలి. ప్రతి మతంలో సిద్ధాంతాల్లో ఎంతో కొంత మంచి ఉంటుంది. వాస్తవా నికి అన్ని మతాలు ఒకే సనాతన ధర్మం యొక్క అంశాలు. మందలో ఉండకు. వందలో ఉండేందుకు ప్రయత్నిం చు ప్రయ త్నం చేసి ఓడిపో, కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఉండిపోకు. మీ సహచరులకు నాయకత్వం వహించే తలంపు వద్దు. వారికి మీ సేవలు అందించాలి. ఇలా ఎన్నెన్నో హితవచ నాలు బోధించాడు. భారత ప్రభుత్వం వివేకానందుని జన్మదినా న్ని, "జాతీయ యువజన దినోత్సవం"గా 1994 లో ప్రకటిం చింది. అటువంటి మనీషి యుగానికి ఒకరే పుడతారు. ఆయన ను సజీవంగా చూస్తూ, బోధనలు వినడం, మనం చేసుకున్న పుణ్యం... అంటూ ఒక ఆంగ్ల పత్రిక వ్యాఖ్యానం స్వామీజీ వైశిష్ట్యాన్ని గుర్తు చేస్తుంది. – రామ కిష్టయ్య సంగనభట్ల

## నూతన ప్రభుత్వంలో ప్రజలకు అందుబాటులో
# ప్రజా ప్రతినిధులు?



భారతదేశానికి స్వాతంత్రం 1947 సంవత్సరం ఆగస్ట్ 15 రోజున వచ్చింది. 1950లో భారత రాజ్యాంగం భారత దేశాన్ని "సర్వసత్తాక గణతంత్ర స్వామ్యవాధ లౌకిక రాజ్యాంగ" ప్రకటించుకోవడం జరిగింది. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి సార్వత్రిక ఎన్నికలు నిర్వహిస్తూ గణతంత్ర రాజ్యంగా ఏర్పడ్డాం. ఐధేళ్లకు ఒక సారిజరిగే చట్ట సభల్లో ఓటర్లు ప్రజాస్వామ్యబద్ధంగా "వయోజన ఓటు హక్కు" ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకోవడం జరుగుతుంది. స్వరాష్ట్ర సాధన కొరకు ఆరు దశాబ్దాలుగా జరిగిన సుదీర్ఘ పోరాటంలో ఎంతో మంది యువత' విద్యార్థులు బలిదానాల ద్వారా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం టి'ఆర్.ఎస్ (బి.ఆర్.ఎస్)ప్రభుత్వ ఆధీనములో 10 సం"రాలపాలనకు విజ్ఞులైన ఓటర్లు చరమగీతం పాడారు. కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ సీట్లు ఇచ్చి నూతన ప్రభు త్వ ఏర్పాటుకు సహకరించారు. రాష్ట్రంలో ఏర్పడే ప్రభుత్వం ప్రజల యువత 'మహిళా బి'సి 'ఎస్సీ 'ఎస్టీ ' ఆశలు ఆకాంక్షలు అవసరాలు కోటి ఆశలు తీర్చే ఆర్థిక ఉపాధి అవకాశాలు విస్తృత పాలనా సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. పాలనలో ప్రజా భాగస్వామ్యాన్ని పెంచే వాతావరణాన్ని సృష్టించి సుపరిపా లన స్థాపనకు సమాయత్తం కావాలి. ప్రజాప్రతినిధులు ప్రచ్ఛన్న పాలన టి 'ఆర్ 'ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎన్నికైన ప్రజాప్రతి నిధులు ప్రజలకు అందుబాటులో లేక తమ అనుయాయుల ద్వారా పరోక్ష ప్రచ్ఛన్న పాలనకు పాల్పడటం వల్ల ప్రజలకు ప్రజాప్రతినిధులకు మధ్య గాప్ ఏర్పడి ప్రజా సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోక పోవడం వల్ల ప్రజలు అసహం అసంతృప్తికి గురై. తమ అసహణాన్ని అసంతృప్తిని తమ ఓటు అనే ఆయుధంతో వ్యక్తం చేశారు. ఎన్నికల సమయ ంలో పోటీ చేసే అభ్యర్థులు అమలు కాని హామీలు' మనీ మద్యం' మోసపూరిత ప్రకటనలు వివిధ' ప్రలోభాలతో వోటర్ల ను ప్రభావితం చేసి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలకు అందుబాటులో లేని పరిస్థితులు నెలకొన్నాయి. ప్రజాప్రతిని ధులు పార్టీ కార్యకర్తలు మళ్లీ ఎన్నికల సమయంలోనే దర్శనం ఇచ్చే సంస్కృతి రాజ్యమేలటం శోచనీయం. నూతన ప్రభుత్వం ఈ సంస్కృతిని అంతం చేయాలి. స్వర్గీయ ఎన్టీ రామారావు ప్రతి రోజూ ఉదయం ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి వాటి పరిశీలన పరిష్కారం కోసం సత్వర నిర్ణయాలు తీసుకొని సామాన్యుని సమస్యల పరిష్కారం కోసం ప్రాధాన్యత ఇచ్చిన మెరుగైన పాలనా విధానాలకు నూతన ప్రభుత్వం పూనుకోవాలి.

**ప్రజాస్వామ్య స్ఫూర్తి కొరవడ్డది:**

"ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకునే ప్రభుత్వ విధానా న్ని ప్రజాస్వామ్యం అంటారని అమెరికా మాజీ అధ్యక్షులు అబ్రహం లింకన్ అన్నారు" .కానీ వాస్తవంగా ఎన్నికైన ప్రజాప్ర తినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. ప్రజలకు అందుబాటులో లేక పోవడమే ప్రజాప్రతినిధి లక్ష్య మైయింది. ప్రజలకు అందుబాటులో ఉండక తమ ఏజెంట్ల ద్వారా భూకా బ్జా లాండ్ మాఫియాకు ప్రాజెక్టుల్లో కమిషన్స్‌కు పాల్పడడంతో దోపిడి చేయడమే తమ కార్యాచరణగా ఎం'ఎల్ 'ఏలు సామాజి క సేవగా రూపాంతరం చెందడం శోచనీయం. ఈ విధానం మారాలి. అధికారులలో మార్పు రావాలి. ప్రజా ప్రతినిధుల ప్రచ్ఛన పాలనతో నియోజక వర్గ ప్రజలు ఎదుర్కుంటున్న సమ స్యలు పరిష్కారం కావడం లేదు. పేదరికం రైతాంగ 'యువత 'విద్యార్థి సమస్యలు' నిరుద్యోగం 'ఆర్థిక అసమానతలు' ప్రాంతీ య అసమానతలు సామాజిక వ్యత్యాసాలు రాజ్య మేలుతు న్నాయి. ప్రతి ఎమ్.ఎల్.ఏ తన నియోజక వర్గ పరిధిలో 3 నెలలకు ఒక సారి ప్రభుత్వ అధికార్లు ప్రజా సంఘాలు వివిధ రాజకీయ పార్టీల ప్రతనిధులతో ప్రభుత్వ పథకాలు అమలు సమీక్ష అంశాల మీద సదస్సులు నిర్వహించాలి. ప్రతి నియోజ వర్గానికి వివిధ రంగాలలో నిపుణులైన వ్యక్తులు ఆర్థిక వేత్తలు న్యాయ నిపుణుల విద్యావేత్తలు డాక్టర్స్ సోషల్ థింకర్స్‌తో అడ్వైజరీ కమిటీ వేయాలి.

**ప్రజల ముంగిట్లో ప్రజా ప్రతినిధులు:**

ప్రజాప్రతినిధులు నిర్ణీత సమయంలో వారి వారి నియోజ కవర్గాలలో ప్రతినెల నిర్ణీత సమయంలో ప్రజలందరినీ కలసి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలు పరిష్కారాల పట్ల శ్రద్ధ చూపాలి. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నెలవారీ క్యాలెండర్ విడుదల చేసి కార్యాచరణకు పూనుకోవాలి. ప్రజలకు ఉపాధి హామీ' ఆదా యాల సృష్టి. ఆస్తులు' సంపదను సృష్టించే ప్రణాళికలను అమలు చెయ్యాలి. తమ నియోజక వర్గ పరిధిలో భౌగోళిక పరిస్థితి లభించే సహజవనరులు స్థాపించే పరిశ్రమల పట్ల అధ్య యనం చెయ్యాలి. తమ నియోజక వర్గంలో వ్యవసాయ పారిశ్రామిక సేవా రంగాల అభివృద్ధి మార్కెట్ అభివృధి రవాణా రోడ్ల విస్తరణ పట్ల నిర్ణీత కాలములో పూర్తి చేసే ప్రణాళికలు అమలు పట్ల ఆసక్తి శ్రద్ధ చూపాలి. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజాభిప్రాయం ప్రకారం అభివృధి సంక్షేమం కోసం సూక్ష్మ స్థాయి ప్రణాళికలు పథకాల అమలుకు కృషి చెయ్యాలి. ప్రాజెక్టులకు కావలసిన నిధులు నియామకాలు 'వసతులు కల్పన మహిళా యువజన సంక్షేమం సామాన్యుని సాధికారిత సాధనా మొన్నగు అంశాలలో సూక్ష్మ 'స్థూల స్థాయి ప్రణాళికలు రూపొందించిఅమలు చెయ్యాలి. ప్రజా ప్రతినిధులు తప్పనిసరి గా వారి నియోజకవర్గంలో ఓట్లు వేసిన ప్రజలతో అభివృధి సంక్షేమం విద్య వైద్యం పర్యావరణం ప్రకృతి రక్షణ పచ్చదనం పరిశుభ్రత స్వచ్ఛ భారత్ తాగునీరు సాగునీరు 'కరెంటు డ్రైనేజ్ మౌలిక వసతులు' గృహ సౌకర్యం బిసి 'ఎస్సీ 'ఎస్టీ మైనారిటీల సంక్షేమం అభివృద్ధి మొన్నగు కార్యక్రమాల మీద ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రతి నెల నిర్వహించాలి. ప్రభుత్వ అధికారులతో పనులను సమీక్ష చెయ్యాలి .ప్రభుత్వ అధికారులు తప్పని సరిగా సమీక్ష సమావేశాలకు హాజరు కావాలి. ప్రభుత్వ పాలనను ప్రజల ముంగి ట్లో చేర్చాలి పాలనలో జవాబుదారీతనం 'పారదర్శని కతకు పెద్ద పీట వెయ్యాలి.

**ప్రజలకు అందుబాటులో ప్రజాప్రతినిధులు:**

. గల్లి నుండి ఢిల్లీ వరకు వార్డు సభ్యుడు మొదలు కొని పార్లమెంటు సభ్యుని వరకు. ప్రజాప్రతినిధులు నియోజక వర్గ ప్రజలకు అన్ని వర్గాలకు అందుబా టులో ఉండాలి. గెలుపు పల్లెల్లో నివాసం పట్టణాల్లో అన్న చందంగా గెలిచిన ప్రజాప్రతినిధులు పట్టణాల్లో నగరాల్లో నివాసం ఉండడం వలన ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి అనేక ఇబ్బందులు ఎదు ర్కుంటున్నారు. తమ సమస్యలు విన్నవించుకోవడనికి గాను గ్రామీణ ప్రాంత ప్రజలు నిత్యం రవాణా సౌకర్యాలు ఉపయోగించుకొని తెల్లవారక ముందే ప్రజా ప్రతినిధి నిద్రలేవక ముందే పట్టణాలలో ప్రజా ప్రతినిధి ఇంటి ముందు ప్రజలు ప్రత్యక్షమై సమస్యలను చెప్పుకోవడం జరుగుతుంది. ఈ విధానం లో మార్పు రావాలి. ప్రజల సమయం డబ్బు వృధా అవుతుంది. ప్రజల వద్దకు. ప్రజాప్రతినిధులు వెళ్లి సమస్యలను తెలుసుకుని పరిష్కరించే విధంగా ప్రభుత్వం ప్రణాళిక రూపొం దించాలి. అప్పుడే ప్రజాస్వామ్యం ప్రగతి ఫలాలు సామాన్యునికి అందుతాయి. ప్రభుత్వ అధికారులతో ప్రజలతో కలిసి సంయుక్త సమీక్ష సమావేశాలు నిర్వహిస్తే అభివృధి కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది..సామాజిక ఆర్థిక పంపిణీ న్యాయం జరిగి ప్రజల జీవన ప్రమాణాలు కొనుగోలు శక్తి సామర్థ్యాలు పెరిగి ఆర్థిక వృద్ధి సిద్ధిస్తుంది. ప్రజాస్వామ్యం యొక్క విలువలు ఇనుమడిస్థాయి.

**ప్రజా ప్రతినిదులు ప్రజా సేవకులు:**

ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్ట సభలకు ఎన్నికైన ప్రజాప్రతినిధులు నిరంతరం ప్రజాసేవకులు ప్రజలే నిజమైన ప్రభువులు అన్న సత్యాన్ని ప్రజా ప్రతినిధులు మరిచిపోకూడదు.

ప్రతి గ్రామములో జరిగే గ్రామ పంచాయితీ నిర్వహించే గ్రామ సభకు ఎం 'పి 'ఎమ్మెల్యే తప్పకుండా హాజరు కావాలి గ్రామీణాభి వృద్ధికి కావలసిన ప్రాజెక్టులను మంజూరీ చేయించి మౌలిక. వసతుల కల్పనలో క్రియాశీలక పాత్ర పోషించాలి. ఎన్నికల ప్పుడు ఓట్ల కొరకు పోటీ పడిన స్ఫూర్తిని ఎన్నికల తర్వాత ఎన్నికైన శాసనసభ్యులు అభివృధి సంక్షేమ పథకాల అమలులో చూయించాలి.

**ఎన్నికల మేనిఫెస్టో అమలు:**

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలను తమ నియోజక వర్గ స్థాయిలో అమలు చేయడానికి సూక్ష్మ స్థూల స్థాయి ప్రణాళి కలు రూపొందించి అమలుచేయాలి ప్రజాప్రతినిధులు ఎల్ల వేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలి. మెరుగైన ప్రజాసే వలు అందిస్తూ ప్రజల విశ్వాస పరిరక్షకులుగా భారత గణతం త్ర బలోపేతానికి క్రమశిక్షణ కలిగిన సైనికులుగా నిలువాలి. ప్రజా ప్రతినిధులు ప్రజల ఆశలు ఆకాంక్షల సాధనకు సారథులుగా నిలువాలని ఆశిద్దాం. – నేదునూరి కనకయ్య

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

## జిల్లాలో 14.76 కోట్లతో 683 గోకులాల నిర్మాణం- జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభం : మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అద్దంకి జనవరి11( ఆంధ్రపత్రిక):** బాపట్ల జిల్లాలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సుడిగాలి పర్యటన చేశారు శనివారం మండలంలోని గోవాడ గ్రామంలో 10 లక్షలతో నిర్మించిన గోకులం షెడ్లు, చక్రాయపాలెం గ్రామంలో 10 లక్షలతో నిర్మించిన సిసి రోడ్ ,పలు గ్రామాలలో అభివృద్ధి పనులను ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్ల జిల్లాకు రూ. 14.76 కోట్లతో 683 గోకులాలు మంజూరు చేసామని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే రాష్ట్రంలో 12500 గోకులాలు నిర్మించామని గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 260 షేడ్లు మాత్రమే నిర్మించింది అని అన్నారు గత ప్రభుత్వం నిధుల దుర్వినియోగం తప్ప వైసీపీ ప్రభుత్వం పాడి పరిశ్రమలకు చేసింది శూన్యం అని పాడిపరిశ్రమను అభివృద్ధికి, గ్రామ స్వరాజ్యానికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రకార్ జైన్ మండల తహసిల్దార్ జి శ్రీ చరణ్ ఎంపీడీవో సింగయ్య పట్టణ సీఐ పీ కృష్ణయ్య ఏపీవో





గాయత్రి పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు వీఆర్వో జ్యోతిరావు కార్యదర్శి నాగేశ్వరరావు టిడిపి నాయకులు నాగనేని రామకృష్ణ సాంబశివరావు చాగంటి గణపతి వెంకటేశ్వర రెడ్డి కొంద్రు వీరాంజనేయులు రాజశేఖర్ రాయుడు నరేంద్ర రాఘవ నాగేశ్వరరావు నాగరాజు సుబ్బారావు మరియదాసు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## నేడు గొట్టిపాటి రవికుమార్ అద్దంకి పర్యటన



**అద్దంకి జనవరి11( ఆంధ్రపత్రిక):** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి పర్యటన ఉదయం 10:30 గం.లకు అంబడిపూడి గ్రా మం, 11:00 గం.లకు కలవకూరు గ్రామం, 11:20 గం. లకు సింగర కొండ , 11:40 గం.లకు 7 వ వార్డు, మధ్యాన్నం 12:00 గం!లకు 8 వ వార్డు-అద్దంకి,12:30 గం!లకు 14 వ వార్డు-అద్దంకి, 12:45 గం! లకు 17 వ వార్డు-అద్దంకి, 1:00 గం.లకు19 వ వార్డు-అద్దంకి,1:30 గం!లకు రేణింగవరం గ్రామం,మధ్యాన్నం 2:00 గం లకు ముప్పవరం గ్రామం సాయంత్రం 4:00 గం!లకు రావినూతల గ్రామం సాయంత్రం 5:00 గం!లకు చందలూరు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొంటారని కార్యాలయ సిబ్బంది తెలిపారు.

## దేశభక్తికి, ధైర్యానికి నిలువెత్తు రూపం వడ్డె ఓబన్న

### నగరంలో వడ్డె ఓబన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి: జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి.



**గుంటూరు , జనవరి 11( ఆంధ్రపత్రిక ):** స్వాతంత్ర సమరంలో గణనీయమైన పాత్ర పోషించిన దేశభక్తుడు ప్రజల కోసం, రైతుల కోసం తన తుది శ్వాస వరకు పోరాడిన వీరుడు వడ్డె ఓబన్న దేశభక్తికి , ధైర్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు శనివారం వడ్డె ఓబన్న 218 వ రాష్ట్ర స్థాయి జయంతోత్సవముల సందర్భంగా గుంటూరు శ్రీనివాసరావుతోటలోని A- 1 కన్వెన్షన్ హాల్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్డె ఓబన్న విగ్రహానికి జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టి దేశానికి స్వతంత్ర్యం తీసుకువచ్చారన్నారు. వడ్డె ఓబన్న లాంటి త్యాగధనుల జయంతిని అధికారికంగా ప్రభుత్వం చేపట్టడం సంతోషకరమన్నారు. ఓబన్న స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. నగరంలో ఓబన్న భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆళ్ళ హరి ప్రభుత్వాన్ని కోరారు.

## పశువుల రక్షణకు గోకులం షెడ్లు ప్రారంభం

**- షెడ్లు నిర్మాణం కోసం 90 శాతం రాయితీ**

**- టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి**



**వేంపల్లె, జనవరి 11(ఆంధ్రపత్రిక):** పశువుల రక్షణకు జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గోకులం షెడ్లను వేంపల్లె టిడిపి మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి ప్రారంభించారు. శనివారం మండలంలోని అలిరెడ్డిపల్లి, కుమ్మరాంపల్లి, కుప్పాలపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన గోకులం షెడ్లను టిడిపి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 26 మంది రైతులు గోకులం షెడ్లను దరఖాస్తు చేసుకోగా.. అందులో 15 గోకులం షెడ్లు పూర్తిగా నిర్మితమైనట్లు, మిగిలినవి వివిధ దశల నిర్మాణంలో ఉన్నట్లు పశుసంపర్ధశాఖ ఏడి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి వెల్లడించారు. అలాగే రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గేదెలు, ఆవులు, గొర్రెలు, మేకలు, కోళ్లకు రక్షణగా షెడ్లు నిర్మించుకునేందుకు రైతులకు 90 శాతం రాయితీతో కూడిన గోకులం షెడ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, నేతలు మహమ్మద్ షబ్బీర్, బాలకృష్ణారెడ్డి, తెలంగాణ వలి, వేమాకుమార్, డక్కారమేష్, మడక శ్రీను, భాస్కర్, ప్రసాద్, చందు, పశుసంపర్ధక సహాయకులు మణిశంకర్ రెడ్డి, వనజ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు జీవామృతం తయారీ విధానం



**వేముల జనవరి 11( ఆంధ్రపత్రిక):** వేముల మండలంలోని శేషన్న గారి పల్లె గ్రామంలో ప్రతి వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో రైతు కృష్ణారెడ్డికి 200 లీటర్ల జీవామృతం తయారు చేయించారు. లీటర్ల డ్రమ్ముకు 10 కేజీల పేడ పది లీటర్ల గోమూత్రం రెండు కేజీల నల్ల బెల్లం రెండు కేజీల పప్పు దినుసులు పిండి వేయడం జరిగింది ఉదయము సాయంత్రము కర్ర సహాయముతో బాగా కలిపి నాలుగు రోజుల తర్వాత వాటిని పంటలకు వేయవలెను అని వ్యవసాయాధికారి శివా అర్జున్ రెడ్డి వివరించడం జరిగింది దీనివలన మంచి దిగుబడులు వస్తాయని సారవంతం అవుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో ములి కృష్ణారెడ్డి ,కర్ణ సోమేశ్ రెడ్డి ,మరి బోయిన భాస్కర్ , కర్ణ శివ శంకర్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## బద్వేలు మండల వైసీపీ అధ్యక్షుడిగా పోకల మల్లేశ్వర్ రెడ్డి



**బద్వేలు, జనవరి 11( ఆంధ్రపత్రిక):** బద్వేలు మండల వైసిపి పార్టీ అధ్యక్షుడిగా రెండవసారి పోకల మల్లేశ్వర్ రెడ్డిని నియమించామని.జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా పోకల మల్లేశ్వర్ మాట్లాడుతూ సామాన్య వైసిపి కార్యకర్తగా ప్రారంభమైన నాకు వైసిపి బద్వేలు మండల పార్టీ అధ్యక్షునిగా రెండవసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ సుధా కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కార్పొరేట్ విద్యకు కొమ్ముగాస్తున్న విద్యాశాఖ అధికారులు

### ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి విమర్శ...



**కడప జనవరి,11 (ఆంధ్రపత్రిక):** గుంటూరు పట్టణం స్థానిక అంబేద్కర్ భవన్ లో జరుగుతున్న రెవల్యూషనరీ విద్యార్థి సంఘం (ఆర్ ఎస్ యు) రాష్ట్ర స్థాయి సమావేశం సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వచ్చినా కార్పొరేట్ విద్యాసంస్థల అరాచకాలు ఆ గడం లేదని విమర్శించారు ప్రభుత్వం నిబంధనలను రాష్ట్రంలో ఏ ఒక్క కార్పొరేట్ విద్యాసంస్థలు పాటించడం లేదని అయినా వాటిపై చర్యలు తీసుకున్న సందర్భం లేదని తెలిపారు.గ్రామీణ ప్రాంతంలో ఉన్న విద్యార్థులను సైతం తప్పుడు ప్రచారం చేసుకొని మభ్యపెట్టి పిల్లలను లొంగదీసుకుని వారి పాఠశాల కళాశాలలో చేర్చుకుంటున్నారని ఫీజుల పేరుతో వేధిస్తున్నారని విమర్శించారు. ఇవన్నీ తెలిసినా కూడా రాష్ట్రంలోని ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వం కానీ ఏమి చేయలేకపోతున్నారని దీనివల్ల రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో రోజువారీగా విద్యార్థుల మరణాల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. వివిధ రకాల కోర్సుల పేరుతో లక్షల లక్షలు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలు ఇటువంటి సౌకర్యాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలను సమయాలు పాటించకుండా నడుపుతున్నారని దీనివల్లే రాష్ట్రంలో ఒక కార్పొరేట్ విద్యాసంస్థలు మాత్రమే విద్యార్థులు మరణాల సంఖ్య పెరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అక్కడ జరుగుతున్న సంఘటనలు ఏవి పట్టించుకోకుండా చూసి చూడనట్టు వదిలేస్తున్నారని వారు తెలిపారు . ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ విద్యాసంస్థలపై పెద్దగా దృష్టి పెట్టి అధిక పీజులు నియంత్రించాలని అక్రమ అడ్మిషన్లు ఆపాలని ప్రభుత్వం నిబంధన ప్రకారం సమయపాలన పాటించలేక చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. లేకుంటే ఉద్యమాలు తప్పవని కార్పొరేట్ వ్యవస్థ వల్ల ప్రభుత్వ విద్యా నాశనం అవుతుందని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ మంత్రి గుర్తించాలని తెలిపారు. కార్పొరేట్ విద్య తగ్గాలంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాల, కళాశాలలో అన్ని ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలని అప్పుడు మాత్రమే ప్రభుత్వ విద్యా రంగం బలపడుతుందని ఇందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని వారు కోరారు ఈ సమావేశం అనంతరం తీర్మానాలను ఆమోదించారు.ఈ తీర్మానాలు కార్పొరేట్ విద్యాసంస్థలను ఫీజులు నియంత్రించాలి . ప్రభుత్వ విద్యకు అధిక నిధులు కేటాయించాలి సంక్షేమ హాస్టలకు ప్రతినెలా మిస్ విడుదల చేయాలి . రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న టీచర్ పోస్టులను సంక్షేమ హాస్టల్ పోస్టు లను భర్తీ చేయాలి . రాష్ట్రంలో అవినీతికి పాల్పడి ఎటువంటి నిబం ధనలు లేని పాఠశాలలకు అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి యూనివర్సిటీలలో ఎటువంటి రాజకీయ సభలు జరగకుండా ప్రభుత్వం జీవో తీసుకురావాలి. రాష్ట్ర వ్యాప్తంగాఎయిడెడ్ పాఠశాలలో జరిగిన టీచర్ పోస్టుల అవినీతిపై విచారణ జరపాలి.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకముల శ్రీధర్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు తొండమనాటి ప్రశాంత్,రాష్ట్ర కమిటీ సభ్యుడు అవినాష్, ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ రాజేష్, గుంటూరు జిల్లా అధ్యక్షుడు వర్మ,కర్నూలు జిల్లా అధ్యక్షుడు శ్యామ్,కడప జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి హరిబాబు,ఒంగోలు జిల్లా ప్రధాన కార్యదర్శి శామ్యూల్,తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనాథలకు అండగా...సేవలు మెండుగా



**వివేకానందుని బాటలో 14 ఏళ్ళుగా సేవలు**

**నేడు జాతీయ యువజన దినోత్సవం**

**కాశినాయన, జనవరి 11 ( ఆంధ్రపత్రిక):** అదొక మారుమూల కుగ్రామం. అతి సామాన్యమైన పేద రైతు కుటుంబంలో జన్మించాడు ఆ యువకుడు. చదువుకోవడానికి ఆర్థిక పరిస్థితులు అడ్డంగా మారిన తన జీవిత లక్ష్యాన్ని సాధించడానికి చిన్న చితక పనులు చేసి విద్యను అభ్యసించాడు.. తాను చదువుతున్న సమయంలోనే స్వామి వివేకానందుడి గురించి తెలిసి తన జీవితం తన కోసం కాదని, నలుగురికి మంచి చేయడం కోసం ఉపయోగపడాలని నిర్ణయించుకుని వివేకానంద ఫౌండేషన్ అనే సంస్థ స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించాడు ఆ యువకుడు. ఒక వైపు సామాజిక సేవ చేస్తూనే ప్రభుత్వ ఉద్యోగం సాధించాడు. తనకు వచ్చే జీతంలో సగభాగాన్ని సేవ కోసం కేటాయించుకున్నాడు. సేవ చేయడానికి పేదరికం, వయస్సు, ఉద్యోగం ఇవేవి అడ్డం కాదని, మంచి మనసుంటే చాలు అని నిరూపిస్తున్నాడు. గత 14 సంవత్సరాలుగా అలుపెరుగుకుండా అనాథలకు, పేదలకు, విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆ యువకుడే పాపిజెన్ని రామకృష్ణారెడ్డి. తన లాంటి భావజాలం కలిగిన దాదాపు 50 మంది సభ్యులతో, స్వచ్ఛందంగా సాయం చేసే దాతల సహకారంతో తాను చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇవి... జన్మనిచ్చిన తల్లి, జన్మకు కారణమైన తండ్రి, జన్మించిన ఊరు జీవితాంతం గుర్తుంచుకోవాలనే ఈ అభిప్రాయాన్ని నరనరాన జీర్ణించుకున్న రామకృష్ణారెడ్డి తాను పుట్టిపెరిగిన తెల్లపాడు గ్రామంలో ఎన్నో ఏళ్ళుగా ఉంటున్న నాటుసారా మీద ఉద్యమం చేపట్టి సంపూర్ణ మద్యపాన నిషేధం చేయగలిగారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ప్రతి ఏటా చలికాలంలో అనగా నవంబర్ నెలలో రోడ్ల మీద ఉండే అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసి ఆసరాగా నిలుస్తున్నారు. ఇప్పటివరకు దాదాపు 3000 మంది నిరాశ్రయులకు దుప్పట్లు అందించి తమ సేవాభావం చాటుకున్నారు. కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండల పరిసరాల్లో మరణించిన 57 మంది అనాథలకు అన్ని తామై సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించి ఆత్మ బంధువులయ్యారు. ఫ్రీజర్ బాక్సు, వైకుంఠ రథం ఏర్పాటు చేసి పేదల అంతిమసంస్కారాలకు సహకారం అందిస్తున్నారు. ఆకలితో అల్లాడేవారికి అన్నదానాలు చేస్తూ ఆకలిని తీరుస్తున్నారు. కష్టాలతో సతమతమవుతున్న నిరుపేదలకు నిత్యావసర సరుకులు ఇస్తూ భరోసా కల్పిస్తున్నారు. 67 ప్రభుత్వ పాఠశాలల్లోని 3,182 మంది పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు వంటి విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు 4,700 కెరీర్ గైడెన్స్ పుస్తకాల ను, పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు చదువుపరంగా తమ వంతు సహాయం చేసి బాసటగా నిలుస్తున్నారు. యువతలో, విద్యార్థుల్లో మానవతా విలువలు పెంపొందించాలని 160 పైగా వ్యక్తిత్వ వికాస సదస్సులు నిర్వహించారు. తొమ్మిది, పది, ఇంటర్ పిల్లలకు తల్లిదండ్రుల ప్రాముఖ్యత గురించి తెలిసేలా వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులను అందజేస్తున్నారు. వివేకానంద బోధనలతో కూడిన 4800 పుస్తకాలను పంపిణీ చేశారు. విజ్ఞాన దీపిక, కలాం-సలాం, సేవాంజలి అనే పుస్తకాలను రూపొందించి 2500 మందికి ఉచితంగా అందచేశారు. గ్రామాల్లో యువత సహకారంతో గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. రక్తదానం పట్ల చైతన్యం తీసుకువస్తున్నారు. ఆపదలో, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న వారికి రక్తం సమకూరుస్తున్నారు. గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో శ్రమదానం చేసి మొక్కలు నాటి, సంరక్షిస్తున్నారు. ఏటా వివేకానందుడి జయంతిని చాలా ఘనంగా జరుపుతున్నారు. సమాజంలోని స్ఫూర్తి వంతమైన 420 మందిని గౌరవంగా సత్కరించారు. నిరుపేదలు కలిగిన రామాయ్యపల్లె, వరికుంట్ల కాలనీల్లో పలు సేవలు చేస్తున్నారు. నిత్యావసరాలు, బట్టలు, చెప్పులు, దుప్పట్లు వంటివి అందిస్తున్నారు.

కరోనా సమయం లో 136 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందచేశారు. ఓబుళాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున ప్రశాంతమైన వాతా వరణంలో వివేకానంద సేవాశ్రమంను ఏర్పాటు చేసి అనాథలకు ఉచితం గానే ఆశ్రయం కల్పించి అండగా నిలుస్తున్నారు. మలమూత్రాలు, పురుగులు పట్టినవారికి సైతం సేవలందిస్తూ మానవత్వాన్నికి ఊపిరి పోస్తున్నారు. వీరు చేస్తున్న సేవలకు నిదర్శనంగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు 100 కి పైగా పురస్కారాలు అందించడం గర్వించదగిన విషయం.

**అభాగ్యులకు ఆశ్రయమిస్తాం :** ఆదరణ లేని అభాగ్యులకు, వృద్ధులకు, వికలాంగులకు మరియు అంత్య దశలో ఉన్నవారికి ఆహారం తో పాటు ఆప్యాయతను పంచుతున్నాము.

ఎక్కడ ఆదరణ లేని వారు కనపడినా 8897292237 అనే ఫోన్ నెంబర్ కు తెలియచేస్తే మా సేవాశ్రమంలో ఆశ్రయం కల్పించి కొత్త జీవితాన్ని ఇస్తాం. దాతల సహాయంతో అన్ని రకాల వసతులు సమకూర్చుకుంటున్నాం. భవిష్యత్తులో మరిన్ని సేవలు చేసేందుకు కృషి చేస్తాం. దాతల సహకారం, ఆత్మీయుల ప్రోత్సాహం మరువలేనిది.పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, వ్యవస్థాపకులు, వివేకానంద సేవాశ్రమం

## నామినేటెడ్ పదవుల భర్తీలో స్థానం కల్పించాలి

### - జనసేన నాయకుడు దాసరి రవిశంకర్





**వేంపల్లె, జనవరి 11(ఆంధ్రపత్రిక):** నామినేటెడ్ పదవుల భర్తీలో జనసేన పార్టీకి స్థానం కల్పించాలని ఆ పార్టీ నాయకుడు దాసరి రవిశంకర్ కోరారు. శనివారం టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి జనసేన పార్టీ కార్య కర్తలు పట్టుదలతో కృషి చేశారన్నారు. నామి నేటెడ్ పదవులతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 40 శాతం మేర సీట్లు కేటాయించాలని విన్నవించారు. అలాగే జనసేన కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, షబ్బీర్, వీరభద్ర, భాస్కర్ రెడ్డి, వేమాకుమార్, మల్లికార్జున, బాషా, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ హైస్కూలులో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**జమ్మలమడుగు, జనవరి 11(ఆంధ్రపత్రిక):** జమ్మలమడుగు పట్టణంలోని స్థానిక బాలాజీ హైస్కూల్ లో 2000 మరియు 2001 మధ్యలో చదివిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం కరస్పాండెంట్ రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2000 -2001 అకాడమీక్ సంవత్సరానికి పదవ తరగతి చదివిన విద్యార్థులు ఇన్ని సంవత్సరాల తర్వాత చదువు చెప్పిన గురువులను మరియు చదువుకున్న స్కూల్ మీద మమకారంతో ఈరోజు ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. అలాగే వీళ్ళ పదవ తరగతి పూర్తి చేసి 25 వసంతాలు అవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు నన్ను కోరడమైనది, ఎవరు చేయని ఆలోచన ఈ బ్యాచ్ విద్యార్థులు చేయడం ఆనందంగా ఉందని వచ్చే వేసవి సెలవుల్లో మే 10 మరియు 11 వ తేదీలలో సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ నిర్వహించాలని విద్యార్థులు మరియు యాజమాన్యం నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. వచ్చే సిల్వర్ జూబ్లీ ఫంక్షన్ కి 2000-2001 బ్యాచ్ విద్యార్థులు అందరూ కుటుంబ సమేతంగా వస్తే బాగుంటుంది అని కోరగా విద్యార్థులు అందరూ సంతోషం వ్యక్తం చేశారు అని ఆయన అన్నారు.అనంతరం కరస్పాండెంట్ రవీంద్ర నాథ్ రెడ్డికి పుష్ప గుచ్ఛం ఇచ్చి అలాగే చదువు చెప్పిన గురువులు ప్రసాద్ రెడ్డి, ఖాసిం మరియు క్లర్క్ కరుణాకర్ కి స్వీట్లు అందచేశారు విద్యార్థులు. ఈ సమావేశంలో 2000-2001 విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**పోరుమామిళ్ల, జనవరి 11,( ఆంధ్రపత్రిక ):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2012 -2015 బ్యాచ్ వాణిజ్యశాస్త్ర పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సమావేశం ఆదివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పోరుమామిళ్లలో నిర్వహించినట్లు శివశంకర్, రాజశేఖర్, వలి, విజయ్ కుమార్ తెలిపారు. తాము చదువుకున్న కళాశాలకు ఏం చేయాలో ఆ సమావేశంలో సహ విద్యార్థులతో కలిసి నిర్ణయించుకొనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులందరూ హాజరు కావలసిందిగా పూర్వ విద్యార్థుల సమితి ప్రధాన కార్యదర్శి ఎంబడి ఈశ్వర్ తెలిపారు.

## పాడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

### నియోజవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి

**అట్లూరుజనవరి 11,( ఆంధ్రపత్రిక ):** పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని బద్వేలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి స్పష్టం చేశారు. అట్లూరు గ్రామంలో రైతు అట్లూరునీటి సంఘం అధ్యక్షుడు బోవిల్ల.శివరా రామిరెడ్డి నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్ రెడ్డి, ఎంపీపీ రమాదేవి, ఎంపీడీవో భాస్కర్ బాబు,సర్పంచ్ ఎల్లమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అమరనాథరెడ్డి, మండల క్రియాశీలనాయకులు అరవ శ్రీనివాసులు రెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు జయ కృష్ణారెడ్డి,యువ నాయకుడు బోవిల్ల విష్ణువర్ధన్ రెడ్డిలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రితీష్ రెడ్డి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమం క్రింద రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ నిధులతో రోడ్లు, కాలువలు,పశువుల షెడ్ల నిర్మాణ పనులను చేపట్టారన్నారు. 2పశువులు ఉన్నవారికి రూ 1.15 లక్షలు,4 పశువులు ఉన్నవారికి రూ 1.85 లక్షలు,6 పశువులు ఉన్న వారికి రూ 2.30 లక్షల విలువైన మినీ గోకులం షెడ్లను 90% రాయతీతో మూడు కేటగిరీలుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా కోళ్ళు, గొర్రెలు, మేకల సంఖ్యను బట్టి పెంపకం దారులకు కూడా 70% రాయితీతో గోకులం షెడ్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని రితీష్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమపై ఆధారపడిన రైతులను ప్రోత్సహించి వారికి అవసరమైన షెడ్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీవో జయచంద్ర,ఈసీ సుధాకర్ బద్వేలు ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి రిషికేశవ, ఎంపీపీ ఇంచార్జ్ రెడ్డయ్య, డీలర్ గంగిరెడ్డి, నర్సారెడ్డి, చిలిపి కృష్ణారెడ్డి, మస్తాన్ యాదవ్,పరమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, పొత్త పి.పెంచలయ్య, పొత్తపి. నరసింహ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ గండి వీరాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

### - గండిక్షేత్రాన్ని సందర్శించిన శ్రీశైలం దేవస్థానం ఇంఛార్జి



వేంపల్లె, జనవరి 11(ఆంధ్రపత్రిక): జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం గండి వీరాంజనేయ స్వామికి శ్రీశైలం దేవస్థానం ఇంఛార్జి యుగంధర్, శిరీష దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కుటుంబ సభ్యులతో కలిసి గండిక్షేత్రాన్ని సందర్శించారు. ఆలయ మర్యాదలతో ఉప ప్రధాన అర్చకుడు రాజా స్వామి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు. గండిక్షేత్రం ఆలయ చరిత్ర గురించి వివరించారు. అలాగే వేంపల్లె పాపాగ్ని నది ఒడ్డున వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ సన్నిధిలో వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. వీరితో పాటు టిడిపి జిల్లా కార్యదర్శి జయరామిరెడ్డి, యువనేతలు శివకృష్ణారెడ్డి, హరికుమార్ రెడ్డి, ఆకుల సురేష్ పాల్గొన్నారు.

## మానవత ఆధ్వర్యంలో
# దుప్పట్లు పంపిణీ

**- నిరాశ్రయులను ఆదుకోవడమే మానవత లక్ష్యం**

**- మానవత అధ్యక్షుడు శ్రావణ్ కుమార్**



**వేంపల్లె, జనవరి 11(ఆంధ్రపత్రిక):** మానవత ఆధ్వర్యంలో నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు అధ్యక్షుడు పోతిరెడ్డి శ్రావణ్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం పట్టణంలోని పలు ఆలయాల్లో, గండి వీరాంజనేయ స్వామి దేవస్థానం తదితర ప్రాంతాల్లో దాదాపు 100కు పైగా దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా మానవత ఆధ్వర్యంలో వివిధ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం చలి తీవ్రతకు తట్టుకోలేకని, ఎవరూ లేని నిర్భాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు. నిరాశ్రయులను ఆదకోవడమే మానవత ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సహాయ ఛైర్మన్ కావలి క్రిష్ణతేజ, కన్వీనర్ రంగారెడ్డి, డైరెక్టర్లు రామ మునిరెడ్డి, రాజారాం, రంగయ్య, కోశాధికారి శ్రీకళ, సభ్యులు గంగయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

## రూపాయి పతనం ప్రమాదకరం

**- నర్రెడ్డి తులసిరెడ్డి**



**వేంపల్లె, జనవరి 11(ఆంధ్రపత్రిక):** ప్రపంచ మార్కెట్లో రోజు రోజుకి మన రూపాయి విలువ లేకుండా పోతుందని, ఇది ఎంతో ప్రమాదకరమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. తాజాగా డాలర్ తో రూపాయి మారకం విలువ ఎన్నడూ లేని విధంగా 86 కి పడిపోయిందన్నారు. దేశ చరిత్రలోనే అత్యంత కనిష్ఠ స్థాయికి చేరిందన్నారు. 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోయేనాటికీ ఒక అమెరికన్ డాలర్ విలువ రూ.62.33 ఉనిందన్నారు. దీనికి మోడీ, ఇతర బిజెపి నేతలు తీవ్రంగా విమర్శించినట్లు తెలిపారు. అధికారంలోకి వస్తే రూపాయిని బలోపేతం చేస్తామని, అధికారంలోకి వచ్చాక రూపాయి విలువ మరింత పతనమైందన్నారు. ఈ పతనం ఇంతటితో ఆగేటట్లు కనిపించడం లేదన్నారు. దీంతో దిగుమతులు, వాణిజ్య చెల్లింపులు, విదేశీ అప్పు చెల్లింపులపై తీవ్ర భారం పడుతుందన్నారు. విదేశీ మారకం నిల్వలు హరించి పోతాయన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ప్రమాదంలో చిక్కుకుంటుందని తెలిపారు. రుపాయి పతనం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు.

## మరోసారి వైకాపా కన్వీనర్‌గా
# చంద్రఓబుల్ రెడ్డి

**- నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం**

**- పలువురి నుంచి ప్రశంసల వర్షం**



**వేంపల్లె, జనవరి 11(ఆంధ్రపత్రిక):** వేంపల్లె మండల వైకాపా కన్వీనర్ గా మరోసారి కె.చంద్రఓబుల్ రెడ్డిని అధిష్టాన వర్గం ప్రక టించింది. దీంతో వేంపల్లె మండలంతో పాటు పులివెందుల నియోజకవర్గం, వైఎస్ ఆర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వైకాపా నేతలు, కార్యకర్తలు, శ్రేణులు ఆయన కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. తన 40 ఏళ్ల రాజకీయ జీవిత ంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ఆర్ వెంట నడుస్తూ.. ప్రజా సమస్యల పై ఎన్నో పోరాటాలు చేశారు. వైఎస్ఆర్ కుటుంబ సభ్యులకు అత్యంత సన్నిహి తుడిగా, మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ.. వైకాపా బలోపేతానికి ఎంత గానో ఆయన కృషి చేశారు. వైఎస్ఆర్ హయాంలో ఏపిఎండిసి డైరెక్టర్, గత జగన్ ప్రభుత్వంలో ఏపిఐఐసి డైరెక్టర్ గా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని, ఆ కొమ్మలని కాపాడుకోవాల్సిన బాధ్యత పార్టీ నాయ కత్వంపై ఉంటుందని భావించే వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. వైకాపా అధిష్టానం మరోసారి ఆయనకు అవకాశం కల్పిస్తూ మండల కన్వీనర్ గా పదవి బాధ్యతలు అప్పగించింది. దీంతో ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ.. ఎల్లవేళలా పార్టీకి శిరస్సు వహించి పనిచేస్తానని, పార్టీ అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తామని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు.

## నామినేటెడ్ పదవుల
# భర్తీలో స్థానం కల్పించాలి

**- జనసేన నాయకుడు దాసరి రవిశంకర్**



**వేంపల్లె, జనవరి 11(ఆంధ్రపత్రిక):** నామినేటెడ్ పదవుల భర్తీలో జనసేన పార్టీకి స్థానం కల్పించాలని ఆ పార్టీ నాయకుడు దాసరి రవిశంకర్ కోరారు. శనివారం టిడిపి పరిశీలకుడు రఘునాథ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి విజయానికి జనసేన పార్టీ కార్యకర్తలు పట్టుదలతో కృషి చేశారన్నారు. నామినేటెడ్ పదవులతో పాటు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 40 శాతం మేర సీట్లు కేటాయించాలని విన్నవించారు. అలాగే జనసేన కార్యకర్తలకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి, షబ్బీర్, వీరభద్ర, భాస్కర్ రెడ్డి, వేమాకుమార్, మల్లికార్జున, బాషా, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం

**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**



**కడప ప్రతినిధి జనవరి,11 (ఆంధ్రపత్రిక) :** స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న త్యాగాలు, భావి తరాలకు స్ఫూర్తిదాయకం అని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్ నందు జిల్లా బిసిసం క్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను అధికా రికంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వడ్డె ఓబన, 11 జనవరి 1807న నంద్యాల జిల్లా, సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మిం చారు. ఆయన వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జన్మించారని, వడ్డె ఓబన గ్రామ రక్షకునిగా (తలారి) పని చేసారని చెప్పారు. అయితే, బ్రిటీష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత, రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైందని అన్నారు. 1845 లో వడ్డె ఓబన్న ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారని చెప్పారు. ఈ ఉద్యమం ఉయ్యా లవాడ నరసింహా రెడ్డి నేతృత్వంలో సాగిందని ఈ ఉద్యమం ముఖ్యంగా రైతుల హక్కులను రక్షించడానికి, వారి న్యాయం కోసం పోరాడటానికి బ్రిటిష్ అధికారానికి వ్యతిరేకంగా నినాదం చేస్తూ సాగిందని అన్నారు. 1846 జూలై 10న, కోవెలకుంట్ల తహసిల్దార్ కార్యాలయం ఖజానా పై దాడి చేసిన తరువాత, వడ్డె ఓబన్న నేతృత్వంలో గ్రామస్తులు ఆ స్థలంలోని ఖజానా నిధులను సర్వత్రా పీడనకు గురైన రైతులకు పంపిణీ చేశారని అన్నారు. ఈ ఘటనకు ప్రతిగా, బ్రిటిష్ అధికారులు జాన్ కోక్రెన్ నేతృత్వంలో తిరుగుబాటు దారులపై పోరు ప్రకటించారని అన్నారు. జూలై 23 నుండి అక్టోబర్ 6 వరకు జరిగిన అనేక యుద్ధా లలో, వడ్డె ఓబన్న తన సైన్యంతో కలిసి ధైర్యంగా పోరాడారు. ఆయన సైన్యంలో వడ్డె, బోయ, యానాది, చెంచు వంటివారు భాగస్వా ములుగా ఉన్నారన్నారుఈ నేపథ్యంలో, 2025 జనవరి 8న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు జి.ఓ.ఎమ్.ఎస్. నెం. 5, సా.ప. (ప్రోటోకాల్- బి) శాఖ ద్వారా ఒక సరికొత్త నిర్ణయం తీసుకుందని ప్రతీ సంవత్సరం జనవరి 11న " వడ్డె ఓబన్న జయంతి" ని అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బి.సి. సంక్షేమ శాఖ అధికారి కృష్ణయ్య, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, స్టెప్ సీఈవో సాయి గ్రెస్ వడ్డెర కుల నాయకులు నారాయణ, రమణ, లింగమూర్తి, రమణ, బండారు వెంకటరమణ, వల్లెపు నాగేశ్వరరావు, సింహాద్రి, గండికోట వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పద్య పఠన పోటీలు



**కడప ప్రతినిధి జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** 2025 ఫిబ్రవరి 8, 9 తేదీల్లో జరిగే వైయస్సార్ జిల్లా రచయితల మహాసభలల్లో భాగంగా కడప బాలోత్సవం వారి సౌజన్యంతో సంస్థ అధ్యక్షులు బి.గోపాల్, ప్రధాన కార్యదర్శి బి.ఆర్ రాహుల్, చరిత్ర పరిశోధకులు కల్లూరు బాలయల్లా రెడ్డి ఆధ్వర్యంలో కడప బాలాజీ నగర్ లో ఉన్న ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాలలో పాఠశాల విద్యార్థుల్లో మాతృభాష పట్ల మమకారాన్ని, జ్ఞాపక శక్తిని, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే దిశగా పద్య పఠన పోటీలు ఏర్పాటు చేసినట్లు వైయస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. మొదటి విభాగంలో 6, 7, 8 తరగతి విద్యార్థులకు వేమన, సుమతి శతకాలు, రెండవ విభాగంలో 9, 10 తరగతి విద్యార్థులకు భాస్కర శతకంలో పద్యాలను పద్యపఠన పోటీకి ఏర్పాటు చేశామని, ఒక్కొక్క విభాగం నుండి ప్రథమ (2000 ), ద్వితీయ(1500), తృతీయ(1000) క్యాష్ బహుమతులతో పాటు సర్టిఫికెట్, జ్ఞాపికలను ఇస్తామని, అలాగే ఒక్కొక్క విభాగం నుండి ఏడు మం దికి ప్రోత్సాహక బహుమతులు కూడా ఇస్తున్నట్లు తెలియజేశారు. మొదటి విభాగంలో కె వెంకట దేవేష్ గౌడ్, ఎం శివ ధనుష్, జి రాధికబీ రెండవ విభాగంలో బి భారతి, ఎస్ సమీర్ అహమ్మద్, ఎం రఘువీర్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారని, న్యాయ నిర్ణేతలుగా డాక్టర్ కొప్పోలు రెడ్డి శేఖర్ రెడ్డి, జి గౌరీ శంకర్, కే రాజారెడ్డి, బి గంగిరెడ్డి వ్యవహరించారని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు వీర సుదర్శన్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక కడప విభాగం అధ్యక్షులు ఎన్ శివరామ కృష్ణారెడ్డి, సభ్యులు మధుసూదన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల వెంకటేశ్వర్లుకు వైవీయూ డాక్టరేట్



**కడప ప్రతినిధి జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** వైవీయూ పీజీ కళాశాల అప్లైడ్ మ్యాథమ్యాటిక్స్ స్కాలర్ ఆవుల వెంకటేశ్వర్లుకు యోగి వేమన విశ్వవిద్యాల యం డాక్టరేట్ ను ప్రకటించింది. అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగ సహ ఆచార్యులు డాక్టర్ ఎస్. సునీత పర్యవేక్షణలో " థిరిటికల్ ఇన్వెస్టి గేషన్ ఆఫ్ ద క్యారెక్టర్ స్టిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఆన్ వేరియస్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్స్ ఓవర్ ఏ స్పేర్ బై యూజింగ్ స్టాటిస్టికల్ టూల్స్ " అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం విశ్వవిద్యాలయానికి సమర్పించారు. ఆవుల వెంకటేశ్వర్లుకు డాక్టరేట్ సర్టిఫికెట్ ను వైవీయూ పరీక్షల నిర్వహణ అధికారి ఆచార్య కెఎస్వీ కృష్ణారావు జారీ చేశారు. పరిశోధకుడు రాసిన పరిశోధనా పత్రాలు పలు జర్నల్స్ లో ప్రచురిత మయ్యాయి. డాక్టరేట్ అందుకున్న సటదర్భంగాఆవుల వెంకటేశ్వర్లు ను, గైడ్ డా.ఎస్.సునీతను ఉపకు లపతి ఆచార్య కె. కృష్ణా రెడ్డి, ప్రిన్సిపల్ ఆచార్య ఎస్. రఘునాథ్ రెడ్డి,కుల సచివులు ఆచార్య పి పద్మ అప్లైడ్ మ్యాథమెటిక్స్ విభాగ అధ్యాప కులు పరిశోధక విద్యార్థులు అభినందించారు.

## చంద్రబాబు ముందు చూపుకు
# నిదర్శనం మినీ గోకులాలు

**మినీ గోకులం ప్రారంభిస్తున్న పార్థసారథి రెడ్డి**



**వేముల జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** సంపద సృష్టి విధానంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ముందు చూపుతో పనిచేస్తు న్నారని,నిత్యం ప్రజలకోసం ఆలోచించే అటువంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్య మంత్రి కావడం నిజంగా ఏపీకి వరమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి అన్నారు. మండలంలో కూటమి ప్రభుత్వం రైతుల కోసం నిర్మించిన గోకులం షెడ్లను పార్థసారథి రెడ్డి అధికారులు టీడీపి కూటమి నాయ కులు, కార్యకర్తలతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభు త్వం 90 శాతం సబ్సిడీతో ఉపాధి నిధులతో పశువులు గొర్రెలు, కోళ్ల పెంపకానికి తోడ్పాటు అందిస్తుందని స్థానిక రైతులు వాటిని సద్వినియోగం చేసుకో వాలని రైతులు వ్యవసాయంలో వినూత్న విధానాలు అవలంభించాలని, నానాటికీ పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞా నం సాయంతో సాగు చేపట్టాలని తద్వారా అన్నదాతల ఆదాయం పెరుగుతుందన్నారు. కేవలం భూమినే నమ్ముకో కుండా, గేదెలు,మేకలు,కోళ్ల పెంపకం లాంటివి చేపట్టాలని తద్వారా జీవన ప్రమాణాలు పెరుగుతాయని వీటికో సం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీపై రుణాలు ఇస్తుందని ఇటువంటి వాటిని ఆచరణలో పెట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయార్జన పొందుతారని ఆదిశగా ఆలోచన చేయాలనీ రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జున్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ మధుసూదన్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,కళ్యాణ్ కుమార్ రెడ్డి,పవన్,బాబా,పద్మనాభ రెడ్డి, చిన్న రెడ్డి, మల్లికార్జునరెడ్డి,లక్ష్మిరెడ్డి,శ్రీనాథ్, మోహన్ బాబు,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సిజనల్ వ్యాదుల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి




**వేముల జనవరి 11. (ఆంధ్రపత్రిక):** తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మల్లెల లో ఇంటింటా ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నీటి నిల్వలలో అబేట్ పిచికారి చేసి ప్రజలకు, మలేరియా, డెంగ్యూ వ్యాదుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించాకోవాలని, నీటి తోట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలి అని సిద్దయ్య అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి ఆశా కార్యకర్తలు సరళ, జ్యోతి పాల్గొన్నారు.

## రేపు "ప్రజా ఫిర్యాదుల
# పరిష్కార వేదిక రద్దు

**జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు**



**కడప క్రైం జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** సోమవారం13 వ తేదీ భోగి (ప్రభుత్వ సెలవు దినం) పండుగ అయినందున" ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని" రద్దు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్జీదా రులు సుదూర ప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లా ఎస్పీ "ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర వేదిక " కార్యక్రమానికి రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు (ఫిర్యాదు దారులు) ఈ విషయాన్ని గమనించ గలరని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కళా సామ్రాట్ సంస్థ ఆధ్వర్యంలో
# ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కడప కల్చరల్ జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** నగరంలోని ఏడురోడ్ల వద్ద ఉన్న వైట్ హౌస్ ఫంక్షన్ హాలు లో, శనివారం కళా సామ్రాట్ సేవా సంస్థ ఆధ్వర్యంలో, ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. ఇందులో యువతీ, యువకులు, మహిళలచే సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిం చారు. అంతే కాకుండా ఏ ఎన్ ఆర్ పాటలకు నృత్యాలు చేశారు. పాటలు, నృత్యాలు, ప్రేక్షకులను ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్, అక్కినేని ఫ్యాన్స్ నాయకులు, ఎస్ మణి బాబు, నిర్వాహకులు ఎం రామకృష్ణ, కళాకారుడు కట్టా బాల బ్రహ్మం, మహిళలు పాల్గొన్నారు.

## మిని గోకులం షెడ్‌ని ప్రారంభించిన భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు, జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** ఎర్రగుంట్ల మండలం పెదనపాడు, తుమ్మలపల్లె గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన మినీ గోకులంను ప్రారంభించిన జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుపోషణ చేసుకునే రైతులకు ప్రభు త్వం మినీగోకులం పథకం ద్వారా షెడ్లను నిర్మించుకోవడానికి సబ్సిడీ రుణాలు అందిస్తోందని టీడీపీ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర పత్రిక క్యాలెండరు ఆవిష్కరించిన సర్పంచ్




**కాశి నాయన జనవరి 11(ఆంధ్రపత్రిక):** పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె సచివాలయం లో గ్రామపంచాయతీ సర్పంచ్ మాగి పోగు సురేంద్ర, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మాగి పోగు సత్యరాజ్ ఆంధ్ర పత్రిక నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆంధ్రపత్రిక పురాతనమైన పత్రికని స్వతంత్ర ఉద్యమ కాలంలో ఆంధ్ర దేశ ప్రజల ను ప్రభావితం చేసిన పత్రిక ని అన్నారు. ఆంధ్ర పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండలం ఆంధ్ర పత్రిక రిపోర్టర్ వై ఎల్లయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మెప్మా ఆర్పీల సమస్యలను
# తక్షణమే పరిష్కరించాలి

**జిల్లా అధ్యక్షులు జీ వేణుగోపాల్**



**కడప ప్రతినిధి జనవరి 11( ఆంధ్రపత్రిక) :** 16 ఏళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న ఆర్పీలకు ఉద్యోగ భద్రత కల్పించి రాష్ట్ర ప్రభుత్వం పెర్ఫార్మెన్స్ ఆధారంగా జీతాలు ఇచ్చే విధానానికి స్వస్తి చెప్పి రూ.26 వేలు కనీస వేతనం నేరుగా బ్యాంకు అకౌంట్‌ల్లో జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ.వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసీ.బాదుల్లా లు విజ్ఞప్తి చేశారు. శనివారం ఎస్టీయు కార్యాలయంలో మెప్మా ఆర్పీల సమావేశం కళావతి అధ్యక్షతన నిర్వహించారు ఇందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జీ.వేణుగోపాల్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కేసీ.బాదుల్లా లు మాట్లాడుతూ పట్టణ ప్రగతి, బీఎల్ఓ డ్యూటీలు, మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించడం, స్త్రీ నిధి ఇలా అనేక రకాల పనులు ప్రభుత్వం మెప్మా ఆర్పీలతో చేయిస్తుందన్నారు.

ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పీ.సుబ్బారాయుడు ఆర్పిలు బీబి,శ్రీదేవి, విజయలక్ష్మి, ఇందిర పాల్గొన్నారు. ఇందులో మెప్మా ఆర్పీల అసోషియేషన్ (ఏఐటీయూసీ అనుబంధం) సమితి గౌరవ అధ్యక్షులు గా కేసీ.బా దుల్లా,అధ్యక్షురాలు గా డి.సుజాత ప్రధాన కార్యదర్శి గా యన్. విజయలక్ష్మి ఉపాధ్య క్షురాలుగా బి.చంద్రకళ, కే.క్రాంతి సహాయ కార్యదర్శులు గా పి. శ్వేత, జి.రామలక్ష్మికోశాధికారి గా కే.సరస్వతి లను ఎన్నుకు న్నారు.

# సంక్రాంతికి పల్లెబాట

(మొదటిపేజీ తరువాయి)

ట్రాఫిక్ జామ్ నెలకొంది. శనివారం నుంచి సెలవులు ప్రారంభం కావడంతో ఇటు విజయవాడ, అటు వరంగ్ల, ఇటు నిజామాబాద్రూట్లలో రద్దీ పెరిగింది. సొంత కార్లలో బయలుదేరిన వారికి ట్రాఫక్ జామ్ చీకాకు తెప్పించింది. టోల్‌గేట్ల వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరుతున్నాయి. దీంతో టోల్‌గేట్ల వద్ద రద్దీ లేకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వాహనాలను దారి మళ్లించారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆధ్వర్యంలో పండగ రద్దీ నివారణకు చర్యలు తీసుకున్నారు. సంక్రాంతి పండగ నేపథ్యంలో హైదరాబాద్ నగరవాసులు స్వగ్రామాలకు బయలుదేరారు. వరుస సెలవులు ఉండటంతో సొంతూళ్లకు తరలివెళ్లారు. మరోవైపు పండగకు వెళ్లే వారితో మెట్రో రైళ్లలో రద్దీ నెలకొంది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ఎల్బీనగర్, మియాపూర్, సికింద్రాబాద్, ఎంజీబీఎస్, జేబీఎస్ తదితర ప్రాంతాలకు చేరుకునేందుకు మెట్రో రైళ్లలో ప్రయాణిస్తున్నారు. మియాపూర్, రాయదుర్గం, జేఎన్టీయూ, అమీర్‌పేట్, ఎంజీబీఎస్, పరేడ్ గ్రౌండ్స్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, ఉప్పల్ తదితర స్టేషన్ల వద్ద రద్దీ నెలకొంది. సంక్రాంతి సెలవులు వచ్చాయంటే చాలు సొంతూళ్లకు పయనమవుతారు. ఈ క్రమంలో.. హైదరాబాద్-విజయవాడ రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ నుంచి పల్లెలకు వాహనాలు బారులు తీరాయి. ప్రతీసారి ఉన్నట్లే భారీ వాహనాల రద్దీతో గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. సంక్రాంతి సందర్భంగా సొంత ఊర్లకు పయనమైన వాహనాలతో టోల్ ప్లాజాల దగ్గర వాహనాల రద్దీ కొనసాగుతోంది. గత రాత్రి నుంచి ఇప్పటివరకు కూడా టోల్ గేట్స్ దగ్గర వాహనాల తాకిడి భారీగా ఉంది. జగ్గయ్యపేట దగ్గర చిలకల్లు, నందిగామ దగ్గర కీసర, గన్నవరం దగ్గర పొట్టిపాడు చెక్ పోస్టుల దగ్గర వాహనాల రద్దీ నెలకొంది. దీంతో సాధారణ రోజుల కంటే ఎక్కువ గేట్లను అందుబాటులో తెచ్చి వాహనాలను అనుమతి పంపిస్తున్నారు. రోజుకి సాధారణ రోజుల్లో 15 వేల వాహనాలు టోల్ గేట్ల నుంచి బయటకు వెళ్తుండగా.. ఇప్పుడు పండగ సీజన్ కావటంతో వాటి సంఖ్య 40,000 వరకు ఉంటుందని టోల్ గేట్ సిబ్బంది చెబుతున్నారు. వివిధ మార్గాల నుంచి వస్తున్న వాహనాలతో విజయవాడ నగరంలో ఫుల్ ట్రాఫిక్ జామ్ అవుతుంది.. ఇతర ప్రాంతాల నుంచి విజయవాడ వైపుకు వస్తున్న వాహనాలతో నగరంలోని ప్రధాన రహదారులు కిక్కిరిసి పోతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో రోడ్డుపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి. వారధి వైపు నుంచి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, ఉభయ గోదావరి జిల్లాల వాహనాలు నగరంలోకి వస్తున్నాయి. అదే విధంగా హైదరాబాద్ హైవే నుంచి నగరంలోకి వచ్చి ఉభయ గోదావరి, విశాఖ వైపుకు భారీగా వాహనాలు తరలి వెళుతున్నాయి. దీంతో వేల సంఖ్యలో వాహనాలు నగరం లోకి రావటంతో ట్రాఫిక్ తో రోడ్లు నిండిపోయాయి. ప్రయాణికులతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శనివారం ఉదయం రద్దీ పెరిగింది. అబ్దులాపూర్‌మెట్ ఓఆర్ఆర్ వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ నెలకొంది. అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కొత్తగూడెం వరకు వాహనాలు నెమ్మదిగా కదిలాన్నాయి. చౌటుప్పల్ పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాలు బారులు తీరాయి. సిబ్బంది 10 టోల్‌బూత్‌ల ద్వారా ఏపీ వైపు వెళ్తున్న వారిని పంపిస్తున్నారు. హైదరాబాద్ వైపు వచ్చే వారిని 6 గేట్ల ద్వారా పంపిస్తున్నారు. చౌటుప్పల్ కూడలిలో అండర్‌పాస్ నిర్మాణ పనుల వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఆదివారం కూడా రద్దీ మరింత పెరుగుతుందనే అంచనాలున్నాయి. రద్దీ దృష్ట్యా ప్రత్యామ్నాయ మార్గాలను పోలీసులు సూచిస్తున్నారు. మరోవైపు ప్రయాణికులతో ఎంజీబీస్, జేబీఎస్, దిల్‌సుఖ్ నగర్ బస్టాండ్లు, ఎల్బీ నగర్ కూడలి రద్దీగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లాలోని కీసర టోల్‌ప్లాజా వద్ద రద్దీ నెలకొంది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. విజయవాడ వైపు వెళ్లే కార్లు, ఇతర వాహనాలతో నందిగామ వై జంక్షన్ వద్ద ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వంతెన నిర్మాణం, అనుబంధ సర్వీస్ రోడ్డు నిర్మాణం కారణంగా రద్దీ పెరిగింది.

# తీరనున్న విద్యుత్ సమస్య

**కర్నూలు,జనవరి 11 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రీన్ కో ప్రాజెక్టు కోసం రూ.30 వేల కోట్లు పెట్టుబడులు పెట్టారని, ఇంకా పెడుతూనే ఉన్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. భారతదేశంలో ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టారని పవన్ వెల్లడించారు. కర్నూలులో ఏర్పాటు చేసిన గ్రీన్ కో ప్రాజెక్టు ద్వారా 10 వేల మందికి ప్రత్యక్షంగా, 40 వేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ రంగం తర్వాత గ్రీన్ ఎనర్జీ మీద ఫోకస్ చేస్తున్నారని, అందుకే వ్యవసాయానికి పనికిరాని భూముల్లో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు చేపడుతున్నట్లు ఉపముఖ్యమంత్రి చెప్పారు. శనివారం కర్నూలు జిల్లాలోని గ్రీన్ కో ప్రాజెక్టును పవన్ కల్యాణ్ సందర్శించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కర్నూలు జిల్లాలో పర్యటించారు. పిన్నాపురం వద్ద ఏర్పాటైన అతిపెద్ద గ్రీన్‌కో సోలార్ పార్క్, పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు సైట్‌ను ఏరియల్ వ్యూ ద్వారా అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ప్రాజెక్టుకు సంబంధించి 45 హెక్టార్ల భూమి రెవెన్యూ, అటవీశాఖల మధ్య వివాదంలో ఉందని, దాన్ని పరిష్కరించేందుకే తాను వచ్చినట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పారు. ఆఫీసులో కూర్చుని చూడటం వేరని, ఫీల్డ్‌కి వచ్చి నేరుగా చూడటం వేరని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే తానే స్వయంగా గ్రీనో కో ప్రాజెక్టు చూసేందుకు వచ్చినట్లు పవన్ చెప్పుకొచ్చారు. గాలి, నీరు, సౌర కాంతితో విద్యుత్ తయారు చేయడంలో ప్రపంచంలోనే ఇది మొదటి అతిపెద్ద ప్రాజెక్టని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఇదో గొప్ప పర్యాటక ప్రాంతం అవుతుందని పవన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రీన్ కో ప్రాజెక్టు కోసం ఇప్పటివరకూ రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని, ఇంకా రూ.10 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఏపీలో మూడో వంతు విద్యుత్ అవసరాలను ఈ ప్రాజెక్టు తీర్చగలదని ఆయన చెప్పారు. ప్రాజెక్టు విషయంలో ఏ వివాదం ఉన్నా.. కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ప్రభుత్వ భూములు అధికంగా ఉన్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. అన్ని జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆలోచిస్తున్నట్లు ఆయన చెప్పారు. అటవీ భూములు ఎంతమేర అన్యాక్రాంతం అయ్యాయనే దానిపై త్వరలో డ్రైవ్ పెడతామని ఉపముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఎన్ని ఎకరాల భూములు ఆక్రమణలకు గురయ్యాయి, అలాగే ఇంకా ఎంతమేర మిగిలి ఉన్నాయనే విషయాలను డ్రైవ్ ద్వారా పరిశీలిస్తామని చెప్పారు. ఆ తర్వాత తానే నేరుగా ఫీల్డ్‌లోకి దిగనున్నట్లు పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. కేంద్రం అనుమతితో 365 హెక్టార్ల అటవీ భూమిని సంస్థ కొనుగోలు చేసింది. అందుకు నెల్లూరులో రూ. 36 కోట్ల విలువైన భూమిని సంస్థ ప్రభుత్వానికి ఇచ్చింది. ఫారెస్టు, రెవెన్యూ మధ్య 45 హెక్టార్ల భూమి వివాదంలో ఉంది. 11.49 ఎకరాలు రైతుల నుంచి గ్రీన్‌కో కంపెనీ తీసుకుంది. గ్రీన్‌కో కంపెనీకి అంతర్జాతీయంగా మంచి పేరుంది. దేశంలో రూ.లక్షన్నర కోట్ల పెట్టుబడి పెడుతోంది. మన రాష్ట్రంలో రూ.35వేల కోట్ల పెట్టుబడి పెడుతున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. మొత్తం 2,800 ఎకరాల్లో నిర్మిస్తోన్న ప్రాజెక్టు ఇది. ఇలాంటి సమీకృత ప్రాజెక్టు దేశంలో మరోచోట లేదు. ఈ భూమిపై రెవెన్యూ, అటవీశాఖ మధ్య చిన్న వివాదం వచ్చింది. వివాదం పరిష్కరించాలని కేంద్రానికి విన్నవించాం అని అన్నారు. ఇంత భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నారంటే చాలా ఆనందంగా ఉంది. సీఎస్ఆర్ కింద పలు కార్యక్రమాలు చేయాలని కోరుతున్నా. పాఠశాలలు, సేంద్రియ సాగు, గోవుల సంతతి పెంచేలా చూడాలి. 50వేల మందికి ఉపాధి కల్పిస్తున్న గ్రీన్ కో కంపెనీకి ధన్యవాదాలు' అని పవన్ కల్యాణ్ తెలిపారు.

# ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల వేడి

**న్యూఢిల్లీ, జనవరి11:** దేశరాజధానికి అసెంబ్లీగా ఉన్న ఢిల్లీ ఎన్నికలపై పట్టుకోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. ఇప్పటి వరకు రెండు ఎన్నికల్లో వరుస విజయాలు సాధించిన ఆప్ మరోమారు గెలుపు ద్వారా హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ఢిల్లీ లిక్కర్ స్కామ్ సహా అనేకమంది నేతలు అవినీతి కేసుల్లో ఇరుక్కుని జైలుకు వెళ్లడంతో ఆప్ ప్రతిష్ట కొంత మసకబారింది. మరోవైపు ఆప్‌కు చెందిన పలువురు నేతలు పార్టీని వీడారు. ఈ క్రమంలో ఆప్‌కు గతంలో ఉన్న ఛరిష్మా కనబడడం లేదు. అందువల్ల బిజెపి ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఫిబ్రవరిలో జరిగే ఈ ఎన్నికల్లో గెలుపు ఎవరిదన్నది ఆసక్తిగా మారింది. ఇప్పుడు ఎక్కడ చూసినా ప్రధానంగా ఢిల్లీ ఎన్నికలపైనే చర్చ నడుస్తోంది.. ఎందుకంటే దేశానికి రాజధానిగా ఉన్న ఢిల్లీలో ఏ పార్టీలో అధికారంలోకి వస్తుందోనని అంచనాలు వేసుకుంటున్నారు. అయితే ఢిల్లీలో ఎవరు గెలుస్తారో అటుంచితో అసలు ఢిల్లీ ఎన్నికలు ఎప్పుడు మొదలయ్యాయి.. మొదటిసారిగా ఎవరు అధికారంలోకి వస్తారు అనే విషయాలపై ఒక్కసారి వెనుక్కు వెళదాం.. ఢిల్లీ లెజిస్లేటివ్ అసెంబ్లీ మొదటిసారిగా మార్చి 7 1952న పార్ట్ సీ కింద ఏర్పాటైంది. దీనిని హోంమంత్రి కట్జూ ప్రారంభించారు. అసెంబ్లీలో అప్పుడు 48 మంది సభ్యులు ఉన్నారు. ఢిల్లీ ప్రధాన కమిషనర్‌కు సలహాదారు పాత్రలో మంత్రుల మండలి ఉంది. అయినప్పటికీ చట్టాలు చేసే అధికారాలు కూడా దీనికి ఉన్నాయి. మొదటి మంత్రి మండలికి చౌదరి బ్రహ్మప్రకాష్ నాయకత్వం వహించారు. ఆయన ఢిల్లీకి మొదటి ముఖ్యమంత్రి కూడా. అయితే 1953 రాష్ట్రాల పునర్వవస్థీకరణ కమిషన్, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం 1956 ద్వారా రాజ్యాంగ సవరణకు దారితీసింది. ఇది నవంబర్ 1 1956 నుంచి అమలులోకి వచ్చింది. దీని అర్థం ఢిల్లీ ఇకపై పార్ట్ సీ రాష్ట్రం కాకుండా యూనియన్‌గా మార్చబడింది. భారత రాష్ట్రపతి ప్రత్యక్ష పరిపాలనలో పాలించబడింది. దీంతో అప్పటి వరకు ఉన్న శాసన సభ, మంత్రి మండలి కూడా ఒక్కసారిగా రద్దయ్యాయి. తదనంతరం ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ చట్టం 1957 అమల్లోకి వచ్చింది. అలాగే 1966లో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్ 56 మంది ఎన్నికై, ఐదుగురు నామినేట్ చేయబడిన సభ్యులతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌ను అధిపతిగా నియమించారు. అయితే కౌన్సిలుకు శాసన అధికారాలు మాత్రం లేకుండాపోయాయి. ఇలా 1990 వరకు కొనసాగుతూ వచ్చింది. మళ్లీ 1993 సంవత్సరంలో ఢిల్లీ 70 శాసన సభా శాసన సభ ఏర్పాటైంది. అయితే 1993 నుంచి 2008 జరిగిన నాలుగుసార్ల ఎన్నికల్లో ప్రజలు ఏకపక్ష తీర్పునిచ్చారు. ఒకసారి బీజేపీకి ఇస్తే, మిగిలిన మూడుసార్లు కాంగ్రెస్సుకు ఇచ్చారు. మొట్టమొదటిసారిగా 2013లో జరిగిన ఎన్నికల్లో హంగు వచ్చింది. ఇందులో బీజేకీ 32 సీట్లు వచ్చి అతిపెద్ద పార్టీగా అవతరించింది. అప్పటికి పార్టీ స్థాపించి ఒక ఏడాది మాత్రమే అయిన ఆమ్‌ఆద్మీ పార్టీ ఎన్నికల్లో పోటీ చేసి 28 స్థానాలను కైవశం చేసుకుంది. కేవలం 8 సీట్లకే పరిమితమైన కాంగ్రెస్ ఆప్ పార్టీకి మద్దతు ఇవ్వటంతో ఆప్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే అవినీతి నిరోధక ఎజెండాపై అదికారాన్ని జేజిక్కించుకున్న ఆప్ పార్టీ అవినీతిని దర్యాప్తు చేయటానికి స్వతంత్ర సంస్థను రూపొందించటానికి జన్‌లోక్‌పాల్ బిల్లును ఆమోదించటానికి ముందుకొచ్చింది. కానీ దాని పదవీకాలం రెండు నెలలలోపే ఉండటంతో ఆప్ జాతీయ కన్వీనర్, మొదటిసారి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లోక్‌పాల్ బిల్లును ఆమోదించడంలో విఫలమయ్యారు. దీంతో ఆయన రాజీనామా చేయడంతో మళ్లీ రాష్ట్రపతి పాలనలోకి వెళ్లింది. అయితే 2015 ఢిల్లీ ఎన్నికల్లో ఏకపక్ష ఫలితాలు వచ్చాయి. ఆప్ పార్టీ అఖండ విజయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. అసెంబ్లీలో సీట్లలో 67 సీట్లు మరియు అత్యదికంగా 54.34 ఓట్ల శాతం సాధించింది. బీజేపీ మూడు స్థానాలు రాగా కాంగ్రెస్ ఖాతా తెరవకుండాపోయింది. అధికారంలోకి వచ్చిన ఆప్‌పార్టీ మహిళలకు ఉచిత నీరు, విద్యుత్, ప్రజా రవాణా సహా అనేక సంక్షేమ పథకాలు అమలుతో ఆప్ పార్టీ 2020 మరోసారి భారీ మెజార్టీ విజయం సాధించింది. అయితే 2025 కంటే కొంచెం తక్కువగా 62 సీట్లు మాత్రమే వచ్చి 53.57 శాతం ఓట్ల శాతానికి సాధించింది. బీజేపీకి 8 స్థానాలు రాగా ఓట్లు శాతం 38.51 శాతానికి పెంచుకుంది. కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో కూడా ఖాతా తెరవకుండాపోయింది.

# తిరుపతి తొక్కిసలాట బాధితులకు పరిహారం

**తిరుపతి,జనవరి 11 (ఆంధ్రపత్రిక):** తిరుపతి తొక్కిసలాట ఘటనలో బాధితులకు పరిహారం పంపిణీ కోసం తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు.. బోర్డు సభ్యులతో రెండు బృందాలను నియమించారు. మృతుల కుటుంబాలు, గాయపడిన వారికి ఆదివారం నుంచి ఈ బృందాలు పరిహారం చెక్కులు అందజేయనున్నాయి. విశాఖ, నర్సీపట్నం వెళ్లే బృందంలో బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, జంగా కృష్ణమూర్తి, పనబాక లక్ష్మి, జానకీదేవి, మహేందర్‌రెడ్డి, ఎం.ఎస్ రాజు, భానుప్రకాశ్‌రెడ్డి ఉన్నారు. తమిళనాడు, కేరళ వెళ్లే బృందంలో శ్రీరామమూర్తి, కృష్ణమూర్తి వైద్యనాథన్, నరేష్ కుమార్, శాంతారాం, సుచిత్ర ఎల్ల ఉన్నారు. మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు చొప్పున, కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం ఇవ్వనున్నారు. మృతుల కుటుంబాల్లో పిల్లలకు విద్య అందించేందుకు వివరాలు సేకరించనున్నారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరికి రూ.5 లక్షలు చొప్పున, గాయపడిన 31 మందికి రూ.2లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నారు.

# మరింత పడిపోయిన రూపాయి విలువ

కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రధాని మోదీ సమాధానం చెప్పాలన్నారు. శుక్రవారం రూపాయి విలువ ఒక్కసారిగా 16 పైసలు క్షీణించి చరిత్రలోనే తొలిసారిగా 86.04కి చేరుకున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా ప్రియాంక గాంధీ విమర్శలు గుప్పించారు. 'చరిత్రలోనే తొలిసారిగా రూపాయి మారకం విలువ కనిష్ఠ స్థాయికి చేరుకుంది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో డాలరుతో రూపాయి మారకం విలువ 58-59 గా ఉండేది. అప్పట్లో నరేంద్ర మోదీ రూపాయి విలువను ప్రభుత్వ ప్రతిష్ఠతో ముడిపెట్టేవారు. డబ్బు విలువ ఏ దేశంలోనూ ఇంతగా పడిపోదని, అంతా తనకే తెలుసని చెప్పేవారు. మరి ఇప్పుడేమైంది. ఆయనే ప్రధానిగా ఉన్నారు. పతనంలో రూపాయి రికార్డులు సృష్టిస్తోంది. రోజు రోజుకూ దాని విలువ పడిపోతోంది. అందువల్ల దేశ ప్రజలకు ఆయన సమాధానం చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ అంటే ఐడియాలజి

(మొదటిపేజీ తరువాయి)

క్యాంపెయిన్ చేస్తున్నామన్నారు. బీజేపీ మత పిచ్చి పార్టీ, కుల పిచ్చి పార్టీ అని, మతం పేరుతో, కులం పేరుతో ఎన్నో రాజకీయాలు చేస్తుందన్నారు. మణిపూర్, గోద్రా దీనికి నిదర్శనం అన్నారు. బీజేపీ దేశ సంపదను అదానీకి దోచి పెట్టింది, ప్రభుత్వ వ్యవస్థలను అదానీకి కట్టబెడుతున్నారు, స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు, ఇవన్నీ చాలదు అన్నట్లు మన దేశాన్ని కాషాయ మయం చేయాలని చూస్తున్నారన్నారు.

# రాష్ట్రంలో రానున్న గ్రీన్ ఎనర్జీ విప్లవం

(మొదటిపేజీ తరువాయి)

ఎగుమతులు పెరిగి మనకు లాభం వస్తుందని చెప్పారు. అల్యూమినియం, ఉక్కు ఉత్పత్తికి హైడ్రోజన్ వాడితే వేడి బాగా తగ్గుతుందని తెలిపారు. ఎన్టీపీసీలో బొగ్గు మండించటం ద్వారా వచ్చే కార్బన్ డైయాక్సైడ్‌ని పూడిమడక తెచ్చి హైడ్రోజన్ ఉత్పత్తికి వాడితే కాలుష్యం తగ్గుతుందన్నారు. గ్రీన్ కో కంపెనీ కాకినాడలో నాగార్జున ఫెర్టిలైజర్స్‌ను టెకోవర్ చేసి గ్రీన్ అమోనియా తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేస్తారని చెప్పారు. ఈ ఎ÷-లాంట్ మీద రూ.25వేలకోట్ల పెట్టుబడులు పెడుతున్నారన్నారు. కాకినాడ పోర్టు ద్వారా ఎగుమతులు జరుగుతాయని చెప్పారు. రిలయన్స్ కంపెనీ బయో కంప్రెస్డ్ గ్యాస్ తయారీకి 500కేంద్రాలు పెడుతోందని వివరించారు. ఒక్కో కేంద్రం రూ.130కోట్ల పెట్టుబడి పెడుతున్నారని చెప్పారు. బయోగ్యాస్‌కు ఉపయోగపడే గడ్డి ద్వారా ఇది తయారవుతుందని తెలిపారు. ఈ గడ్డి పెంచటానికి ఎకరాకు రూ.30వేల కౌలు రైతులకు రిలయన్స్ చెల్లిస్తుందన్నారు. ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుందని చెప్పారు. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ను కుప్పంకి తెచ్చిందన్నారు. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుందని అన్నారు. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'ఈ కేంద్రాల వల్ల ఉద్యోగాలు వచ్చి, గ్యాస్ ఉత్పత్తిలో వచ్చే వ్యర్థాలు భూసారం పెంచేందుకు ఎరువు గానూ ఉపయోగపడుతుంది. బెంగుళూరుకు చెందిన ఓ సంస్థ స్వాపింగ్ బ్యాటరీలు మోడల్‌ని కుప్పంకి తెచ్చింది. కుప్పంలో సూర్యఘర్ అమల్లో ఉన్న ఇళ్లకు స్వాపింగ్ బ్యాటరీలు ఛార్జింగ్ చేసుకునేందుకు ఇంటి యజమానికి డబ్బులు చెల్లిస్తుంది. ఇది కుప్పం సూర్యఘర్ ఇంటి వాసులకు అదనపు ఆదాయం కానుంది. సౌర విద్యుత్ ఉత్పత్తిపై కొత్త ఆలోచనలు చేస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం సౌర ఫలకాల ఏర్పాటు ఉచితంగా పెడుతున్నాం. మిగిలిన వారికి కూడా సౌర ఫలకాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వ రాయితీ పోను మిగిలిన ఫలకాలను రాష్ట్ర ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చే వరకూ కొంత మొత్తం విద్యుత్ వెనక్కి తీసుకుంటాం. ప్రభుత్వ పెట్టుబడి తిరిగి వచ్చాక యూనిట్ మొత్తం ఇంటి యజమానికి అప్పగిస్తాం. కుప్పంలో కొంతమందికి మానసిక ఎదుగుదల సమస్యలు, వినికిడి, మాటలు రాని సమస్యలు ఉన్నాయి. పిల్లల్లో సృజనాత్మకత పెంచటానికి యాప్‌ల సాయంతో శిక్షణ ఇస్తున్నారు. ఇది సత్ఫలితాలు ఇస్తున్నందున రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తెస్తాం' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# తెరుకోని ఉత్తరాది రాష్ట్రాలు

220కి పైగా విమానాల రాకపోకలకు ఆలస్యం

కొనసాగుతున్న పొగమంచు తీవ్రత..

రోడ్డు, రైలు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం



**న్యూఢిల్లీ, జనవరి 11:** ఉత్తరాది రాష్ట్రాలపై పొగమంచు తీవ్రత కొనసాగుతోంది. ఢిల్లీ సహా సమీప రాష్ట్రాలను దట్టమైన పొగమంచు కమ్మేసింది. మంచు దుప్పటి కారణంగా దృశ్యమానత జీరోకు పడిపోయింది. దీంతో రోడ్డు, రైలు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. శనివారం ఉదయం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ రన్‌వేపై విజిబిలిటీ జీరోగా నమోదైంది. దీంతో ఢిల్లీకి రాకపోకలు సాగించే దాదాపు 220కిపైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీలో ఇవాళ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీతోపాటు నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్, గురుగ్రామ్‌లోనూ వర్షాలు కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణ కేంద్రం అంచనా వేసింది. మరోవైపు ఉత్తరప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోనూ దట్టమైన పొగమంచు కమ్మేసింది. దీంతో వారణాసి, లక్నో, ఆగ్రా, పాట్నా, బరేలీ విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోకు పడిపోయింది. ఈ కారణంగా ఆయా విమానాశ్రయాల్లో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. అదేవిధంగా కోల్‌కతాలోని శుభాష్ చంద్రబోష్ అంతర్జాతీయ విమానాశ్రయంలో దాదాపు 19 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

# అయోధ్య రామ మందిరానికి వార్షికోత్సవం

(మొదటిపేజీ తరువాయి)

చేసి ఏడాది కావొస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు గ్రీటింగ్స్ తెలిపారు. ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేస్తూ.. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతకు గొప్ప వారసత్వంగా ఈ ఆలయం నిలుస్తుందని ఆయన అన్నారు. ఎన్నో శతాబ్దాల త్యాగాలు, పోరాటాల ద్వారా ఆలయాన్ని నిర్మించినట్లు చెప్పారు. నూతన భారత్‌ను నిర్మించే అంశంలో ఈ దివ్య, భవ్య అయోధ్య రామాలయం దేశ ప్రజలకు ప్రేరణగా నిలుస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు.

# పండుగ వేళ.. వరుణుడి భయం

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. ఆవర్తనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తర కోస్తాలో మరో రెండ్రోజులు పొడి వాతావరణం ఉండనుందని తెలిపింది, ఉపరితల ప్రభావం మరికొన్ని రోజులు కొనసాగితే, ఏపీలో చాలా చోట్ల మరో మూడు, నాలుగు రోజులు తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని పలు ప్రాంతాల్లోనూ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడతాయని స్పష్టం చేసింది. వైఎస్సార్, చిత్తూరు, తిరుప, నెల్లూరు, ప్రకాశం, అన్నమయ్య తదితర జిల్లాల్లో సైతం వర్షాలు కురవచ్చని వెల్లడించింది. తెలంగాణలో మాత్రం పొడి వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో రాబోయే 5 రోజుల్లో ఉదయం పొగమంచు కురిసే అవకాశం ఉందని, రాబోయే 3 రోజుల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంగా ఉంటాయని పేర్కొంది.

# స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న

(మొదటిపేజీ తరువాయి)

జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం అధికారికంగా నిర్వ హించనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు ట్విటర్ వేదికగా వెల్లడించారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగు బాటునే ప్రథమ స్వాతంత్ర్య యుద్ధం అంటారని, కానీ అంతకుముందే 1846లో తెలుగునాట ఉయ్యాలవాడ నరసింహా రెడ్డితో కలిసి బ్రిటిష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరే కంగా వడ్డే ఓబన్న తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం వీరోచితంగా పోరాడారని సీఎం పేర్కొన్నారు. ఆనాటి రేనాటి వీరుడు వడ్డే ఓబన్న చరిత్రను నేటి తరాల కు తెలియజేయాలనే ఉద్దేశంతో ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయించామని ఆయన తెలిపారు. వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి మంత్రి లోకేష్ నివాళి అర్పించారు. వడ్డే ఓబన్నకు ఆదర్శంగా మెరుగైన సమాజం నిర్మాణం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కేరళలో దారుణం

**తిరువనంతపురం, జనవరి 11:** కేరళ రాష్ట్రంలో దారుణం జరిగింది. మైనర్ అయిన ఓ క్రీడాకారిణిపై ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 60 మంది లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. గడిచిన ఐదేళ్లల్లో తనపై 60 మందికి పైగా లైంగిక వేధింపులకు పాల్పడ్డారని 18 ఏళ్ల ఆ క్రీడాకారిణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను మైనర్‌గా ఉన్నప్పుడే ఇదంతా జరిగిందని తన ఫిర్యాదులో పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆరుగురిని అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు సంబంధించి మహిళ సమాఖ్య నిర్వహించిన కౌన్సిలింగ్ సెషన్‌లో క్రీడాకారిణి తనకు జరిగిన దారుణాల గురించి వివరించింది. 13 ఏళ్ల ప్రాయంలోనే తనపై అత్యాచారం జరిగిందని యువతి తన ఫిర్యాదులో పేర్కొంది. తన పొరుగింట్లో ఉన్న ఓ వ్యక్తి తనను కొండల ప్రాంతానికి తీసుకెళ్లి ముగ్గురు స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపింది. ఆ తర్వాత కోచ్‌లు, క్లాస్?మేట్స్, అథ్లెట్స్ ఎక్కువగా లైంగికంగా వేధించారని వెల్లడించింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా పోలీసులు 62 మందిని అనుమానితులుగా గుర్తించారు. వారిలో 40 మందిపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేశారు. వారిలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం బాధితురాలిని కౌన్సిలింగ్‌కు పంపించినట్లు పథనంథిట్ట ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు కోసం ఒక ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు.

# మానవసంబంధాల పునరుద్ధరణకు పండగలే శరణ్యం

**అమరావతి, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** తెలుగు ప్రజలందరికీ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరిలో సంక్రాంతి కొత్త వెలుగులు, ఆనందం నింపాలని ఆకాంక్షించారు. పండగ సమయంలో ఊరెళ్లి అందరితో సంతోషంగా గడపాలని.. అందుకే తాను ప్రతి సంక్రాంతికి ఊరికి వెళ్తున్నట్లు చంద్రబాబు వెల్లడించారు. 'పండగ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఊరు వెళ్లి నలుగురితో కలవటం అలవాటు చేసుకోవాలి. అందుకే నేను ప్రతి సంక్రాంతికి మా ఊరికి వెళ్తాను. ఊరు వెళ్లే సంప్రదాయానికి భువనేశ్వరే కారణం. పాతికేళ్ల క్రితం ఆమె పట్టుబట్టి మొదలుపెట్టిన ఈ సంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటిస్తున్నాం. మానవ సంబంధాలు తగ్గిపోతున్న ఈ రోజుల్లో ఒకచోట అంతా కలవటం, మాట్లాడుకోవడం ఎంతో అవసరం. మనం ఆనందంగా పండగ చేసుకునేటప్పుడు ఊరిలో పేదవారు కూడా ఆనందంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉంది. వారికి చేయూతనిచ్చి నిలబెట్టాల్సిన బాధ్యత మిగిలినవారిపై ఉంది. ఈ విధానం ప్రోత్సహించడానికే పీ4 కాన్సెప్ట్ పేపర్‌ను ఆదివారం విడుదల చేస్తున్నాం. దీనిపై అన్ని స్థాయిల్లో చర్చ జరిగాక అమల్లోకి తెస్తాం' అని చంద్రబాబు తెలిపారు.సమాజంలో పై స్థాయిలో ఉన్నవారు దీనిని పాటిస్తే, మిగిలిన వారికి అది ప్రేరణగా ఉంటుందని అన్నారు. తాను మా ఊరు వెళ్లే సంప్రదాయానికి తన భార్య భువనేశ్వరినే కారణమని గుర్తుచేశారు. పీ4 విధానం బాగా చేసిన వారికి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో అవార్డులు ఇచ్చి ప్రోత్సహిస్తామని తెలిపారు. ఎప్పుడూ లేని విధంగా ఈసారి సంక్రాంతి రద్దీ ఎక్కువగా ఉందని అన్నారు. సొంతూళ్లకు వెళ్లేందుకు ప్రజలు పెద్దఎత్తున తరలివస్తున్నారని చెప్పారు.

# పోలవరం ప్రాజెక్టును సందర్శించిన పార్లమెంట్ కమిటీ

**విజయవాడ, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** పోలవరం ప్రాజెక్టను రాజీవ్ ప్రతాప్ రూఢ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యుల బృందం శనివారం సందర్శించింది. వారితో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మాట్లాడుతూ ఈ నెలలో డయాఫ్రమ్ వాల్ కాంక్రీట్ పనులు మొదలుపెడతామని.. 2027 సెప్టెంబర్ కల్లా ప్రాజెక్టను పూర్తి చేస్తామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్ గురించి మాట్లాడే అర్హత వైసీపీకి లేదని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పోలవరంను 20 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్‌ను నిర్మిస్తే దాన్ని వైసీపీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. 2017లో పోలవరం నిర్వాసితులకు చంద్రబాబు రూ.800 కోట్ల పరిహారాన్ని అందించారని.. ఇప్పుడు మరో రూ.800 కోట్లకు పైగా నిధులను అందించారని చెప్పారు. రాజీవ్ ప్రతాప్ రూఢీ నేతృత్వంలోని 30 మంది పార్లమెంటరీ కమిటీ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలికారు. గత టీడీపీ ప్రభుత్వంలో 72 శాతం ప్రాజెక్ట్ పనులు పూర్తి చేశాం, గత వైసీపీ పాలనలో నిర్వాసితులకు ఒక్క రూపాయు పరిహారం అందలేదు, నిర్వాసితుల కాలనీల నిర్మాణం జరగలేదు.. బిల్లుల చెల్లింపులు జరగలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు.

# కనౌజ్‌లో ఘోర ప్రమాదం

**లక్నో, జనవరి 11 :** ఉత్తరప్రదేశ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో నిర్మాణంలో ఉన్న భవనం పైకప్పు ప్రమాదవశాత్తూ కూలిపోయింది. దీంతో పలువురు కార్మికులు శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారమందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద కనీసం 20 మంది చిక్కుకుని ఉండొచ్చని ప్రాథమిక సమాచారం. ఇప్పటివరకు ఆరుగురిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద వారిని వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కన్నౌజ్ రైల్వే స్టేషన్‌లో ఆధునికీకరణ పనుల్లో భాగంగా పలు నిర్మాణాలు చేపట్టారు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం రెండో అంతస్తులో ఉన్న పైకప్పు ఒక్కసారిగా కూలిపోయింది. భారీ శబ్దం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ఘటనపై యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్షతగాత్రులకు తక్షణమే మెరుగైన వైద్య సాయం అందించాలని సూచించారు.

# సంక్రాంతి ప్రయాణికులకు విమానాల షాక్

**భారీగా ధరలు పెంచేసిన విమానయాన సంస్థలు**



**విశాఖపట్నం, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** సంక్రాంతి పండగకు ప్రజలంతా పెద్ద ఎత్తున సొంతూళ్లకు వెళుతుండటంతో బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. మూడు, నాలుగు నెలల క్రితమే రైళ్లకు రిజర్వేషన్ చేసినా వెయిటింగ్ లిస్టులు చాంతాడంత ఉన్నాయి. ప్రత్యేక బస్సులు, రైళ్లు వేసినా నిమిషాల వ్యవధిలోనే నిండిపోతున్నాయి. ఈ క్రమంలోనే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను వెతుక్కుంటున్నారు. దీంతో విమాన టికెట్లకు భారీగా డిమాండ్ పెరిగింది. హైదరాబాద్, బెంగళూరు నుంచి విశాఖ వచ్చే వారికి విమానటికెట్ ధరలు షాక్ కొట్టిస్తున్నాయి. శని, ఆదివారాల్లో హైదరాబాద్ నుంచి కనీస ఛార్జీ రూ.17,500కి పైమాటే. బెంగళూరు నుంచి విశాఖ రావాలంటే కనీసం రూ.12 వేలు పెట్టాల్సిందే. సాధారణ రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు నుంచి కనీస ధర రూ.3,400 నుంచి రూ.4 వేలు ఉండగా.. ప్రస్తుతం మూడు నాలుగు రెట్లు పెరిగిపోయింది. అయినప్పటికీ, సొంతూళ్లకు వెళ్లాలనే ప్రయాసతో వేలకు వేలు పెట్టుకొని ప్రయాణాలు సాగిస్తున్నారు.

# ‘వైద్యుల సేవలు’ అభినందనీయం..!

కడప జనవరి 11(ఆంధ్రప్రత్రిక): కరోనా కష్టకాలంలోనే కాక అత్యవసర సమయాలలో రాత్రి పగలకు అనే తేడా లేకుండా వైద్యులు చేసే సేవలు,అభినందనీయమని తెలుగు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు “ఉప్పు శ్రీకాంత్ రాయల్” తెలిపారు.నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో సంక్రాంతి సంబరాల సందర్భంగా ప్రముఖ వైద్యులకు దుశ్శాలవాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా “ఉప్పు శ్రీకాంత్ రాయల్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను రక్షించిన ఘనత వైద్యులకే చెందుతుందని ఆయన తెలిపారు.జర్నలిస్టులకు ప్రమాద సంఘటనలు జరుగుతే ప్రభుత్వం నుండి వచ్చే ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు యూనియన్ తరపున పోరాడి జర్నలిస్టులకు అందించేందుకు ముందుంటామని తెలిపారు.జిల్లా కో కన్వీనర్ పి.కృష్ణమూర్తి మాట్లాడుతూ అత్యవసర సమయాలలో ప్రజల ఆరోగ్యానికి వెన్నుదన్నుగా నిలబడి సేవలందించే ఘనత వైద్యులకే దక్కుతుందన్నారు. జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ “బండారు కిషోర్ కుమార్” మాట్లాడుతూ వైద్యులను నారాయణో హరి అంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజలకి సకాలంలో వైద్య సేవలను అందించి ప్రజలను ప్రాణాలను కాపాడడంలో దేవుని స్థానం పొందారని తెలిపారు.అనంతరం వైయస్సార్ ప్రెస్ క్లబ్ లక్ష్మనాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు జర్నలిస్ట్ చేస్తున్న సేవలు హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి మరిన్ని సేవలు చేయాలని

**తెలుగు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు “ఉప్పు శ్రీకాంత్ రాయల్”, జిల్లా కో కన్వీనర్ పి.కృష్ణమూర్తి**

**ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ “బండారు కిషోర్ కుమార్”, కో కన్వీనర్ “బి రామచంద్ర”**

**గౌరవ సలహాదారుడు “కేత బోయిన సుధీర్ కుమార్”**



కోరారు.అలాగే కో కన్వీనర్ బి.రామచంద్ర, ప్రింట్ మీడియా సీనియర్ జర్నలిస్టు చంద్ర ఓబులయ్యలు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం ఆరోగ్యమే ప్రధానమని తెలుగు జర్నలిస్టు ఫోరం లక్ష్మని ఆయన తెలిపారు. జర్నలిస్టులో కులమత బేధాలు లేకుండా ఆరోగ్యాలను సైతం లెక్కచేయకుండా పనిచేసే పరిస్థితి ఉంటుందని జర్నలిస్టు తమ ఆరోగ్యం కూడా దృష్టి కేంద్రి కేంద్రీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు జర్నలిస్టులు ఎవరైనా అనారోగ్య సమస్యలతో ఉంటే తమ యూనియన్ దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా వైద్యులతో సంప్రదించి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామన్నారు తమ వంతు కృషి చేస్తామని వాళ్ళు తెలిపారు. జర్నలిస్టు వృత్తి అంటేనే ఒత్తిడితో కూడుకున్నది జర్నలిస్టులు ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా సమాజానికి ఎన్నో విశిష్టమైన సేవలను అందిస్తున్నామని దృష్టి పెట్టి జర్నలిస్టులు జిల్లా అర్చక సమాఖ్య అధ్యక్షుడు విజయ్ బట్టర్ మాట్లాడుతూ వైద్య రంగంలో విశిష్ట సేవలు అందించిన వైద్యులను గుర్తించి సమాజంలో నాలుగో స్తంభమైన జర్నలిస్టు యూనియన్ దుశ్శాలవాలతో వైద్యులను ఘనంగా సత్కరించడం మంచి శుభ పరిణామమని ఆయన తెలిపారు. ప్రముఖ వైద్యులు మాట్లాడుతూ రాజంపట్ల తెలుగు ఫెడరేషన్ జర్నలిస్టులు ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు జర్నలిస్టుల పట్ల కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మావతి వోల్టేజ్ హోమ్ నిర్వాహకులు రాంబాబు ప్రముఖ వైద్యులు,ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# వేలాది మంది కన్నీటి నడుమ అభిషేక్ రెడ్డి అంత్యక్రియలు పూర్తి





పులివెందుల జనవరి 11 (ఆంధ్ర పత్రిక) : పులివెందుల. హైదరాబాదులోని ఏఐజి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన వైయస్ఆర్సీపీ యువనేత డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహాన్ని శనివారం ఉదయం నుంచి ప్రజల సందర్శనార్థం పులివెందులలోని ఆయన స్వగృహంలో ఉంచారు. అభిషేక్ రెడ్డి మరణ వార్త విన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతీ రెడ్డి తో కలిసి హుటాహుటిన బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో పులివెందులకు చేరుకున్నారు. పులివెందుల కు చేరుకున్న ఆయన సమీప బంధువైన వైయస్ ఆనంద రెడ్డి ఇంటికి చేరుకొని గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆనంద రెడ్డి భార్య సుశీలమ్మ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి త లుసుకున్నారు. అనంతరం ఆయన నేరుగా వైయస్ అభిషేక్ రెడ్డి నివాసానికి చేరుకొని ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. వేలాదిమంది వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల తో కలిసి అభిషేక్ రెడ్డి ఇంటి వద్ద నుండి పట్టణంలోని వైయస్ సమాధుల తోట వరకు జరిగిన అంతిమయాత్రలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అంత్యక్రియలు పూర్తి అయినంతవరకు అక్కడే ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి అక్కడ నుండి నేరుగా ప్రత్యేక హెలికాప్టర్ లో బెంగళూరుకి బయలుదేరి వెళ్లారు. మృధుస్వభావి, నిగర్వి అయినటువంటి వైయస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహాన్ని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, పులివెందుల టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి, మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామి రెడ్డి, కమలాపురం మాజీ ఎమ్మెల్యే పుత్తా నరసింహారెడ్డి, జమ్మలమడుగు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మున్సిపల్ వైయస్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు.

**చిన్నతనంలోనే అభిషేక్ రెడ్డి మృతి చెందడం బాధాకరం**
**టీడీపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి**

అభిషేక్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించిన అనంతరం బీటెక్ రవి మీడియాతో మాట్లాడుతూ అభిషేక్ రెడ్డి మృతి చాలా బాధాకరం వైయస్ ప్రకాష్ రెడ్డి కుమారుడు వైయస్ పాల్ రెడ్డి 35 సంవత్సరాల వయసు లోపల అర్ధాంతరంగా చనిపోవడం జరిగిందని అన్నారు. పాల్ రెడ్డి చనిపోవడంతో ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిందని, నా రాజకీయ ఎదుగుదలకు పాల్ రెడ్డి ఎంతో సహకరించారని ఆయన అన్నారు. మా కుటుంబానికి వైయస్ ప్రకాష్ రెడ్డి కుటుంబానికి చాలా మంచి సంబంధాలు ఉన్నాయని చిన్న వయసులోనే అభిషేక్ రెడ్డి మృతిచెందనం చాలా బాధాకరమని వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ఆయన అన్నారు.

## గోకులంషెడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మురళీమోహన్



బంగారుపాళ్యం జనవరి 11(ఆంధ్రపత్రిక) : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని రాగిమానుపెంట,గ్రామపంచాయతీలో శనివారం ప్రభుత్వ రాయితీతో నిర్మించుకున్న గోకులం షెడ్డులను ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ ప్రారంభించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.అలాగే వాడి రైతులు ప్రభుత్వం రాయితీతో అందించే గ్రాస్ మరియు ఇతర పథకాలను సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారులు,వివిధ శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు ఎన్.పీ.జయప్రకాష్ నాయుడు,రాగిమానుపెంట మాజీ ఎంపీటీసీ ఎం.సుబ్రహ్మణ్యం నాయుడు, బాలకృష్ణ నాయుడు,రామ్మూర్తి నాయుడు,నాగరాజు,టిడిపినాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బద్వేలు మున్సిపాలిటీ వైసీపీ అధ్యక్షుడిగా గుర్రంపాటి సుందరరామిరెడ్డి



బద్వేలు జనవరి 11 (ఆంధ్ర పత్రిక) :(ఆంధ్రపత్రిక): బద్వేలు మున్సిపాలిటీ వైసిపి పార్టీ అధ్యక్షుడిగా మూడవసారి గుర్రంపాటి సుందరరామిరెడ్డి ని నియమించామని.జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గుర్రంపాటి సుందరరామిరెడ్డి మాట్లాడుతూ నాకు వైసిపి పార్టీ బద్వేలు

మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షునిగా మూడవసారి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డికి కడప ఎంపీ అవినాష్ రెడ్డికి జిల్లా పార్టీ అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డికి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి కి ఎమ్మెల్యే డాక్టర్ సుధా కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ కోసం కష్టపడి పని చేస్తానని నాకు ఈ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 898989

# గ్రామీణ క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యం

❖ భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు ❖ భారత ప్రభుత్వం ఎన్ వై కే భారత యువజన క్రీడా మంత్రిత్వ శాఖ






రామకుప్పం ఆంధ్ర పత్రిక జనవరి 11: రామకుప్పం మండలం గురుకుల పాఠశాల నందు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలములోని పలు క్రీడాకారులు పాల్గొన్నారు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తూ గ్రామీణ క్రీడాకారులను జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో దేశ స్థాయిలో ఉత్తీర్ణులు చేయడానికి కేంద్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది ఈ ఎన్ వై కె కార్యక్రమాన్ని తీసుకొచ్చిన భారత ప్రభుత్వానికి శ్రీ నరేంద్ర మోడీ కి రామకుప్పం మండలంలోని క్రీడాకారులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు బిజెపి రాష్ట్ర బీజేవైఎం కార్యదర్శి శివా రాయల్ చిత్తూరు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి వి రాజసింహ చిత్తూరు జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మండల జనసేన అధ్యక్షులు హరి మండల బిజెపి ఎస్టీ మోర్చా అధ్యక్షులు రఘునాథ్ ఉపాధ్యక్షులు గజేంద్ర రెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి అప్పు స్వామి మండల కోశాధికారి ఆనంద్ విలేఖరి నాగరాజు కార్యక్రమ అధ్యక్షులు ఏకాంత కుప్పం లయన్స్ క్లబ్ అధ్యక్షులు మహేష్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలి : ఎస్ఐ స్వర్ణ తేజ



పలమనేరు జనవరి 11 (ఆంధ్ర పత్రిక): రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని పల మనేరు ఎస్సై స్వర్ణతేజ సూచించారు. వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నార న్నారు. వారి కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ ధరించాలని సూచించారు.మైనర్లు వాహనాలు నడిపి పట్టుబడినప్పుడు సంబంధించిన తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలు పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని తెలిపారు. మద్యం మత్తులో డ్రైవింగ్,రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యొద్దనిజాగ్రత్తగా డ్రైవ్ చేయాలని మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని తెలిపారు.ముఖ్యంగా గంజాయి, డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు. మండలంలో గంజాయి రవాణా,గంజాయితాగేవారి పేరు తమకు చెప్పినట్లయితే మత్తు పదార్థాలపై సమాచారం అందిస్తే వారి పేరు గోప్యంగా ఉంచుతామని కావున మాకు సమాచారం అందించాలన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకోవాలాన్నారు.

## చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులుగా ముజామిల్



పలమనేరు జనవరి 11 (ఆంధ్ర పత్రిక): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కమిటీలో శనివారం చిత్తూరు జిల్లా పలమనేరు మున్సిపాలిటీకి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ముజామిల్ అలియాస (ముజ్జు)ను నియమించడం జరిగింది.ఈ పదవి అందించినందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి, మాజీ మంత్రి, రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి,చిత్తూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, పలమనేరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ఎన్. వెంకటే గౌడకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన ముజ్జు విలేకరులతో మాట్లాడుతూ.... వైయస్సార్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి ఏదో ఒక రోజు మంచిగుర్తింపు తప్పకుండా వస్తుందని తెలిపారు.తాను పార్టీ కోసం తాను సాయశక్తుల కష్టపడతానని ఈ సందర్భంగా తెలిపారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఎంపి మిథున్ రెడ్డిల మండల పర్యటన



చౌడేపల్లి, జనవరి 11 (ఆంధ్ర పత్రిక): మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథన్ రెడ్డి,శనివారం చౌడేపల్లి మండలంలో పర్యటించారు.మండలంలోని 29ఏ చింత మాకులపల్లి, పంచాయతీ బయపల్లి లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ జగజీవన్ రెడ్డి ని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుదిపట్ల వైసిపి సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వారి కుటుంబ సభ్యులను ఆయనను మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిధున్రెడ్డిలో పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు,మండల ఉపాధ్యక్షులు నరసింహ యాదవ్,సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ,ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కళ్యాణ్ భరత్,బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ,చిత్తూరు,రాజంపేట, వైసీపీ యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ మిద్ధింటి కిషోర్, నాగభూషణ్ రెడ్డి,సర్పంచులు హైమావతి, ఓబుల్ రెడ్డి,లక్ష్మీదేవి,బాబు,ఓబులేసు,సంషీర్ భాష,ఉపసర్పంచ్ అల్తాఫ్, పద్మనాభ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈశ్వర్ కళ్యాణ్ అభయ ట్రస్టు ఆధ్వర్యంలో రోడ్డు పక్క ముళ్ల పొదలు తొలగింపు



బంగారుపాళ్యం, జనవరి 11 (ఆంధ్రపత్రిక) : చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని బొమ్మయిపల్లి పంచాయతీ ప్రజలు విన్నపం మేరకు వజ్రాలపురం బోయకొండ గంగమ్మ గుడి నుండి బొమ్మాయిపల్లి గ్రామం వరకు సంక్రాంతి పండుగ సందర్భంగా బెంగుళూరు నుండి భక్తులు కాణిపాకం, తిరుమల, కాళహస్తికి అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన, వాహనాలలో అధిక సంఖ్యలో భక్తులు ఈ మార్గం గుండా ప్రతి రోజు పోవుట వలన ఈ తారురోడ్డు మార్గంలో ఎక్కువ ముళ్ల పొదలు ఉండడంతో శనివారం ఈశ్వర్ కళ్యాణ్ అభయ ట్రస్టు ఆధ్వర్యంలో ముళ్ల పొదలను బెంగళూరు కు చెందిన ఈశ్వర్ నాయుడు,నలగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై కళ్యాణ్ ఆధ్వర్యంలో ఉచితంగా అదునాతన యంత్రాలతో ముళ్ల పొదలను తొలగించారు.

## అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



రామకుప్పం ఆంధ్ర పత్రిక జనవరి 11: రామకుప్పం మండల పరిధిలోని బంధార్లపల్లి పంచాయతీ కి చెందిన నేర్నీల్లి గ్రామంలో ఉండు అంగన్వాడి కేంద్రంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు పిల్లలు వారి తల్లిదండ్రులతో కలిసి అంగన్వాడి కార్యకర్తలు భోగి మంటలు వేసి పొంగల్ పొంగించి గోమాతకు పూజలు చేసి రంగులతో ముగ్గులు అంగన్వాడి ప్రాంగణంలో వేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ పిల్లల తల్లితండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శిగా ఆర్.ఎన్.జ్యోతినాథ్



బంగారుపాళ్యం, చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారు పాల్యం మండలానికి చెందిన ఆర్.ఎన్.జ్యోతినాథ్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం చిత్తూరు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా శనివారం నియమితుల య్యారు. ఈ మేరకు తిరుపతిలో జరిగిన కార్యక్ర మంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతినాథ్ మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి మరియు అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటుపడతానని తెలిపారు.ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు,మహిళా అధ్యక్షురాలు నూకానమ్మ, చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల కోఆర్డినేటర్ పిబి లక్ష్మీ ప్రసన్నకుమార్,తిరుపతి జిల్లా అధ్యక్షుడు అమరనాథ్,చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట కృష్ణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి మరియు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై అవగాహన స్టిక్కర్లు అతికింపు

**విశాఖపట్నం ,జనవరి 11 (ఆంధ్రపత్రిక):** మహా విశాఖ నగర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ దిశగా జీవీఎంసీ 2025 జనవరి 1 వ తేదీ నుండి మహా విశాఖ నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి , అమలు చేస్తూ అవగాహన కొరకై ప్రజలకు,ఉత్పత్తి, సరఫరా, వ్యాపార, వినియోగదారులకు ఇప్పటికే అవగాహన కల్పించడమైనదని, ఆ దిశగా "సే నో టు ప్లాస్టిక్ "%రు=% కోడ్ ద్వారా సమాచారం కలిగిన 27 వేల స్టిక్కర్లను వ్యాపార, వాణిజ్య సముదాయాల వద్ద ప్రజా ప్రతినిధులు, ఎస్ హెచ్ జి మహిళా సంఘాలు ,వ్యాపారులు, 578 సచివాలయాల వార్డు కార్యదర్శులు,జీవీఎంసీ సిబ్బంది సుమారు 30 వేల మంది ఒక రోజులోనే స్టిక్కర్లను అతికించే కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి సంపత్ కుమార్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, "సే నో టు ప్లాస్టిక్"స్టిక్కర్లను అతికించే కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ సిబ్బందికి జూమ్ యాప్ ద్వారా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా ఉపయోగించుకునే ప్రత్యామ్నాయ వస్తువులు, నియమ నిబంధనలు,వాటి వివరాలను స్టిక్కర్ల క్యూఆర్ కోడ్ లో పొందుపరచడమైనదని ప్రతి వ్యాపార సంస్థకు ప్రత్యేకించి తెలియపరచాలని ఆదేశిస్తూ అవగాహన కల్పించామన్నారు.

ముఖ్యంగా "సే నో టు ప్లాస్టిక్" స్టికర్లలో %రు=% కోడ్ నందు అవగాహన కొరకు ముఖ్యమైన సమాచారాన్ని పొందుపరచడమైనదన్నారు. అందులో ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ నియమాలు 2024, "సే నో టు ప్లాస్టిక్" హ్యాండ్‌బుక్ (తెలుగు వెర్షన్), సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా వినియోగించుకునే ప్రత్యామ్నాయ వస్తువులు సమాచారం.

సీపీసీబీ (కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి) ఆమోదిత బయోడిగ్రేడబుల్ ఉత్పత్తుల తయారీదారుల జాబితా సమాచారం.పౌరులు వ్యాపారులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల నిషేధంపై తమ అభిప్రాయాలను పంచుకునేందుకుగానూ ఫీడ్‌బ్యాక్ ఫారం పొందుపరచడం వంటి వివరాలను అందుబాటులో ఉంచడం ద్వారా ప్రజలందరూ సులభంగా సమాచారం తెలుసుకునే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమం ఒక్క రోజులో నిర్వహించడం ద్వారా నగరంలో ప్రజలకు, వ్యాపార వాణిజ్య సంస్థలకు అవగాహన కల్పించిన నిమిత్తమై సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై ప్రభావవంతమైన, చైతన్యపూర్వకంగా సామూహిక అవగాహన కార్యక్రమం ప్రజా ప్రతినిధుల సహకారంతో ప్లాస్టిక్ రహిత విశాఖ నగర అభివృద్ధికై బలమైన సంకల్పాన్ని ప్రతిఫలింపజేస్తూ జీవీఎంసీ నిర్వహించడమైనదన్నారు.

సే నోటు ప్లాస్టిక్ స్టిక్కర్లలో క్యూఆర్ కోడ్ ద్వారా పొందుపరిచిన సమాచారాన్ని నగర ప్రజలందరూ తెలుసుకునేందుకు జీవీఎంసీ వెబ్సైట్ నందు కూడా పొందుపరుస్తున్నామన్నారు.కాబట్టి , విశాఖ నగరంలో అన్ని రకాల ప్లాస్టిక్ వస్తువులను జీవీఎంసీ నిషేధించిందని భావించకుండా, ప్లాస్టిక్ వస్తువులు రీసైకిల్ చేయడం ద్వారా తిరిగి ఉపయోగించుకునేటటువంటి ప్లాస్టిక్ వస్తువులను వినియోగిస్తూ, ప్రభుత్వ నిబంధనల ప్రకారము ప్రస్తుతం కేవలం ఒక్కసారికి మాత్రమే వినియోగించగల 120 మైక్రాన్ల లోపు గల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను మాత్రమే నిషేధించడమైనదని గ్రహించాలని , ఆ దిశగా విశాఖ నగర ప్రజలు , వ్యాపార ,వినియోగ ,కొనుగోలుదారులందరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు బదులుగా నగరంలో విరివిగా లభిస్తున్న ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని నగర ప్రజలందరకు కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# డైట్‌లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు వేడుకలు



**అనకాపల్లి జనవరి 11 ఆంధ్రపత్రిక)** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ %డ% టెక్నాలజీ నందు సంక్రాంతి సంబరాలు ఘనముగా జరిగినవి .ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ రకాల మన సాంప్రదాయములు ప్రతిబింబించేలా వివిధ రకములైన పోటీలను నిర్వహించారు. ఇందులో ముఖ్యముగా 1.పిండి వంటలు తయారుచేయడము 2.గాలి పటం 3. ముగ్గులు వేయడం 4. పాట్ పెయింటింగ్ 5. స్లో సైక్లింగ్ 6. సాక్రేస్ 7. భోగి మంటలు 8. గొబ్బిల్లు వంటి వివిధ పోటీలను నిర్వ్యహించడం జరిగినది ముందుగా విద్యార్థులు తయారుచేసిన గ్రామీణ ప్రాంతములో గల ఇళ్ళు ఉట్టి పడేలా నమూనాలను తయారు చేసి అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ బోగి మంటలను వెలిగించి ప్రారంభించినారు .ఈయన మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలు విలువలు పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందని అదే విధంగా విద్యార్థులలో ఉన్న నైపుణ్యత ను వెలికితీసే విధంగా విద్యార్థులకు శిక్షణ కళాశాల అధ్యాపకులు ఇస్తారని తెలిపారు. కళాశాల సిబ్బందికి నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా భోగి,సంక్రాంతి,కనుమ,ముక్కనుమ శుభాకాంక్షలు తెలిపారు.అంతే కాకుండా ఈ పండుగ సందర్భంగా విద్యార్థులు మన తెలుగింటి సంప్రదాయ దుస్తుల తో నృత్యములను ప్రదర్శించారు . . కళాశాల ప్రాంగణం లో హరిదాసు సంకీర్తనలు, డుడూ బసవన్న విన్యాసాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి.పై పోటీలలో విజేతలకు బహుమతులను ప్రదానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కళాశాల గవర్నింగ్ బాడీ మెంబెర్స్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్. ఆర్.వైకుంఠ రావు, వైస్ ప్రిన్సిపాల్,డాక్టర్. జె.గణేష్ ప్రసాద్ రెడ్డి, వివిధ విభాగాదిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, ఈవెంట్ కో ఆర్డినేటర్ షెక్. షబీనా, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ముక్కోటి ఏకాదశి ఊరేగింపు



**రావికమతం జనవరి 11 (ఆంధ్రపత్రిక):**ముక్కోటి ఏకాదశి పర్వ దినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వద్ద శుక్రవారం రాత్రి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు రాచకొండ ఆంజనేయమూర్తి బ్రదర్స్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజ, అభిషేక కార్యక్రమాలుతో పాటు అదే రోజు రాత్రి శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం కూడా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రాచకొండ ఆంజనేయ మూర్తి బ్రదర్స్ మాట్లాడుతూ శుక్రవారం తెల్లవారుజాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు ముక్కోటి ఏకాదశి ఉత్తర ద్వారా దర్శనం భాగ్యం కొరకు వేలాదిమంది భక్తులు తరలి రావడం జరిగిందన్నారు .ప్రత్యేక పూజ కార్యక్రమాలు ,అభిషేకాలు నిర్వహించామన్నారు

. అదే రోజు రాత్రికి మందు గుండు సామాగ్రితో, భాజా బంత్రీలతో ఆలయం వద్ద శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని భక్తులందరి సమక్షంలో మండల కేంద్రానికి చెందిన వాలిమరక ముత్యాలు ,రమణమ్మ దంపతులు చే అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది .ఈ కళ్యాణ మహోత్సవానికి పూర్తి ఆర్థిక సహాయ సహకారాలు అన్ని వాలిమరక ముత్యాలు దంపతులు అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వాలిమరక ముత్యాలు దంపతులు మాట్లాడుతూ శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం జరిపించుకునే అవకాశం మాకు కల్పించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ముక్కా జోగేశ్వరరావు దంపతులు, కొనగల్ల కాశీ విశ్వనాథం దంపతులు, యాదగిరి ధర్మరాజు ఈశ్వరమ్మ దంపతులు, బంగారు స్వామి దంపతులు,పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు .ఇదిలా ఉండగా శనివారం ఉదయం శ్రీదేవి భూదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను రావికమతం గ్రామ పురవీధులలో శారీ, చీరలతో ఊరేగింపు జరిపారు.ఈ కార్యక్రమంలో మేలుకొలుపు భక్తులు,మహిళలు పలువురు పాల్గొన్నారు.

# కోడి పందాలు,జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

## పండగకు ఊరు వెళితే సమాచారం ఇవ్వండి.

## కొత్తకోట సీఐ కోటేశ్వరరావు



**రావికమతం జనవరి 11 (ఆంధ్రపత్రిక):** సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామాల్లో కోడి పందాలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తకోట సీఐ కోటేశ్వరరావు హెచ్చరించారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగను అందరూ సంతోషంగా నిర్వహించుకో వాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేసిన ఆకతాయిలపైకేసులునమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో ఎవరైనా ఊరు వెళ్తే సమీప పోలీస్ స్టేషన్లో సమాచారం ఇస్తే అటువంటి ఇల్లు పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు. సంక్రాంతి సందర్భంగా తీసుకోవాల్సిన విధి విధానాలు పై సర్కిల్ పరిధిలో కొత్తకోట, రావికమతం, రోలుగుంట, బుచ్చెయ్యపేట పోలీస్ స్టేషన్ల ఎస్సై లకు ఆదేశాలు జారీ చేసేమన్నారు

.గ్రామాలలో కోడిపందాలు పేకాటలు అస్లీల నృత్యాలు నిర్వహిస్తే ఆడిన వారితో పాటు నిర్వాహకులు పై కేసులు నమోదు చేస్తామని ఇప్పటికే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గస్తీ ముమ్మరం చేసేమన్నారు. దీనిలో భాగంగా కొత్తకోట పోలీసులకు అందిన సమాచారం మేరకు కోడి పందాలుపై దాడులు నిర్వహించామన్నారు.

# విశాఖలో గోల్ఫ్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ సహకారం

## భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, జనవరి 11 (ఆంధ్రపత్రిక):**విశాఖలో గోల్ఫ్ క్లబ్ కార్యకలాపాలు విస్తృతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ లో జాతీయ స్థాయి సన్ ఇంటర్నేషనల్, వైజాగ్ విస్టా లేడీస్ గోల్ఫ్ కప్ - 2025 పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ విస్తరణకు అవసరమైన భూమిని 2014-19లో తాను మంత్రిగా ఉన్నప్పుడు కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఆ ప్రతిపాదనకు వెంటనే ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. అంతర్జాతీయ గోల్ఫ్ క్లబ్ ఉంటేనే విశాఖకు వస్తామని బహుళ జాతి సంస్థల ఉన్నతోద్యోగులు అనేకమంది స్పష్టంగా చెప్పేవారని, ప్రపంచ వ్యాప్తంగా గోల్ఫ్ కు అంతటి ప్రాధాన్యముందని చెప్పారు. గమ్య నగరి విశాఖను ఆర్థిక రాజధానిగా, టూరిజం హబ్ గా అభివృద్ధి చెయ్యడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా ప్రణాళికలు రూపొందిస్తుందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఈ పోటీల్లో పాల్గొంటున్న మహిళల సంఖ్య భవిష్యత్ లో మరింత పెరగాలని ఆకాంక్షించారు. సన్ ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ సీఎండీ జాస్తి శ్రీకాంత్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి మహిళ గోల్ఫ్ పోటీలను ప్రోత్సహించడానికి అయిదేళ్ల పాటు ఈ పోటీల స్పాన్సర్ షిప్ కు ముందుకు



వచ్చామని తెలిపారు. ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ గౌరవ కార్యదర్శి ఎం.ఎస్.ఎన్. రాజు, మహిళ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ హేమ యడవల్లి తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన జీవీఎంసీ మేయర్, కమిషనర్



**విశాఖపట్నం, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** విశాఖ నగర ప్రజలకు నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలను శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారురివురు మాట్లాడుతూ, తెలుగువారు ఎంతో సంప్రదాయంగా జరుపుకునే పండుగలలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలని, ఈ పర్వదినాలలో నగర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆనందంగా ఈ పండుగలను జరుపుకోవాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

# ఆఖరి మజిలీలో తీరని కష్టాలు.

## స్మశాన వాటికకు వెళ్లేందుకు దారేది. అంత్యక్రియలు జరపాలంటే ఎస్సీ కులస్తులు నరకం చూడాల్సిందే.

**వేపాడ,జనవరి,11(ఆంధ్రపత్రిక):**-మనిషి జీవిత కాలంలో బ్రతికి ఉన్నప్పుడు చాలా కష్టాలు అనుభవిస్తాడు అది సాధారణం,కానీ ఆ మనిషి చనిపోయిన తర్వాత ఆఖరి మజిలీలో కూడా తీరని కష్టాలు పడడం ఎంత దౌర్భాగ్యం.ఆ గ్రామంలో ఎస్సీ కులస్తులు అంత్యక్రియలు జరపాలంటే ముప్పు తిప్పలు పడాల్సిందే.పొలాల్లో పంటలు వేస్తే గట్లపై,లేదంటే పొలాల్లో నుంచి మృతదేహాన్ని మోసుకుంటూ వెళ్లాల్సిన దుస్థితి.వివరాల్లోకి వెళితే వేపాడ మండలంలోని అరిగిపాలెం గ్రామంలో ఎస్సీలు శనివారం పడుతున్న ఈ దారుణ దుస్థితి కనిపించింది.గ్రామంలో ఎస్సీ కులస్తుల స్మశాన వాటికను కొంతమంది ఆక్రమణదారులు ఆక్రమించినప్పటికీ మిగతా స్థలంలోనే అంత్యక్రియలు జరుపుకుంటుండగా స్మశాన వాటికకు వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేక నానా అవస్థలు పడవలసి వస్తుంది.స్వాతంత్ర్య భారతదేశంలో ఇంకా నీరు,తిండి,గుడ్డకే కాదు మనిషి చస్తే పాతి పెట్టడానికి కూడా అవస్థలు పడక తప్పట్లేదు.స్మశాన వాటిక ఉన్నప్పటికీ అక్కడికి వెళ్లేందుకు దారి లేక నానా ఇబ్బందులు పడవలసిన పరిస్థితి నెలకొంది.మనిషి బతికినంతకాలం ఎక్కడో చోట ఏదోలా



బతికేయవచ్చు.అదే మనిషి చనిపోతే అంతిమ సంస్కారాలకు జానెడు స్థలం,ఆ స్థలానికి వెళ్లేందుకు దారి తప్పనిసరి,అరిగిపాలెం గ్రామంలోని ఎస్సీ కులస్తులు స్మశాన వాటికకు వెళ్లేందుకు దారిలేని దుస్థితి నెలకోవడం చాలా బాధాకరంగా ఉంది.ఎన్నికల సమయంలో ఓట్లు వేయడానికే ఎస్సీ కులస్తులు పనికొస్తారా? ఎన్నికల తర్వాత ఎస్సీల సమస్యలు నాయకులకు పట్టవా అని వారు ప్రశ్నిస్తున్నారు.

గ్రామంలోని ఎస్సీ కులానికి చెందిన గాలి అచ్చన్న అనే వ్యక్తి శుక్రవారం మరణించడంతో శనివారం స్మశానం వాటికకు తీసుకువెళ్లేందుకు రహదారి సౌకర్యం లేక పంట పొలాల్లో గట్లపై,పడుతూ,లేస్తూ,నానా అవస్థలు పడుతు మృతదేహాన్ని మోసుకు వెళ్తున్న దృశ్యం కనిపించింది.ఏళ్లు గడుస్తున్నా,పాలకులు మారుతున్నా,తమ తలరాతలు మారలేదంటూ అరిగి పాలెం గ్రామ ఎస్సీ కులస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ అధికారులకు, స్థానిక పాలకులకు,స్మశాన వాటిక ఆక్రమణ మరియు రహదారి సౌకర్యం కొరకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా దున్నపోతు పై వర్షం కురిసిన చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనాస్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ అధికారులు,గ్రామంలోని నాయకులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని,ఎస్సీ కాలనీ వాసులు వేడుకుంటున్నారు.లేనియెడల ప్రభుత్వానికి తమ కష్టాలను (సీఎం,డిప్యూటీ సీఎం ల )గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

# గౌరీ పరమేశ్వరి మహోత్సవం కరపత్రిక విడుదల



అనకాపల్లి **జనవరి 11 (ఆంధ్రపత్రిక)** ఆంధ్రప్రదేశ్ ప్రఖ్యాతిగాంచిన అనకాపల్లి. పట్టణంలో 171 సంవత్సరాల చరిత్ర కలిగిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం ఈనెల 18 తేదీ శనివారం పండగ పురస్కరించుకొని. . శనివారం రింగ్ రోడ్డు జనసేన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు బీమరశెట్టి రాంకీశ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం కరపత్రాన్ని, ఆవిష్కరించారు. .వేల్పుల వీధి మహిళలందరూ ఇంటి వద్ద తయారుచేసిన వివిధ రకాల పిండి వంటలను తయారుచేసి అమ్మవారి కి సమర్పించి సారి ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, కోశాధికారి వేల్పులగణేష్, ఉత్సవకమిటీ సభ్యులు వేల్పుల వీధి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు

# కలియుగ దైవానికి అపచారం

## ఎన్నుకున్న ప్రజలకు అగాథం నేటి కూటమి ప్రభుత్వం లో తప్పులు

**అనకాపల్లి జనవరి 11 ఆంధ్ర పత్రిక** ఎంతో పవిత్రంగా భావించే వైకుంఠ ఏకాదశి నాడు దర్శనం కోసం కోట్లమంది ప్రజలు అర్ధ రాత్రుల నుండే ఎంత కష్టమైన ఓర్చుకొని స్వామి వారి దర్శనం కోసం సుదూర ప్రాంతాలనుండి వచ్చే భక్తులకు కనీస భద్రత ఏర్పాటు చేయడం లో విఫలమైందని వైయస్సార్ పార్టీ సిపి జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు శనివారం స్థాని విలేకరులతో మాట్లాడుతూ

రోజుకు లక్షల లో ప్రజలు దర్శనానికి వస్తారని తెలిసికూడా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయకుండా ఏడుగురు ప్రాణాలను కోల్పోయే పరిస్థితి వచ్చిందని అన్నారు.

ఒక ముంబాయి నటికి ప్రభుత్వం బారి భద్రతను ఇచ్చీ మరి దర్శనం చేయించారు, అటువంటిది పేద ప్రజలు లక్షల లో వస్తారని తెలిసినా ప్రజలకు భద్రత నివ్వడంలొ తీవ్ర వైఫల్యం చెంకాని దుయ్యపట్టారు.భద్రత కోసం వందల కోట్ల రూపాయల ను ఖర్చు చేసినట్లు చూపించి పాలకమండలి ఆ డబ్బులను ఎక్కడ ఖర్చుచేసారో అర్దం కాని పరిస్థితి.ఎంత దౌర్భాగ్యమంటే జరిగిన సంఘటనకు బాధ్యత వహించకుండా ఒకరిపై ఒకరు తప్పును నెట్టుకొనే పరిస్థితి కి తిరుమల ని తెచ్చారని.కలియుగ దైవాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడం తప్పా స్వామి వారి పై భయం గాని భక్తి గాని లేదని, ఉంటే



ఎంతో పవిత్రంగా భావించే ప్రసాదం పైనా కూడా దుష్ప్రచారం చేసి తిరుపతి కే చెడ్డపేరు తెచ్చారని విమర్శించారు.ఏదో జరిగిందని సరైన రుజువులు లేకపోయినా ప్రాయశ్చిత్త దీక్షలు చేసినవారు, ఇంత దారుణం జరిగితే ఏ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తారా అని భక్తులు ఎదురు చూస్తున్నారని. బాధ్యత గల పాలకమండలి పదవిలో ఉండి కూడా చేసిన తప్పుకు క్షమాపణ అడగడానికి నిరాకరించాడమే కాకుండా,హేళన గా నేను క్షమించమని అడిగితే చనిపోయిన వారు తిరిగి వస్తారా అని అహంకారం మాట్లాడటం చాలా సిగ్గు చేటని దుయ్యపట్టారు.గత ప్రభుత్వం లో అఘమ శాస్త్రం ప్రకారం ప్రతీ భక్తునికి దైవ దర్శనం కల్పించాలనే ఉద్దేశంతో జగన్మోహన్ రెడ్డి గారు వేద పండితులతో పాలకమండలి సభ్యకతో చర్చలు జరిపి పది రోజులు కట్టుదిట్టమైన భద్రత తో వైకుంఠం దర్శనం ఏర్పాటు చేస్తే ,ఎప్పుడూ కూడా ఇటువంటిది జరగలేదని, కాని ఈ ప్రభుత్వం వచ్చిన మొదటి రోజే ఇలా జరగడం వీరికి భక్తులపై గాని దేవుని పై గాని భక్తి లేదని అర్థమవుతుందని అన్నారు.రాష్ట్ర పాలనే ఒక సమన్వయ లోపంతో నడుస్తుంది అనుకున్నాం గాని, తిరుపతి లో కూడా ఆలయ ఉద్యోగులకు, పాలకవర్గానికి సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తుందని, ఏకంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందే గొడవ పడటం చూస్తుంటే, ప్రజల ప్రాణాలకంటే వీల్ల ఇగోనే ముఖ్యంగా చూస్తున్నారని అర్థమవుతుందని అన్నారు.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కరెంటు ఫోల్ కి ఉన్న ఇనుప యాంగిలర్ ని సిలువ గా చిత్రీకరించడం, దీపపు కుందులను కూడా సిలువగా చూపించి ప్రతి చిన్న దాన్నీ కూడా రాజకీయం చేసే ఇద్దరు నాయుల్లు ఇప్పుడు సమాదానం ఏమి చెబుతారని అన్నారు.ప్రసాదం లో జంతు కొవ్వు అని నిందలు వేసినప్పుడే జగన్మోహన్ రెడ్డి అన్నారు, మీ నీచ రాజకీయం కోసం ఆ దేవాది దేవున్ని అప్రదిష్ట పాలు చేస్తున్నారు, ఆయన ఊరుకోడు తప్పక మీరు మూల్యం చెల్లించుకోవాల్సి రోజు వస్తుందని అన్నారు, కాని మీ పాపాల వలన మిమ్మల్ని గెలిపించిన ప్రజలు శిక్ష అన-ుభవిస్తున్నారని విమర్శించారు.ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబానికి కోటి రూపాయలు, క్షతగాత్రులకు యాభై లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని వైఎస్ఆర్ సీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్ డిమాండ్ చేశారు.

# పల్లెల్లో ప్రారంభమైన సంక్రాంతి పండగ సందడి



**మొగల్తూరు జనవరి 11 (ఆంధ్రపత్రిక)** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో సంక్రాంతి పండుగ వేడుకలు సందడి శనివారం నుండి ఆరంభమైంది. మండలంలో గల గ్రామాలలో పల్లెలను ప్రతి ఇంట భోగి పండుగ వేడుక సందడి తో కుటుంబ సభ్యులు సంతోషంగా ఉండడం ప్రారంభమైంది. భోగి సంక్రాంతి పండగలకు గ్రామాలలో హరిదాసు సంకీర్తనలు, గంగిరెద్దులు, ప్రతి ఇంట భోగి పిడకలతో గొబ్బెమ్మలు ఏర్పాటు చేసుకోవడం, హడావుడి పండుగ భక్తులను విశేషంగా ఆకట్టుకుంటూ ఉంటాయి. మొగల్తూరు మండలంలో భోగి సంక్రాంతి మొక్కను మా పండుగల వేడుకలు అత్యంత వైభవముగా నిర్వహించుకునేందుకు ప్రతి ఇంట ప్రతి నోటా ఎంతో సంతోషంగా భోగి వేడుకల చర్చ ప్రారంభమైంది. గ్రామాలలో పండుగకు నిర్వహించే అమ్మవారి జాతర్లు తిలకించుకునేందుకు మరియు అమ్మవారి జాతర్లలో కుటుంబ సభ్యులు సమేతంగా మొక్కుబడులు తీర్చుకునేందుకు తహతలాడుతున్నారు.

# జబర్దస్త్ ఆర్టిస్ట్ అప్పారావు తో ముచ్చటించిన మురళీకృష్ణ సతీష్

**మొగల్తూరు జనవరి 11 (ఆంధ్ర పత్రిక)** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పసలదీవి గ్రామం ఆదివారం మార్కెట్ సెంటర్లో మొగల్తూరు జల సంఘం డైరెక్టర్ కొట్టు సత్య మురళీకృష్ణ, నరసాపురం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మేకల సతీష్ తో జబర్దస్త్ టీవీ ఆర్టిస్టు అప్పారావు కొంతసేపు ముచ్చటించారు.



# ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలపై స్పందించిన సర్పంచ్ తట్టా తంటి నాయుడు

అనకాపల్లి జనవరి 11 ఆంధ్ర పత్రిక మేజర్ గ్రామపంచాయతీ తుమ్మపాలలో సంతబయలు వెంకుపాలెము రోడ్లో లో నివసిస్తున్న కుటుంబాలను మహిళలు గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు పారిశుధ్యము పెన్షన్లు కాలువలు . స్థానిక సమస్యలపై. అడిగి తెలుసుకున్నారు మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా ఫోన్ ద్వారా తెలియపరచాలని మహిళలు కోరారు వెంటనే వీధిలోకి వెళ్లి అక్క ఉన్న చెల్లెమ్మలతో మాట్లాడి వారికి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది వాళ్లకు ఇంటింటి కొళాయిలు లేవని ప్రతి ఇంటికి కుళాయిలు వేయించమని సర్పంచ్ తెలియజేశారు ఆ ప్రాంతం అంత ఉన్న వీధుల్లో ఇంటింటికి తిరిగి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ప్రతి ఇంటికి కూడా త్రాగునీటి కొళాయి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది సంక్రాంతి పండుగ తర్వాత ప్రతి ఇంటికి కుళాయిలు వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది మహిళలు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు అయితే ఆ ఏరియాలో ఒక కమ్మలపాక గుడిసెలో షేక్ హుస్సేన్ బీబీ ఈమె వయసు సుమారుగా 90 సంవత్సరాలు వయసుగల ఈమె గ్రామ సర్పంచ్ తో ముచ్చటిస్తూ బాబు ఇంటింటి కులాలు వేయించి త్రాగటకి నీరు ఇవ్వండి బాబు అని అడగడం జరిగింది ఆమె యోగక్షేమాలను సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు ఈ సమస్యను అధికారులు దృష్టి తీసుకెళ్లి సంక్రాంతి అనంతరం ఇంటి ఇంటికి కొళాయిలు వేయించి త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, 17వ వార్డు మెంబరు తర సత్య రావు, గొంతెన గంగాజలము, ఎర్రం శెట్టి నాగరాజు మహిళలందరూ కూడా భారీ ఎత్తున పాల్గొనడం జరిగింది



# కూటమి ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.

## మినీ గోకులం షెడ్డు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి.



**వేపాడ,జనవరి,11(ఆంధ్రపత్రిక):**-రైతులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అలాగే రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మినీ గోకులాల మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అన్నారు.మండలంలోని సోంపురంలో గ్రామానికి చెందిన రైతు ఆకుల జగ్గయ్య నిర్మించుకున్న మినీ గోకులం షెడ్డును ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోళ్ళ మాట్లాడుతూ మండలంలో మొత్తం 121గోకులాలు మంజూరు చేయడం జరిగిందని వాటిలో 18గోకులాల నిర్మాణం పూర్తి కాగా 46ప్రగతిలో ఉన్నాయన్నారు. పశువులకు గాలి వెలుతురు అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వీటిని రూపొందించడం జరిగిందన్నారు.రైతులు ఈ అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని శరవేగంగా నిర్మించుకోవాలని సూచించారు.అలాగే ఉపాధి హామీ ఏపీఓ ఆదిలక్ష్మితో మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తి చేసుకున్న గోకులాలకు వెంటనే బిల్లులు అప్లోడ్ చేసి రైతులకు సహకరించాలని ఎమ్మెల్యే కోళ్ళ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సూర్యనారాయణ,జీసీసీ డైరెక్టర్ దాసరి లక్ష్మి, టీడీపీ, జనసేన నాయకులు కొట్యాడ రమణమూర్తి,బుద్ద అప్పల నాయుడు, మళ్ళ వెంకటరమణ,నిరుజోగి అమ్మతల్లి నాయుడు, కోటాన అప్పలనాయుడు, వబ్బిన సత్యనారాయణ,జొన్నపల్లి సత్తిబాబు,గొర్రుపోటు సంజయ్ నాయుడు,ఎల్.కోట మాజీ జెడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు,రైతులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సుడిగాలి పర్యటన, మినీ గోకులం ప్రారంభోత్సవం

**మునగపాక, జనవరి 11, ఆంధ్రపత్రిక:**ఎలమంచిలి నియోజకవర్గం మునగపాక మండలం పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా మునగపాక మండలంలో అన్ని పంచాయతీలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లు గోకులం షెడ్లు కేటాయించటం మరియు నేటికి అన్ని పంచాయతీల్లో కూడా పూర్తి చేయడం జరిగింది. అందులో భాగంగా శనివారం గౌరవ శాసనసభ్యులు శ్రీ సుందర్ విజయకుమార్ మునగపాక మండలం నాగవరం పంచాయతీలో నిర్మించిన సీసీ రోడ్డును లాంఛనంగా ప్రారంభించి అక్కడి నుంచి వయా రాజుపేట, నారాయడపాలెం పంచాయతీ చిన్నోడు పాలెం, టీ.శిరసపల్లి, గవర్ల అనకాపల్లిలో నిర్మించిన 3 కిలో వాట్ సోలార్ యూనిట్ను మరియు సిసి రోడ్లను ప్రారంభించడం జరిగింది. అలాగే ఉమ్మలాడ గ్రామంలో గోకులం షెడ్ కూడా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ శాసన సభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎలమంచిలి నియోజకవర్గంలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పల్లె పండుగలో కేటాయించిన అన్ని అభివృద్ధి పనులు సంక్రాంతికి ముందు పూర్తి చేసుకోవడం చాలా సంతోషకరమని చెబుతూ ఎలమంచిలి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనేది నా ఆకాంక్ష అని తెలియజేశారు. అలాగే భవిష్యత్తులో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పల్లె పండుగ ఒక నాందిగా నిలబడుతుందని చెబుతూ ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచుకోవాల్సిన అవసరం ఉందని దానికి నాయకులు



విభేదాలు పక్కన పెట్టి కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి సహకరించుకోవాలని ప్రతి ఒక్కరిని కోరారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కలి పరశురాం, మండల బిజెపి అధ్యక్షుడు మల్ల కాళేశ్వరరావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కోవెల ఆలయంలో హైకోర్టు జడ్జి సూర్యకు లభించిన ఘన స్వాగతం



**మొగల్తూరు జనవరి 11 (ఆంధ్ర పత్రిక)** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీ ఆదికేశవ ఎంబరు మన్నారు స్వామి వారి ఆలయమును హైకోర్టు జడ్జి శ్రీ నైయనాల జై సూర్య దర్శనం చేసుకున్నారు. ఆలయ చైర్మన్ ఉప్పల వెంకట కృష్ణారావు, పెద్దింటి రామాచార్యులు, పూ-ర్ణకుంభంతో ఆవే మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. హైకోర్టు జడ్జి సూర్యకు ఆలయ మర్యాదలతో స్వామివారి ఆశీర్వచనం అందజేసి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. హైకోర్టు జడ్జి సూర్య వెంట బార్ అసోసియేషన్ ప్రతినిధి కొత్తపల్లి రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# కోత్తోట బాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



మొగల్తూరు జనవరి 11 (ఆంధ్రపత్రిక) పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం కొత్తట గ్రామంలో వేంచేసియున్న బాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు శనివారం ఉదయం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులు సహకారంతో అన్న సందర్భంగా నిర్వహించారు. గ్రామం నలుమూలలల నుండి సుమారుగా 1000 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదమును స్వీకరించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆన్లైన్ నిర్వహణ కమిటీ సభ్యులు తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# సుందరపు సతీష్ చేతుల మీదుగా గోడపత్రిక ఆవిష్కరణ

**మునగపాక, జనవరి 11, ఆంధ్రపత్రిక:** మునగపాక గ్రామంలో సంక్రాంతి సంబరాలు సందర్భంగా గోడపత్రికను ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య రాజకీయ ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ చేతుల మీదుగా శనివారం జనతా గ్యారేజ్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండగను ప్రజలందరూ సంతోషంగా గడపాలని తెలిపారు. మునగపాక గ్రామంలో ప్రతి ఏటా బైపాస్ రోడ్ లో ఎడ్లు మరియు గుర్రపు పందాలు, పోటీలు ప్రతి సంవత్సరం చక్కగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దాడి అప్పలనాయుడు, వేగి కృష్ణ, కాండ్రేగుల పరదేశి రావు, పెంటకోట శ్రీరామ్మూర్తి, ఆడారి గోవిందు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణం తొలగింపు తాహసిల్దార్ బి వెంకటరమణ



రావికమతం జనవరి 11 (ఆంధ్రపత్రిక)మండలంలో గుడివాడ రెవిన్యూ పిల్లవానిపాలెం జీడిపిల్ల ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని అదే గ్రామానికి చెందిన వ్యక్తి స్తంభాలు వేసి ఆక్రమించుకోవడానికి చూస్తుండగా తహసిల్దార్ బి వెంకటరమణ శనివారం చర్యలు చేపట్టమన్నారు.ఈ సందర్భంగా ఆయన అందించిన వివరాల మేరకు పిల్లవానిపాలెం గ్రామానికి చెందిన వ్యక్తి సర్వే నెంబర్ 338-2 లో 15 సెంట్లు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఫెన్సింగ్ వెయ్యాలని నిర్ణయం తీసుకున్నాడన్నారు.రెవెన్యూ ఇన్స్పెక్టర్ సతీష్, పిల్లవాని పాలెం, గర్నికం, దొండపూడి గ్రామ రెవెన్యూ అధికారులు సహకారంతో ఆక్రమణ తొలగించామన్నారు.

# రిలయన్స్ గ్రూప్ అధినేతతో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ భేటీ



**అచ్యుతాపురం, జనవరి 11, ఆంధ్రపత్రిక:** రాంబిల్లి మండలం, సీతంపాలెం గ్రామంలో శనివారం రిలయన్స్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీతో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శనివారం భేటీ అయ్యారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ఆయనకు ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఈ సందర్భంగా అనిల్ అంబానికి విజ్ఞప్తి చేశారు. దీనిపై అంబానీ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కత్తిపూడిలో ఘోర రోడ్డు ప్రమాదం

**శంఖవరం. జనవరి 11( ఆంధ్ర పత్రిక )**మండలములోని కత్తిపూడి జాతీయ రహదారిపై శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

వీరంతా భీమవరం నుంచి అన్నవరం దైవ దర్శనానికి వెళుతుండగా కత్తిపూడి వద్ద అగి ఉన్న లారీ ని డీ కొట్టిన ఎర్టిగా కారు సంఘటనా స్థలములోనే ముగ్గురు మృతి చెందగా, మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. అన్నవరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# పండగ సమీపిస్తోంది... పంట నిరీక్షిస్తోంది



**కె.కోటపాడు,జనవరి11(ఆంధ్రపత్రిక):**రాష్ట్రంలో అతిపెద్ద పండుగగా జరిగే పండగ సంక్రాంతి.ఈ సంక్రాంతిని రాష్ట్రంలో పంటల పండగ (హార్వెస్టింగ్ ఫెస్టివల్)అని కూడా అంటారు. సమృద్ధిగా వరిపంటలు చేతికందాక ఆనందంగా జరగాల్సిన పండగ సంక్రాంతి పండగ. అయితే ఈ సంవత్సరం సంక్రాంతి పండగకు వరిరైతులకు ఆనందం లేదు. పలుతుఫాన్ ల హెచ్చరికల నేపథ్యంలో వ్యయ ప్రయాసలకోర్చి వరిసాగు చేశారు.పంట చేతికందుతున్న వేళ తెగులుతో వరివెన్నులు నేలపాలయ్యాయి. దక్కుతుందనుకున్న కొద్దిపాటి పంటకూడా కల్లాలకూ చేరలేదు.తుఫాన్ వర్షాలవల్ల అన్నదాతలు అనేక అవస్థలుపడి వరిచేలను కోసినచోటనే కుప్పలుగా పెట్టారు. సంక్రాంతి సమీపస్తున్నా ఆ వరిచేలు కుప్పలుమాత్రం ఇంకా పొలంలోనే నిరీక్షిస్తున్నాయి.

# విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు



యానాం **జనవరి 11 (ఆంధ్రపత్రిక)**రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక వి.ఆర్.డెంటల్ కేర్
వైద్యుడు ఎం.దుర్గా ప్రవీణ్ ఆధ్వర్యంలో వైద్యురాలు డాక్టర్ చంద్ర కీర్తి, డాక్టర్ వి.రేష్మ లు విద్యార్థులకు దంతవైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దంతాల ఆరోగ్యం పై వైద్యులు అవగాహన కల్పించారు.
బ్రష్ చేసే విధానం గురించి వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బ్రష్,పేస్ట్, టంగ్ క్లినర్ పాఠశాల తరపున ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కమిడి ప్రభాకర్, చింతా రామచంద్రరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేడీ రోడ్డులో పూర్తిగా చేపట్టని మరమ్మత్తులు.

## ఆర్.అండ్.బి అదికారుల తీరుపై సర్వత్రా విమర్శలు.



వేపాడ,జనవరి,11(ఆంధ్రపత్రిక):-కొత్తవలస- దేవరాపల్లి రోడ్డులో ఏర్పడిన గుంతలు పూడ్చడంలో ఆర్.అండ్.బి అదికారులు పూర్తిగా విఫలమయ్యారని రోడ్డు పొడవునా గల గ్రామాల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు.పూర్వపు విజయన గరం, విశాఖ జిల్లాల సరి హద్దులో ఉన్న ఈ రోడ్డును విస్తరణ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ రోడ్డులో అక్కడక్కడ గోతులు ఏర్పడి ప్రయాణీకులకు కష్టాలు తప్పడం లేదు.దాంతో ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేయడంతో ఆర్.అండ్.బి అదికారులు స్పందించారు.ఈ రోడ్డులో కృష్ణారాయుడుపేట కాలువకు రెండు వైపులా పడిన గుంతలు, కొరువాడ,కుమ్మపల్లి మధ్యలో పడిన గుంతలతో పాటు చిన్న పాటి మరమ్మత్తులు చేపట్టడం జరిగింది.కానీ వియ్యంపేట అంబేద్కర్ గురుకులం బాలికల పాఠశాలకు ఎదురుగా,రాయిపూర్ వెళ్లే రోడ్డు వంతెన వద్ద రోడ్డు బాగా గుంతలు పడినప్పటికీ ఆర్.అండ్.బీ అధికారులు ఎందుచేతనో పట్టించుకోలేదు.అక్కడ అలా, ఇక్కడ ఇలా ఎందుకు చేశారో అర్థం కావడం లేదని ప్రయాణికులు సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్.అండ్.బి అదికారులు స్పందించి మరమ్మత్తులు పనులు పూర్తి చేసి ప్రయాణ సౌకర్యం మెరుగు పరచాలని కోరుతున్నారు.

# నేటి సమాజానికి హిందూసనాతన ధర్మమే మార్గం

**శంఖవరం. జనవరి11(ఆంధ్రపత్రిక)**ప్రతి సంవత్సరం ధనుర్మాసం నెలరోజులు శంఖవరం మండలం,శంఖవరం గ్రామం నందు నగర సంకీర్తన కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం అత్యంత ఘనంగా నిర్వహిస్తుంటారు.అందులో భాగంగా ఈ సంవత్సరం నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నా ప్రతి హిందువుని గుర్తించి ఘనంగా సన్మానం చేయాలని సాయిప్రియ సేవాసమితి, వ్యవస్థాపకాధ్యక్షులు జనసేన నేత జ్యోతుల శ్రీనివాసు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం శనివారం ఉదయం సిబ్బంది వీధి రామాలయం వద్ద నగరసంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న మహిళాభక్తులను, పురుషులను,యవతియువకులకు జ్యోతుల శ్రీనివాసు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్వత సురేష్ సభ అధ్యకత వహించారు.భక్తుల కొరకు ఏర్పాటు చేసిన శాలువలతో సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జ్యోతుల గంగభవానీ శ్రీనివాసు,పర్వత సురేష్ అక్కడకు విచ్చేసిన భక్తులందరికి సన్మానం చేసి జ్యోతుల శ్రీనివాసు ఏర్పాటు చేసిన బహుమతులు మహిళభక్తులకు జ్ఞాపిక లను,యవతియువకులకు హిందూ దైనందిని డైరీలను,పురుషభక్తులకు టర్కిటవళ్ళు మొత్తం 150 మందికి పర్వత సురేష్,జ్యోతుల శ్రీనివాసు అందజేశారు.ఈ సందర్భంగా సన్మానసభ మ-ఖ్యాతిధి జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ నాటి హిందూ సనాతన ధర్మం మార్గంను నేటి యువతియువకులు ఆచరించాలని సన్మార్గాల్లో జీవించాలని,ఏ విధమైన చెడువ్యసనాలకు బానిసలు కారాదని ప్రతి ఒక్కరూ కూడా ఆధ్యాత్మికధర్మంపై విశ్వాసం కలిగి మన చుట్టూ ఉన్న సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో ఉండాలని అన్నారు. ప్రతి యువతి యువకుడు ఉన్నతస్థాయికి ఎదగా లని అదేవిధంగా హిందూ మతాన్ని ఆచరిస్తూ జీవించాలని జ్యోతుల శ్రీనివాసు తెలియ జేశారు. అనంతరం ముఖ్య సభ అధ్యక్షులు పర్వత సురేష్ మాట్లాడుతూ శంఖవరం గ్రామం నందు ప్రతి సంవత్సరం ధనుర్మాసంలో నగరసంకీర్తన కార్యక్రమం చేయడం చాలా గర్వంగా ఉందని ఇదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రతి ఒక్కరు నగరసంకీర్తన కార్యక్రమాన్ని చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నగరసంకీర్తన భజనమండలి సభ్యులకు సన్మాన కార్యక్రమం చేసి,బహుమతులు బహుకరించిన సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల గంగభవాని శ్రీనివాసు దంపతులను శంఖవరం గ్రామం తరపున,నగరసంకీర్తనమండలి తరుపున పర్వత సురేష్,కర్రి అమ్మాజీ,సురకాసుల యశోదా,గ్రామ అధ్యక్షులు జట్లా లక్ష్మణరావు తదితరులు ఘనంగా సన్మానించారు. సకిరెడ్డి పాపారావు, సింగులూరి సత్యనారాయణ, బిరుదల బాబురావు,సకిరెడ్డి నాగు, పెనుపోతుల చక్రరావు, సకిరెడ్డి సుబ్బారావు, మరోతి సూరిబాబు,కుర్రే మాణిక్యం,కోన అర్జునరావు,పిల్లా సత్యనారాయణ,కర్రి సత్యనారాయణ,కర్రినూకరాజు,పేకేటి నారాయణరావు, కోన చిన్నారి, కొన నాగమణి,పాలపర్తి రాములు,పేకేటి వీరమణి,మేకల వీరసూర్యకళ,వెదురుపాక గంగ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరంగపట్నంలో అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు



**కోరుకొండ, జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం శ్రీరంగపట్నం సరస్వతి విద్యానికేతన్ లో కరస్పాండెంట్ పెనకటి శివాజీ ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి సంబరాలు 2024 -25 అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా విద్యార్థిని, విద్యార్థులు ముగ్గులు పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బొమ్మల కొలువులు, భోగిమంటలు, అమ్మాయిలు కోలాటం, కోడిపందాలు, గాలిపటాతో చిన్నారులు, హరిదాసు, తెలుగు రైతు, బుడబుక్కులు చోదమ్మ, పండారి బ్రాహ్మణులు, తెలుగు తల్లి వివిధ రకాల వేషధారణలతో సరస్వతి ప్రాంగణమంతా చిన్నారులతో అలరించడం జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్ఎం జి రాజాకుమారి, లావణ్య, సురేఖ, కిరణ్, రాజు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈసందర్భంగా పెనకటి శివాజీ మాట్లాడుతూ, సరస్వతి విద్యానికేతన్ స్కూల్ యందు ప్రతీ ఏడాది సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సరస్వతి స్కూలు యాజమాన్యాన్ని ప్రోత్సహిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేడుకగా నిత్యమాస కళ్యాణ వార్షికోత్సవం

నంది వాహనం పై ఊరేగిన గోపాలుడు
భారీ అన్నసమారాధన.
. వైభవంగా స్వామి కల్యాణోత్సవం



**అనపర్తి, జనవరి 11, ఆంధ్రపత్రిక** :పొలమూరు లో గల రుక్మిణి సత్యభామ సమేత మదనగోపాలస్వామి ఆలయంలో ప్రతి నెల నిర్వహించే రోహిణి నక్షత్ర నిత్యమాస కళ్యాణ వార్షికోత్సవం శనివారం వేడుకగా జరిగింది. వైఖానస ఆగమ విధానంలో ఆలయ బ్రహ్మ వాడపల్లి వేణుగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు శాంతికర కళ్యాణం నిర్వహించారు. గ్రామానికి చెందిన సత్తి సురేష్ రెడ్డి , కళ్యాణి దంపతులు కార్యక్రమ కర్తలుగా వ్యవహరించారు. ముందుగా విశ్వక్షేణ ఆరాధన, పంచగవ్య ఆరాధన, మూలమూర్తులకు పంచామృత అభిషేకం, కళ్యాణం జరిపించారు. అంతకు ముందుగా నంది వాహనం పై స్వామి ఉత్సవమూర్తులను వేంపుచేసి గ్రామంలో ఊరేగించారు. మేళతాళాలు, బాణాసంచా, కోలాట నృత్యాలు , భక్తులు వెంటరాగా స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా గ్రామ ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి , సత్తి వెంకటరెడ్డి సహకారంతో ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని స్వామిని దర్శించుకుని అన్నప్రసాదం స్వీకరించారు.

## ఉద్యమ స్ఫూర్తిదాత శివ నాగేశ్వరరావు

తపాలా ఉద్యమ నాయకునికి ఉద్యోగుల ఘన నివాళి



**అనపర్తి, జనవరి 11, ఆంధ్రపత్రిక** :విప్లవ గీతాలతో జిడిఎస్ ఉద్యమానికి ఊపిరి పోసిన కామ్రేడ్ డి శివ నాగేశ్వరరావు మృతికి అనపర్తి సబ్ పోస్ట్ ఆఫీస్ ఉద్యోగులు నివాళులు అర్పించారు. ఇటీవల గుండెపోటుతో శివ నాగేశ్వరరావు మరణించడంతో స్థానిక పోస్ట్ ఆఫీస్ ఆవరణలో ఉద్యోగుల సంఘం కోశాధికారి వై కామేశ్వరి ఆధ్వర్యంలో ఉద్యోగులంతా ఆయనకు ఘన నివాళులర్పించారు. డిపార్ట్మెంట్ ఉద్యోగి అయినప్పటికీ జిడిఎస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గ్రామీణ తపాలా ఉద్యోగుల ఉద్యమాలకు అండదండలు అందించారని కామేశ్వరి అన్నారు. ఎముకల కొరికే చలిలో సైతం 15 రోజులపాటు ఢిల్లీలో గ్రామీణ తపాలా ఉద్యోగుల కోసం నిరాహార దీక్ష చేశారని తెలిపారు. ఆయనతో కలిసి పలు నగరాల్లో జరిగిన పోరాటాల్లో పాలుపంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగాసబ్ పోస్ట్ మాస్టర్ కే సుమంత్, డి మల్లేశ్వరి, పి శ్రీనివాస్, టి .తరుణ్, శ్రీ దొరబాబు, శ్రీ సతీష్, కే సుమ, ఎం రామలక్ష్మి, నారాయణ తదితరులు శివ నాగేశ్వరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## శ్రీ రామ మందిరంలో ప్రత్యేక పూజలు



అనపర్తి, జనవరి 11, ఆంధ్రపత్రిక :అనపర్తి పాత ఊరిలో గల సత్తి పోతా రెడ్డి , తేతలి రామిరెడి రామాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్య బాల రాముని ప్రాణప్రతిష్ట మొదటి సంవత్సర వేడుకలు పురస్కరించుకుని నక్షత్రము , తిథి ప్రకారము శనివారం నాటికి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా యావత్ హైందవ సంఘాలు ప్రతి గ్రామంలో రామాలయాల్లో రామచంద్రునికి ప్రత్యేక పూజలు నిర్వహించాలని సంకల్పించిన నేపథ్యంలో అనపర్తి లో కూడా ఘనంగా పూజలు జరిపించారు. అర్చకులు వేదాంతం భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక పూజలు, నామ పారాయణ , సంకీర్తనలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సతీష్, ఆలయ కమిటీ ప్రతినిధులు తేతలి వెంకటరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదలు స్వీకరించారు.

## అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



అనపర్తి, జనవరి 11, ఆంధ్రపత్రిక :స్థానిక లావణ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నారులు తెలుగు సంప్రదాయ సంస్కృతులు ప్రతిబింబించేలా వివిధ వేషాలతో అలరించారు. స్కూల్ యాజమాన్యం శీరం నాగార్జున కుమార్, ప్రిన్సిపల్ శీరం శ్రీలక్ష్మి , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని సంక్రాంతి పండుగ సంబరాలను తిలకించారు. అదేవిధంగా పండుగ సంప్రదాయాలు, విశిష్టత గురించి నాగార్జున తెలియజేశారు. ఫ్యాషన్ షో, గాలిపటాలు ఎగరవేత, పిండివంటల పోటీలు , చిన్నారులకు భోగి పళ్ళు వేడుక ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన బొమ్మలకొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

హరే శ్రీనివాస... హరే హరే

# ఆకట్టుకున్న కోలాట నృత్య ప్రదర్శన

**అనపర్తి, జనవరి 11, ఆంధ్రపత్రిక** :పురందర దాసు కీర్తనలు తో నృత్యాలు చేస్తూ గోపాలుడి సేవలో తరించారు కోలాట సమాజ సభ్యులు. పొలమూరు గ్రామానికి చెందిన శ్రీనివాస కోలాట భజన మండలి సభ్యులు తిరుమల తిరుపతి దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అధ్యాపకులు రామకృష్ణ ఆధ్వర్యంలో కోలాట నృత్యాన్ని అభ్యసించారు.

అనంతరం సమాజ సభ్యులు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో కోలాట నృత్యాలను ప్రదర్శించి అందరి మన్ననలు అందుకున్నారు. ఐదేళ్ల చిన్నారి నుండి 70 ఏళ్ళ వయసు ఉన్న వారు సైతం యువతీ యువకులతో పోటీ పడుతూ ఉత్సహంగా కోలాట నృత్య ప్రదర్శన చేయడం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన మదనగోపాల స్వామి శోభాయాత్ర లో సమాజ సభ్యులు పాల్గొని స్వామి వారి రథం ముందు నృత్యాలు చేస్తూ స్వామి సేవలో పాల్గొన్నారు. స్వామి సన్నిధిలో తాము నృత్యం నేర్చుకున్నామని, ఆ భక్తి భావనతోనే స్వామి కార్యక్రమాలకు తాము నృత్యం చేస్తూ భగవత్ సేవలో తరిస్తున్నామని సమాజ ప్రతినిధులు పడాల బ్రహ్మారెడ్డి తెలిపారు.



# కోరుకొండ సరస్వతిలో సంక్రాంతి సంబరాలు



**కోరుకొండ, జనవరి 11 (ఆంధ్రపత్రిక)** కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ నందు తెలుగుదనం ఉట్టిపడేలా పూర్తీ పల్లెటూరి పండుగ వాతావరణంలో చిన్నారులు ఆనంద హేలుల మధ్య శనివారం సంక్రాంతి సంబరాలు జరిగాయి, చిన్నారులు పట్టు పరికిణీలతో మహాలక్ష్ములులా ముస్తాబయ్యి, రంగు రంగుల ముగ్గుల మధ్య గొబిల్లు ఉంచారు.అబ్బాయిలు పట్టుపంచెలతో పతంగులు ఎగరేస్తూ తమ ఆనందాన్ని చాటారు. సరస్వతి విద్యానికేతన్ కరెస్పాండంట్ పెనకటి గంగాధర్ రావు తమ ఉపాధ్యాయ బృందంతో, పిల్లలతో కలసి భోగి మంటల ను వెలిగించి పండుగ విశిష్టతను తెలియచేసారు.

ఈకార్యక్రమం వీక్షించినంతసేపు ఒక రోజు ముందే పండుగ వచ్చిందా అని ఆశ్చర్యం వేసింది. ఈకార్యక్రమంలో కోరుకొండ సరస్వతి విద్యానికేతన్ కరెస్పాండంట్ పెనకటి గంగాధర్, వైస్ ప్రిన్సిపాల్ నాళం దుర్గా ప్రసాద్, హెడ్మిస్ట్రేస్ కాకర ప్రభావతి మరియు తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎంపీటీసీ కల్లేపల్లి సుబ్బరాజును, ఇండుగుల శ్రీనును పలకరించిన తెలుగుదేశం నాయకులు.

**అయినవిల్లి జనవరి 11 ఆంధ్ర పత్రిక** నేదునూరు గ్రామ వాస్తవ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు ఎంపీటీసీ సభ్యులు కళ్ళేపల్లి సుబ్బారాజు కి అనారోగ్య కారణంగా హాస్పిటల్ లో జాయిన్ అయి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారి యోగక్షేమాలని అడిగి తెలుసుకున్న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పి .గన్నవరం నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ నామన రాంబాబు.

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నేదునూరి ఎంపీటీసీ సభ్యులు ఇండుగుల వెంకటరామయ్య కుమారుడు ఇండిగుల శ్రీను యాక్సిడెంట్ అయ్యి కాలు రెండు చోట్ల విరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న శ్రీనును కూడా నామన రాంబాబు పరామర్శించినారు. ఆయన వెంట రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మద్దాల సుబ్బారావు, ఎంపీటీసీ సభ్యులు ఇండుగుల వెంకటరామయ్య, అయినమిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాస్, రాష్ట్ర హెచ్ ఆర్ డి సభ్యులు నేదునూరి వీర్రాజు, గణపతి వీర రాఘవులు,
వర్రే శ్రీనివాస్ ,ముత్యాల జమ్మి, బిక్కిన బాబి, తమ్మన శ్రీనివాస్, విప్పర్తి బుజ్జి ,కాకిలేటి నాగరాజు, పసుపులేటి వెంకటేశ్వరరావు, గోకరకొండ సత్యనారాయణ, చిలువూరి కాశీ విశ్వనాథరాజు, చిక్కాల వెంకటేశ్వరరావు ,గంజి వీరన్న బాబు, నల్లచెరువు మాజీ సర్పంచ్ వర్రె శ్రీను, వాసంశెట్టి సత్యనారాయణ, కనితి ప్రసాద్, దాసరి వెంకన్నబాబు, ఇందుగల నారాయణమూర్తి ,అయినంపూడి తిరుపతి రాజు తదితరులు ఉన్నారు.







# ఇసుక మాఫియా దాహానికి నిండు ప్రాణం బలి...

## డ్రెడ్జింగ్ చేస్తుండగా గోదావరిలో ప్రనాదవశాత్తు పడి కర్రి రాంబాబు అనే వ్యక్తి మృతి...

**రాజమహేంద్రవరం, జనవరి 11 (ఆంధ్రపత్రిక)**..రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా రెచ్చిపోతోందనడానికి నిన్న జరిగిన సంఘటన అద్దం పడుతుంది. ఇసుక మాఫియా దాహానికి నిండు ప్రాణం బలి అయ్యింది. రాజమండ్రి రూరల్ ధవలేశ్వరం ఇసుక గాయత్రి ర్యాంపులో అనధికారికంగా డ్రెడ్జింగ్ చేస్తుండగా గోదావరిలో ప్రమాదవశాత్తు పడి కర్రి రాంబాబు అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గాయత్రి రెండోవ ఇసుక ర్యాంపు సమీపంలో జరిగిన ఘటన లో ప్రమాదవశాత్తు పడిపోయిన రాంబాబునిటాహుటిన రాజమండ్రి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించినప్పటికీ ప్రయోజనం లేకపోయ్యింది. కర్రి రాంబాబు మృతిచెందడంతో పోస్టుమార్టం నిర్వహిస్తున్న వైద్యులు. భారీ డ్రెడ్జింగ్ యాంత్రాల దగ్గర జరిగిన ప్రమాదంలో మృతి చెందినట్లుగా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇదిలా ఉండంగా మృతుడికి ఫిడ్స్ రావడంతో చనిపోయాడంటూ నిర్వాహకులు ప్రకటించుకుంటున్నారు. దీంతో రాజమండ్రి రూరల్లో ఇసుక మాఫియాను అడ్డుకోవడంలో అధికారులు ఘోరంగా ఫెయిల్ అవుతున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఎన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు , పర్యవేక్షణ చేస్తున్నప్పటికీ లేకుండా పోతుందని స్థానికులు అంటున్నారు. ఇదే నియోజకవర్గంలో గతంలో 30 డ్రెజ్జింగ్ బోట్లు సీజ్ చేసి రాజకీయ ఒత్తిళ్లతో కేవలం కేసులు కట్టి అధికారులు చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికీ నదీ గర్భంలో సుమారు వందకు పైగా భారీ నుండి అతిభారీ డ్రెజ్జింగ్ యాంత్రాలు ఉన్నట్లు అంచనా. డ్రెజ్జింగ్ కు అనుమతి లేకపోయిన ఇష్టానుసారంగా ఇసుక తవ్వేస్తున్న ఇసుక మాఫియా ఆగడాలని ఎవరు అడ్డుకోలేకపోతున్నారు.



# మద్యం వ్యాపారులను రాజకీయాల్లోకి లాగొద్దు....

కమిషన్లు ఇస్తున్నామనడం దారుణం....
– వైన్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.




**రాజమహేంద్రవరం, జనవరి 11(ఆంధ్రపత్రిక)**..రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం 20 శాతం మార్జిన్ ఇస్తామంటేనే మద్యం దుకాణాలకు టెండర్లు వేసామని, ఇప్పుడు ప్రభుత్వం 10 శాతం మాత్రమే మార్జిన్ ఇవ్వడంతో మద్యం దుకాణాల నిర్వహణ కష్టతరంగా మారిందని తూర్పు గోదావరి జిల్లా వైన్స్ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేసారు. తాజాగా ము-ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14.5 శాతం మార్జిన్ ఇస్తామని ప్రకటించారని అలా ఇస్తే తమ వ్యాపారం మరింత నష్టాల్లోకి వెళ్లకుండా కాపాడుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ది రాజమండ్రి ప్రెస్క్లబ్లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి కృష్ణ, నగర అధ్యక్షుడు కొత్తపల్లి బాలు మాట్లాడారు. గత మూడు నెలల కాలంగా 15 నుంచి 20 లక్షల మేరకు నష్టం వచ్చిందని, ఆ పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము దుకాణాలు బంద్ చేయడానికి కూడా సిద్ధమని స్పష్టం చేసారు. మద్యం వ్యాపారంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలతోనూ స్నేహ బంధంలో ఉంటారని దయచేసి వారిని రాజకీయాల్లోకి లాగవద్దని విజ్ఞప్తి చేసారు. తాము ఎవరికి డబ్బులు ఇవ్వడం లేదని, ఇచ్చే పరిస్థితుల్లో కూడా తాము లేమని వెల్లడిరచారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలకు కమిషన్లు ఇస్తున్నామంటూ మాజీ ఎంపీ ఆరోపించడం అర్థరహితమని కొట్టిపారేశారు. అసలే నష్టాల్లో ఉంటె కమిషన్లు ఎలా ఇస్తామని వారు ప్రశ్నించారు. మీ రాజకీయ లబ్ధి కోసం తమను రాజకీయ వివాదాల్లోకి లాగవద్దని వారు హితవు పలికారు. నష్టాల గురించి చెప్పడంతో 14.5 శాతం మార్జిన్ ఇస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అయితే ఇంకా జీవో రాలేదని వారు పేర్కొన్నారు. జీవో వస్తే లాభాలు లేకున్నా నష్టపోకుండా ఉంటామని వారు చెప్పారు. ఒకవేళ జీవో రాకపోతే తమ వ్యాపారాలు గత్యంతరం లేక మూసెయ్యాల్సిందేనని వారు ఆవేదన చెందారు. మీడియా సమావేశంలో మేకా రమేష్, గంటా స్వరూప్, ఆకుల శ్యాం, పి రామకృష్ణ , బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## జిబిఆర్ క్రీడాకారులకు అభినందనలు



**అనపర్తి, జనవరి 11, ఆంధ్రపత్రిక** :జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోటీల్లో స్థానిక జిబిఆర్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. స్పోర్ట్స్ మీట్ 2024- 2025 లో భాగంగా అనపర్తి జిబిఆర్ ప్రాంగణంలో వివిధ విభాగాల్లో క్రీడాపోటీలు ఏర్పాటు చేసారు. వాలీబాల్ , కబడీ , రన్నింగ్ షాట్ పుట్ విభాగాల్లో పోటీలు నిర్వహించగా , ఈ పోటీలలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులు పాల్గొని ప్రథమ , ద్వితీయ స్థానాలు సాధించారు . విజేతలుగా నిలిచినా క్రీడాకారులకు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రతినిధి కిషోర్ , ఆకుల సత్య , జి బి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ పి అబ్బాయి రెడ్డి , పి డి మహేంద్ర రెడ్డి , పీఈటీ లు బర్న ,డేవిడ్ , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సిహెచ్ ఆనందరావు , అధ్యాపకులు శ్రీనివాస్ పాల్గొని విజేతలను అభినందించారు.

## శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి అన్నప్రసాద ట్రస్ట్ కు విరాళం.

స్వామివారి దర్శనకు అధిక సంఖ్యలో పోటెత్తిన భక్తులు.






**అయినవిల్లి జనవరి 11 ఆంధ్ర పత్రిక** : రాజమండ్రి వాస్తవ్యులు తుమ్మలపల్లి యుక్త నాగశ్రీ వారి కుటుంబ సభ్యులు శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించి, శ్రీ విఘ్నేశ్వర అన్న ప్రసాద ట్రస్ట్ నకు విరాళంగా రు.10116/- లు సమర్పించినారు. వీరికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ఆశీర్వచనం అందజేసి శేష వస్త్రములతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేసినారు. పుష్యమాసం శుక్ల ద్వాదశి శనివారం సందర్భంగా అయినవిల్లి విగ్నేశ్వర క్షేత్రం దర్శనమునకు అనేక వేలమంది స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామివారి అన్న ప్రసాదం స్వీకరించినారు .ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో అన్ని ఏర్పాట్లు సిబ్బందితో పరివేక్షణ చేసి నారు. అయినవిల్లి శ్రీ వినాయక స్వామి వారికి మచిలీపట్నం నుండి శ్రీ రామకృష్ణ ప్రతి నెల జరిగే సంకటహర చతుర్దశి కి భక్తిశ్రద్ధలతో గజమాలను పంపినారు. వారికి ఆలయ ఈవో సత్యనారాయణ రాజు ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



**అనపర్తి, జనవరి 11, ఆంధ్రపత్రిక** :స్థానిక టిఎఆర్ స్కూల్లో శనివారం ఇంట్రమ్యూరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించిన అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన సుమారు 900 మంది విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అప్పారెడ్డి మాట్లాడుతూ , విద్యార్థులు బాల్యం నుండి క్రీడలు పై ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు విద్యార్థులు ఆరోగ్యంగా ఎదిగేందుకు దోహదపడతాయని అన్నారు. క్రీడలు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయని, పోటీల్లో గెలుపు, ఓటమిలను పక్కకుబెట్టి క్రీడా స్ఫూర్తితో నడుచుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి సంప్రదాయాలను అలవర్చుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త సబ్బెళ్ళ అమ్మిరెడ్డి, డాక్టర్ కె శ్రీలక్ష్మి, టి రామకృష్ణారెడ్డి, క్రీడా అధ్యాపకులు టి వీర రాఘవరెడ్డి, జి. క్లర్క్ కౌర్, కె. వెంకటేశ్వరరావు, సీఐ సుమంత్, ఎస్ఐ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.







విజయవాడలోని పీవీపీ సిద్ధార్థ కళాశాలలో శనివారం విద్యార్థులు సంక్రాంతి సంబరాలు జరుపుకున్న దృశ్యం

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్



# వైభవంగా వైకుంఠ ద్వాదశి చక్రస్నానం

తిరుమల, జనవరి 11, (ఆంధ్రపత్రిక) : తిరుమలలో వైకుంఠ ద్వాదశి సందర్భంగా వైభవంగా చక్రస్నానం నిర్వహించారు. తిరుమలలో నిర్వహించే తీర్థ ముక్కోటిలలో అతి ముఖ్యమైనది శ్రీవారి పుష్కరిణి తీర్థ ముక్కోటిగా. ఈ తీర్థోత్సవాన్ని వైకుంఠ ద్వాదశి నాడు నిర్వహించడం ఆనవాయితీ.శేషాచలం అడవులలో ఉన్న 66 కోట్ల తీర్థాలన్నింటిలో స్వామివారి పుష్కరిణి అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది.

శనివారం తెల్లవారుజామున సుదర్శన చక్రత్తాళ్వార్‌ను స్వామి వారి పుష్కరిణికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా తిరుమల శ్రీ చిన్న జీయర్ స్వామి సమక్షంలో స్వామి పుష్కరిణి జలాల్లో అర్చకులు సుదర్శన్ చక్రత్తాళ్వార్లకు చక్రస్నానం ఆగమోక్తంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో జె. శ్యామలరావు, బోర్డు సభ్యురాలు శ్రీమతి పనబాక లక్ష్మి, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ శ్రీరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల సమీపంలోని జాతీయ రహదారిపై ట్రాఫిక్ దృశ్యం



## పదిలక్షలు వెచ్చించి పుస్తకాలు కొనుగోలు

### పుస్తక ప్రదర్శనలో పలురకాల పుస్తకాలు సేకరించిన పవన్



**విజయవాడ, జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ దాదాపు పదిలక్షల విలువ చేసే పుస్తకాలు కొనుగోలు చేశారు. అందులో తెలుగులోకి అనువదించిన ఖురాన్ కూడా ఉండడం విశేషం. ఈ నెల 2వ తేదీన బుక్ ఫెస్టివల్‌ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ పుస్తక మహోత్సవం 12తో ముగియనుంది. పుస్తక మహోత్సవం ప్రతి రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగుతుంది. మూడున్నర దశాబ్దాలుగా విజయవాడలో ఏటా పుస్తక మహోత్సవం నిర్వహిస్తోన్నారు. అయితే.. ఈ రోజు ఉదయం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుస్తక మహోత్సవాన్ని ప్రత్యేకంగా సందర్శించారు. తన కోసం ప్రత్యేకంగా ఉదయం పూట రెండు గంటలు స్టాల్స్ ఓపెన్ చేయాలని పవన్ విజ్ఞప్తి చేయడంతో నిర్వాహకులు అంగీకరించారు. కల్యాణి పబ్లికేషన్స్, తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ సహా మరికొన్ని స్టాళ్లను పవన్ సందర్శించారు.. అనంతరం.. 6, 9 తరగతులు పుస్తకాలు, డిక్షనరీ, ఎకనామిక్స్,ౖ÷నాన్స్ పుస్తకాలతో పాటుగా తెలుగులో అనువదించిన ఖురాన్ గ్రంథంతో పాటు చాలా పుస్తకాలను కొనుగోలు చేశారు. రూ.10 లక్షలు విలువ చేసే పుస్తకాలను ఆయన కొనుగోలు చేయడం విశేషం. పవన్ కళ్యాణ్ తన సొంత నియోజకవర్గమైన పిఠాపురంలో యువత కోసం ఓ మంచి ల్కెబ్రరీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. అందు కోసమే ఇన్ని డబ్బులు వెచ్చించి మరీ భారీగా పుస్తకాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. తనకు జీవితంలో నిలబడే ధ్కెర్యాన్నిచ్చింది పుస్తకాలే అని ఈ పుస్తకమహోత్సవాన్ని ప్రారంభించిన సందర్భంగా పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే.. తన తల్లిదండ్రుల వల్ల పుస్తక పఠనం అలవాట్కెందని, రూ.కోటి ఇవ్వడానికి ఆలోచించను గానీ పుస్తకం ఇచ్చేందుకు ఆలోచిస్తానని చెప్పుకొచ్చారు. పుస్తకం ఇవ్వాలంటే తన సంపద ఇచ్చినంత మదనపడతానని.. కొందరు పుస్తకాలు అడిగితే కొనిస్తా గానీ తన వద్ద ఉన్న పుస్తకాలు ఇవ్వనని చెప్పారు. పుస్తక పఠనం లేకపోతే జీవితంలో ఏమయ్యేవాడినో అనిపిస్తుందని, తాను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో లేదని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించిన విషయం విదితమే..





## పెండింగ్ బిల్లులకు మోక్షం

### సంక్రాంతి కానుకగా సిఎం ఆదేశం

**అమరావతి, జనవరి 11 (ఆంధ్రపత్రిక):** సంక్రాంతి కానుకగా పెండిరగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదం తెలిపారు. ఈ మేరకు ఆర్థిక శాఖపై జరిగిన సమీక్షలో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్థిక శాఖ స్థితిగతులు, పెండిరగ్ బిల్లుల విడుదలపై ఆర్థిక శాఖ అధికారులతో సీఎం చర్చించారు. విద్యార్థులు, ఉద్యోగులు, పోలీసు శాఖకు సంబంధించిన పెండిరగ్ బిల్లులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. చిన్నస్థాయి పనులు చేసి పదేళ్లుగా పెండిరగ్‌లో ఉన్న బిల్లులు ఇవ్వడంపై సీఎం ప్రధానంగా చర్చించారు. సమీక్ష అనంతరం పలు పెండిరగ్ బిల్లులు, బకాయిలు చెల్లించేందుకు చంద్రబాబు ఆమోదం తెలిపారు.





## ఎస్వీ వేద పరిరక్షణ ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం

**తిరుమల, జనవరి 11, (ఆంధ్రపత్రిక) :** హైదరాబాద్‌కు చెందిన సాయి రాఘవేంద్ర నిర్మాణం సంస్థ ఛైర్మన్ ఎం జనార్ధన్ అనే భక్తుడు టిటిడి శ్రీ వెంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళం ఇచ్చారు.శనివారం తిరుమలలోని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు క్యాంప్ కార్యాలయంలో విరాళానికి సంబంధించిన చెక్ ను ఆయనకు అందజేశారు.

## రాజకీయాలకతీతంగా అభివృద్ధి సంక్షేమం

### మండల పరిషత్ సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల



**కోరుకొండ, జనవరి 11 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు, ఎంపీటీసీలకు, జడ్పీటీసీలకు అందరికీ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అందరి భాగస్వామ్యం ఉంటుందని రాజనగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. కోరుకొండ మండల ప్రజా పరిషత్, బడ్జెట్, సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ వుల్లి సత్యసూర్యకుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశానికి ఎమ్మెల్యే బలరామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎంపీడీవో అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈవో పి ఆర్ డి మహేష్ ప్రతాప్ మండల పరిషత్ వార్షిక బడ్జెట్ సమావేశంలో సభ్యులకు చదివి వినిపించారు. దీనిపై చర్చించి మిగులు బడ్జెట్ ఆమోదించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, రాజకీయాలకతీతంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. సమావేశంలో




సమీక్ష సందర్భంగా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు లేవనెత్తిన సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ, ఆయా శాఖల అధికారులతో సమస్య పరిష్కారం కోసం సూచనలు చేశారు. విద్య, వైద్యం, వ్యవసాయం, డ్వాక్రా, ఉద్యానవనం, ఎక్సైజ్, పంచాయతీరాజ్, పోలీస్, ఉపాధి హామీ, హౌసింగ్, ఇగేషన్, తదితర శాఖల అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై చర్చ సాగింది. ఎమ్మెల్యే బలరామకృష్ణ అధికారులతో చర్చించారు. జగన్నాధపురం సర్పంచ్ నక్క రాంబాబు, కాపవరం సర్పంచి జాజుల రాము, నరసాపురం ఎంపీటీసీ పీత శ్రీనుబాబు, ఇతర ప్రజాప్రతినిధులు ప్రజాసమస్యలపై అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బలరామకృష్ణ ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్, మండలంలోని వివిధ శాఖల అధికారులతో, తదితర అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో వుల్లి బుజ్జిబాబు, జడ్పిటిసి సభ్యులు కర్రి నాగేశ్వరరావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొయిడాల స్వర్ణకుమారి, బొరుసు నాగమణి, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి కే మల్లికార్జునరావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com